ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

గురువారం 2 ఏప్రిల్ 2026 | సంపుటి: 28 సంచిక: 11
Thursday 2 April 2026 | Vol.No 28 Issue No .11
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## నేటి నుంచి భూభారతి అమలు

- ఐదు మండలాల్లో ప్రయోగాత్మకం
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి

హైదరాబాద్,ఏప్రిల్1: తెలంగాణలో భూ వివాదాలకు ప్రభుత్వం చెక్ పెట్టనుంది . ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి సేవలు అమలు చేయనుంది. ప్రయోగాత్మకంగా 5 మండలాల్లో పోర్టల్ ప్రారంభం కానుంది. ఖమ్మం జిల్లా కూసుమంచి, భద్రాద్రి జిల్లా అశ్వరావుపేట, రంగారెడ్డి జిల్లా ఆమన్ గల్, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి,నారాయణపేట జిల్లా కోస్గి మండలాల్లో భూభారతి అమలు సేవలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పోర్టల్ ప్రారంభంపై బుధవారం అధికారులతో మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి రివ్యూ నిర్వహించారు . ఈ సందర్భంగా భూభారతితో భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ ఐదు

మిగతా2లో..



## రెండు పంచాయితీలకు వికాస్ పురస్కారాలు

- హర్షం వ్యక్తం చేసిన మంత్రి సీతక్క




న్యూఢిల్లీ,ఏప్రిల్1: గ్రామీణాభివఅద్ధి, సుస్థిర పరిపాలనలో విశిష్ట ప్రతిభ కనబరిచిన తెలంగాణ పంచాయతీలకు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక గుర్తింపు లభించింది. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ప్రకటించిన 'దీన్ దయాళ్ ఉపాధ్యాయ

మిగతా2లో..



# అడుగంటుతున్న జూరాల ప్రాజెక్ట్


- ఆందోళనలో ఆయకట్టు రైతాంగం
- కర్నాకటతో మాట్లాడనున్న మంత్రి ఉత్తమ్

మహబూబ్‌నగర్,ఏప్రిల్1 : ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ప్రాణాధారమైన జూరాల ప్రాజెక్టు ప్రస్తుతం డెడ్ స్టోరేజీకి చేరుకోవడంతో పాలమూరు రైతాంగం ఆందోళన చెందుతోంది. దీంతో సాగునీటితో పాటు, తాగునీటి కష్టాలు తప్పేలా లేవు. ఎండలు ముదురుతున్న కొద్దీ ప్రాజెక్టులో నీటి మట్టం అట్టడుగుకు పడిపోవడంతో కోయిల్ సాగర్ లిఫ్ట్ మోటార్లకు నీరు అందడం లేదు. దీని ప్రభావం కోయిల్ సాగర్ చివరి ఆయకట్టుపై తీవ్రంగా పడుతోంది, సాగునీరు అందక చేతికి వచ్చిన పంటలు ఎండిపోయే స్థితికి చేరుకోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో కోయిల్ సాగర్ ఆయకట్టును ఆదుకోవడానికి తక్షణమే నీటిని విడుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని , సంబంధిత మంత్రిని కోరారు.మరోవైపు, రాష్ట్రంలో నెలకొన్న ఈ సాగునీటి సంక్షోభాన్ని పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి జూరాలకు నీటిని విడుదల చేయించేందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో ఫోన్ లో మాట్లాడి, జూరాలకు కనీసం 5 టీఎంసీల నీటిని తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కేవలం ఫోన్ సంప్రదింపులకే పరిమితం కాకుండా, ఈ సమస్య పరిష్కారం కోసం పాలమూరు జిల్లాకు చెందిన మంత్రులు , ఎమ్మెల్యేల బృందం మరో వారం రోజుల్లో బెంగళూరు వెళ్లి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను నేరుగా కలవాలని నిర్ణయించుకుంది. కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నీటిని విడుదల చేస్తేనే ఎండిపోతున్న పంటలకు ప్రాణం పోసే అవకాశం ఉంటుంది.



## కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తీపి కబురు

- ఇక నేరుగా ఖాతాల్లో జీతాలు జమచేయనున్న ప్రభుత్వం
- వేలాది మంది ఉద్యోగులకు లబ్ది చేకూరే అవకాశం



హైదరాబాద్,ఏప్రిల్1 : తెలంగాణ రాష్ట్రంలోని వేలాది మంది కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక తీపి కబురు అందించింది. గత కొన్నేళ్లుగా వేతనాల

మిగతా2లో..



## ఆరు గ్యారెంటీలపై నిలదీయండి: రామ్

హైదరాబాద్,ఏప్రిల్1 : కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో 6 గ్యారంటీల అమలులో అనుసరిస్తున్న నిర్లక్ష్యవైఖరిపై నిరసన తెలుపుతూ నిలదీయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రామచందర్‌రావు పార్టీ కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ

మిగతా2లో..

## దశాబ్దాలుగా ప్రజలను మోసం చేస్తున్న కూటములు

- రెండు కూటములను సాగనంపండి
- కేరళ ప్రచారంలో రాజ్‌నాథ్ సింగ్ పిలుపు



తిరువనంతపురం, ఏప్రిల్1 : కేరళంలోని కష్టజీవులు, నిజాయతీపరులైన ప్రజలను

మిగతా2లో..

## అమరావతి బిల్లుకు లోక్‌సభ ఆమోదం

- సభలో బిల్లు ప్రవేశ పెట్టిన నిత్యానంద రాయ్,
- చర్చలో పాల్గొన్న 11 పార్టీల ఎంపిలు
- ఏకగ్రీవంగా ఆమోదించిన సభ,
- వైకాపా సభ్యుల వాకౌట్



మిగతా2లో..

## రేషన్ కార్డుల తొలగింపు దుర్మార్గపు చర్య

- 5లక్షలు ఇచ్చామని చెప్పి 15లక్షలు తొలగించే కుట్ర
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ జాగృతి అధ్యక్షురాలు కవిత

మిగతా2లో..



## మంత్రి పొంగులేటి అక్రమాలపై హౌజ్ కమిటీ కోరాం

- సిఐడి విచారణ జరిగితే తేలేదేమీ ఉండదు
- కడియం ఏ పార్టీలో ఉన్నాడో తెలపాలన్నాం
- ఇవన్నీ అడిగితే కేసులతో వేధింపులా
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్1 : రాష్ట్రంలో జరిగే మైనింగ్ స్కామ్‌ను హరీశ్‌రావు అసెంబ్లీలో ఆధారాలతో సహా బయటపెట్టారని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. మైనింగ్ స్కామ్ మీద హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశామని పేర్కొన్నారు. హౌస్ కమిటీ వేయడానికి సీఎం రేవంత్ రెడ్డికి ఏం సమస్య అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పాడి కౌశిక్

మిగతా2లో..

## నా జీవితంలో జగన్ లాంటి మనిషిని చూడలే

- మూడు రాజధానుల పేరుతో రాష్ట్రం విధ్వంసం
- అమరావతి ఇక ప్రజారాజధాని..ఇంచుకూడా కదలించలేరు
- వింజమూరు పర్యటనలో సిఎం చంద్రబాబు

నెల్లూరు,ఏప్రిల్1: నా జీవితంలో వైసీపీ లాంటి పార్టీని, జగన్ లాంటి వ్యక్తిని చూడలేదు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని విధ్వంసం చేసి ఆనందించారని మండిపడ్డారు. అమరావతి తీర్మానం రోజున వైసీపీ సభ్యులు అసెంబ్లీకి రాలేదన్నారు. అమరావతి ఏకైక ప్రజా రాజధాని అని... ఇక ఇంచు కూడా ఎవ్వరూ కదిలించలేరని స్పష్టం చేశారు. సిఎం వింజమూరులో సిఎం పర్యటించారు. వింజమూరులో నిర్వహించిన 'పేదల సేవలో' కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'అమరావతికి చట్టబద్ధత తీర్మానంపై లోక్‌సభలో చర్చ

మిగతా2లో..




## ఇక అమరావతే ఆంధ్రాకు శాశ్వత రాజధాని

- గత వైకాపా అరచాకంతో రాజధాని లేకుండా పాలన
- ఆనాటి రైతులకు తీవ్ర వేధింపులు..మహిళలపై దాడులు
- లోక్‌సభ చర్చలో ఎంపి పురంధేశ్వరి



న్యూఢిల్లీ,ఏప్రిల్1 : ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి శాశ్వత రాజధానిగా ఉంటుందని భాజపా ఎంపీ పురందేశ్వరి అన్నారు. లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా నిర్వహించిన చర్చలో ఆమె మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన

మిగతా2లో..

## ఈ వేసవిలో మండుటెండలు ఖాయం

- మూడు నెలలు ఎండలు, వడగాలులు తప్పవు
- భారత వాతావరణశాఖ హెచ్చరిక



హైదరాబాద్,ఏప్రిల్1 : రాష్ట్రంలో ఈ వేసవి సీజన్ మొత్తం ఎండ మంట పుట్టించనుంది. ఏప్రిల్

మిగతా2లో..

## అమరావతికి చట్టబద్ధత ఐదుకోట్ల ఆంధ్రుల విజయం

- చంద్రబాబు దూరదృష్టి వల్లనే సాకారం
- విషం చిమ్ముతున్న వారికి ప్రజలే గుణపాఠం చెబుతారు
- అమరావతికి సహకరించిన మోడీ, అమిత్ షాలకు ధన్యవాదాలు
- ఎక్స్ వేదికగా డిప్యూటి సిఎం పవన్ ట్వీట్

అమరావతి,ఏప్రిల్1 : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్ సభ ఆమోదం తెలపడంతో ఏపీ ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్ర ప్రజలంతా గర్వించే క్షణాలివని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ చట్టబద్ధతతో అమరావతి శాశ్వత రాజధానిగా నిలుస్తుందని.. లోక్ సభలో ఈ బిల్లుకు మద్దతు తెలిపిన పార్టీలు, ఎంపీలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు

మిగతా2లో..



# దోచుకోవడానికే అమరావతి ప్లాన్

- అబద్ధాలు, అడ్డగోలు సంపాదన బాబు నైజం
- రాష్ట్రానికి రాజధాని అన్నది ఎక్కడా లేదు
- కేంద్రానికి మాత్రమే రాజధాని అవసరం
- మావిగన్ అంటూ కొత్త ఆలోచన ప్రకటించిన జగన్

అమరావతి,ఏప్రిల్1 : చంద్రబాబు లాంటి వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం ఏపీ ప్రజలు చేసుకున్న దురదృష్టమని మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. అమరావతి పేరుతో దోపిడీకి రంగం సిద్ధం చేశారని మండిపడ్డారు. అబద్దాలు, అడ్డగోలు సంపాదన చంద్రబాబుకు తెలిసిన విద్య అని అన్నారు. చంద్రబాబుకు నిజాయితీ, చిత్తశుద్ధి లేవని, ఆయన దృష్టిలో పరిపాలన అంటే కేవలం అవినీతి, దోపిడీ మాత్రమేనని జగన్ దుయ్యబట్టారు. ఈ

మిగతా2లో..



# నేటి నుంచి భూభారతి అమలు

మండలాల్లో వచ్చే ఫలితాలను బట్టి అవసరమైన మార్పులు చేసి, రెండో దశలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పారు. ఎన్నికల హామీ మేరకు భూభారతి చట్టాన్ని తెచ్చామని, వ్యవసాయ భూముల క్రయవిక్రయాల సమయంలో సర్వే మ్యాపును జతపరిచే నిబంధనను కూడా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతీ సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలోనే భూధార్ నంబర్‌ను కేటాయించనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ఇప్పటికే నక్ష లేని ఐదు గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేసి, భూధార్ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఒక్క క్లిక్‌తో రైతుల భూములకు సంబంధించిన పూర్తి సమాచారం లభించేలా పోర్టల్‌ను రూపొందించామని, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్ ద్వారా లాగిన్ అయ్యి వివరాలు పొందవచ్చని చెప్పారు. ధరణిలో 36 మాడ్యూల్స్ ఉండగా.. వాటి గందరగోళానికి చెక్?పెడుతూ భూభారతిలో అన్నింటినీ ఒకే చాప్టర్ కిందకు తీసుకువచ్చినట్లు స్పష్టం చేశారు.

## రెండు పంచాయితీలకు వికాస్ పురస్కారాలు

పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలు' రాష్ట్రంలోని రెండు గ్రామ పంచాయతీలను వరించాయి. వికారాబాద్ జిల్లా కోటేపల్లి మండలానికి చెందిన మోతుకుపల్లి గ్రామ పంచాయతీ 'గుడ్ గవర్నెన్స్' విభాగంలో జాతీయ అవార్డును దక్కించుకోగా, సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి మండల పరిధిలోని ఫసల్వాడి గ్రామ పంచాయతీ 'విమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ' విభాగంలో అత్యుత్తమ పురస్కారాన్ని సాధించింది. గ్రామ స్థాయిలో అత్యంత పారదర్శకమైన పరిపాలన అందించడం, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయడం , మహిళా సాధికారత, భద్రత, సంక్షేమ కార్యక్రమాల అమలులో చూపిన అసాధారణ కృషికి గుర్తింపుగా ఈ అవార్డులు లభించాయి. జాతీయ స్థాయిలో తెలంగాణ పంచాయతీలకు ఈ గౌరవం దక్కడం పట్ల రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణాభివృద్ధి, పారదర్శక పాలన , మహిళా సాధికారత దిశగా తమ ప్రభుత్వం తీసుకుంటున్న పటిష్టమైన చర్యలకు ఈ అవార్డులే నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. ఈ అద్భుత విజయాన్ని సాధించిన మోతుకుపల్లి, ఫసల్వాడి గ్రామ పంచాయతీల ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది , గ్రామస్థులకు ఆమె హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇలాంటి విజయాలు రాష్ట్రంలోని ఇతర పంచాయతీలకు గొప్ప ప్రేరణగా నిలుస్తాయని, భవిష్యత్తులో మరిన్ని గ్రామాలు అభివృద్ధి బాటలో నడిచి జాతీయ స్థాయిలో తెలంగాణ కీర్తిని చాటాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.

## కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తీపి కబురు

చెల్లింపులో ఎదురవుతున్న తీవ్ర జాప్యం, మధ్యవర్తుల అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఏప్రిల్ నెల నుంచి ఈ ఉద్యోగులందరికీ నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోనే జీతాలు జమ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. సాధారణంగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా వేతనాలు అందుతుంటాయి. దీనివల్ల కమిషన్ల పేరిట కొంత మొత్తం కట్ అవ్వడమే కాకుండా, నెలల తరబడి జీతాలు రాక కార్మికులు ఇబ్బందులు పడేవారు. తాజా నిర్ణయంతో మున్సిపాలిటీలు, గురుకులాలు, విద్యా సంస్థలు, ఆరోగ్య శాఖ , మైనార్టీ సంక్షేమ శాఖల్లో పనిచేసే వేలాది మందికి లబ్ధి చేకూరనుంది. నేరుగా ఖాతాల్లో జమ కావడం వల్ల పారదర్శకత పెరుగుతుంది.ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులకు ప్రస్తుతం ఏ విధంగానైతే 'ఇంటిగ్రేటెడ్ ÷నాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' ద్వారా జీతాలు అందుతున్నాయో, అదే విధానాన్ని కాంట్రాక్ట్ సిబ్బందికి కూడా వర్తింపజేస్తున్నారు. దీని కోసం ఇప్పటికే అన్ని జిల్లాల అధికారులు సిబ్బంది ఆధార్ కార్డులను వారి బ్యాంక్ ఖాతాలతో అనుసంధానం చేసే ప్రక్రియను పూర్తి చేశారు. ఉన్నతాధికారులకు ఇందుకు సంబంధించిన డేటాను కూడా పంపడం జరిగింది. ముఖ్యంగా మున్సిపాలిటీల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు, టెక్నికల్ వర్కర్లు గతంలో అనేక కష్టాలు పడేవారు. స్థానిక పన్నులు వసూలైతేనే జీతాలు ఇస్తామనే నిబంధనలతో అధికారులు వారిపై ఒత్తిడి తెచ్చేవారు. టా÷-గ్గ్ం÷ట్లు పూర్తికాకపోతే నెలల తరబడి వేతనాలు ఆగిపోయేవి. దీంతో కార్మికులు తమ నిత్యవసరాల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పులపాలయ్యేవారు. ఇప్పుడు ప్రభుత్వం నేరుగా నిధులు విడుదల చేయనుండటంతో, పన్నుల వసూళ్లతో సంబంధం లేకుండా ప్రతి నెలా ఒకటో తేదీనే జీతం వచ్చే అవకాశం ఏర్పడింది.

## దశాబ్దాలుగా ప్రజలను మోసం చేస్తున్న కూటములు

దశాబ్దాలుగా లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్, యునైటెడ్ డెమోక్రటక్ ఫ్రంట్‌లు వంచిస్తున్నాయని, రెండు కూటమిల్లో ఎవరో ఒకరిని ఎంచుకోవడం కాకుండా రెండింటినీ ఇంటికి సాగనంపాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పరవూర్ నియోజకవర్గంలో బుధవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ.. ఎల్డీఎఫ్, యూడీఎఫ్ జెండాలు, గుర్తులు వేరైనప్పటికీ వాటి ప్రవర్తన, క్యారెక్టర్ ఒకటేనని చెప్పారు. ఆలోచనా ధోరణి కూడా ఒకటేనన్నారు. సమాజాన్ని విడగొట్టడం, కేరళం ఆర్థిక వ్యవస్థను పతనం చేయడం కోసం పనిచేస్తుంటాయని విమర్శించారు. ఎల్డీఎఫ్ అంటే లూటీలు, విభజనలు, వైఫల్యం(లూట్, డివిజన్, ఫెయిల్యూర్) అని రాజ్‌నాథ్ నిర్వచించారు. యూడీఎఫ్‌ను నమ్మదగని, నిజాయతీలేని, మోసపూరితమైనది(అన్‌ట్రస్ట్‌వర్తీ, డిసానెస్టీ, ఫ్రాడ్)గా రాజ్‌నాథ్ అభివర్ణించారు. రెండిట్లోనూ 'ఎఫ్' అనేది కామన్ అనీ, 'ఫ్రంట్' అంటే కరప్షన్ అని ఘాటుగా విమర్శించారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఈ సారి కేరళం ఎన్నికల్లో ఎల్డీఎఫ్, యూడీఎఫ్‌కు గట్టి సవాల్ విసిరేందుకు ప్రచారం ముమ్మరం చేస్తోంది. సీపీఎం సారథ్యంలోని ఎల్డీఎఫ్ దశాబ్ద కాలంగా అధికారంలో ఉంది. ముఖ్యమంత్రి పినరయి విజయన్ సారథ్యంలో ఎల్డీఎఫ్ కూటమి మరోసారి అధికారంలోకి వచ్చేందుకు పట్టుదలగా ఉంది. కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ పినరయి విజయన్ వైఫల్యాలను ఎండగడుతూ ఈ సారి 100 సీట్లలో తమ గెలుపు ఖాయమంటూ ప్రచారం సాగిస్తోంది. కాగా, బీజేపీ ఓట్ షేర్ కొన్నేళ్లుగా గణనీయంగా పెరిగిందని, ఓటర్లు ఇప్పుడు ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్నారని ఎన్డీయే అభ్యర్థి అనూప్ ఆంటోని తెలిపారు. కాగా, కేరళం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఒకే విడతలో ఏప్రిల్ 9న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## ఆరు గ్యారెంటీలపై నిలదీయండి: రామ్

రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ముందుగా 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి రెండేళ్లయినా ఇంతవరకు అమలు చేయకుండా మోసం చేస్తుందని అన్నారు. ఓటర్ల జాబితా సమగ్ర సర్వేలో బూత్ స్థాయి కార్యకర్తలు బీఎల్‌వోలతో కలిసి ఇంటింటికి వెళ్లి బోగస్ ఓటర్లను ఏరి వేయడంలో సహకరించాలన్నారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికలు రాబోయే రోజుల్లో ఎప్పుడైనా వచ్చే అవకాశమున్నందున పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

## రేషన్ కార్డుల తొలగింపు దుర్మార్గపు చర్య

హైదరాబాద్,ఏప్రిల్1 : రాష్ట్రంలో పేదలను రేవంత్ రెడ్డి సర్కార్ వేధిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో పేదలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. రేషన్ కార్డుల ఏరివేత అనే దుర్మార్గపు చర్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయాలని కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత సీరియస్ అయ్యారు. పేదలకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహించారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని కవిత విమర్శించారు. 5 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పుకుంటూ.. మరోవైపు 15 లక్షల కార్డులు తొలగించే ప్రయత్నం జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ఐటీ రిటర్న్ ఫైల్ చేయడం, ప్రైవేట్ ఉద్యోగాలు చేయడం వంటి కారణాలతో కార్డులు తీసేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఉపయోగపడే రేషన్ కార్డుల విషయంలో ఇలాంటి చర్యలు మానుకోవాలని హితవుపలికారు. కొండగట్టు చలువ పందిళ్ల ప్రమాదంపైనా కవిత స్పందించారు. పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. కొండగట్టు అంజన్న ఆలయంలో చలువ పందిళ్లు కూలి 15 మంది గాయపడడంపై విచారం వ్యక్తం చేశారు. హనుమాన్ చిన్న జయంతి వేడుకల కోసం నాసిరకం పందిళ్లు వేయడంతోనే ప్రమాదం జరిగిందని కవిత ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఉత్సవాల సమయంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గాయపడిన భక్తులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలన్నారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## నా జీవితంలో జగన్ లాంటి మనిషిని చూడలే

జరుగుతోందని... ఆమోదం పొంది గురువారంరాజ్యసభకు వెళుతుందని సీఎం తెలిపారు. ఒకటో తేదీ వస్తే పేదలే గుర్తొస్తారని.. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా ఫించన్లు పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. 63 లక్షల మందికి ఫించన్లు ఇస్తున్నామన్నారు. ఫించన్లను మొక్కుబడిగా ఇవ్వడం లేదని... గౌరవంగా ఇంటి వద్దే ఇచ్చే కార్యక్రమం చేపట్టామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఫించన్లు, తల్లికి వందనం ఇచ్చామని తెలిపారు. స్త్రీశక్తి సూపర్ సక్సెస్ అయిందని.. ఆడబిడ్డలు దర్జాగా ఎక్కడికి వెళ్లాలంటే అక్కడికి వెళుతున్నారని తెలిపారు. 'మా ఆడబిడ్డల కోసం దీపం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. ఇప్పుడు మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. పీఎంజీ కనెక్షన్ తీసుకున్నా.. ఏడాదికి రూ.2,465లు సబ్సిడీ ఇస్తాం' అని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఏడాదిలో వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసి ఉదయగిరికి కూడా నీరిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'నాపై కోపంతో పోలవరం ప్రాజెక్ట్‌ను గోదావరిలో కలిపేశారు. గోదావరి పుష్కరాల లోపు పోలవరం పూర్తి చేస్తాం. శ్రీశైలం, పోలవరంతో ఉదయగిరి ప్రాంతానికి నీటి కొరత ఉండదు' అని అన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెరగడం లేదని.. అందుకే ఖ4 ప్రవేశపెట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

# అమరావతి బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ,ఏప్రిల్1 : ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఏపీ పునర్విభజన చట్ట సవరణ పేరుతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. అనంతరం సుమారు రెండు గంటలపాటు దీనిపై చర్చ జరిగింది. తెదేపా, భాజపా, జనసేన, కాంగ్రెస్, వైకాపా, సమాజ్‌వాదీ సహా పలు పార్టీల ఎంపీలు చర్చలో పాల్గొన్నారు. అనంతరం బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లు స్పీకర్ స్థానంలో ఉన్న తెన్నేటి కృష్ణప్రసాద్ ప్రకటించారు.ఈ బిల్లు గురువారం రాజ్యసభ ముందుకు రానుంది. లోక్‌సభలో ఆమోదం పొందిన అనంతరం ఈ బిల్లు రాజ్యసభకు వచ్చినట్లు సెక్రటరీ జనరల్ ప్రకటించారు. గురువారం కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ దీన్ని రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మొదలు దాదాపు గంటసేపు బిల్లుపై చర్చ జరిగే అవకాశం ఉంది. అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలపడంతో ఈ బిల్లుకు ఆమోదం లభించింది. వైసీపీ మినహా మిగిలిన పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. అమరావతి బిల్లుపై చర్చలో 11 పార్టీలకు చెందిన 18 మంది ఎంపీలు పాల్గొన్నారు. చర్చ తర్వాత అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లు స్పీకర్ ప్రకటించారు. అమరావతి రైతుల త్యాగం అపారమైందని పలువురు ఎంపిలు అన్నారు. లోక్‌సభలో ఎంపీ మాట్లాడుతూ.. రైతుల త్యాగం ప్రపంచ చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. రైతు భూమి కేవలం ఆస్తి కాదని, అది వారి జీవితంతో సమానమన్నారు. తండ్రికి బిడ్డతో ఉండే అనుబంధం ఎలా ఉంటుందో రైతుకు భూమితో బంధం ఉంటుందని వివరించారు. నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం రైతులు తమ వ్యక్తిగత ప్రయోజనాలను పక్కన పెట్టి సుమారు 33 వేల ఎకరాల భూమిని రాజధాని నిర్మాణానికి స్వచ్ఛందంగా ఇచ్చారన్నారు. ఈ త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది తెలిపారు. వైసీపీ నేతలు అమరావతిని తక్కువ చేసి మాట్లాడారని మండిపడ్డారు. అమరావతి అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరుగుతున్న సమయంలో వైసీపీ సభ్యులు వాక్‌అవుట్ చేయడం దురదృష్టకరమన్నారు. ఇది రాష్ట్ర ప్రజల భావోద్వేగాలను అవమానించినట్లే పలువురు ఎంపిలు తెలిపారు.

# మంత్రి పొంగులేటి అక్రమాలపై హౌజ్ కమిటీ కోరాం

రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. దీనిపై సీఐడీ ఎంక్వైరీ వేస్తామని ప్రభుత్వం చెబుతోందని.. మంత్రి మీద సీఐడీ ఎంక్వైరీ వేస్తే న్యాయం ఎలా జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. మంత్రిని సీఐడీ అధికారులు ప్రశ్నించే అవకాశం ఉంటుందా అని పాడి కౌశిక్ రెడ్డి అడిగారు. అందుకే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశామని తెలిపారు. అయితే దానం నాగేందర్; కడియం శ్రీహరితో ముఖ్యమంత్రి మాట్లాడించారని చెప్పారు. దానం నాగేందర్ నోటికొచ్చినట్లు మాట్లాడి బెదిరించారని తెలిపారు. అన్నం పెట్టిన కేసీఆర్ గురించి కడియం శ్రీహరి తప్పుగా మాట్లాడారని పాడి కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. కడియం శ్రీహరికి కేసీఆర్ ఏం తక్కువ చేశారని ప్రశ్నించారు. సిట్టింగ్‌ను కాదని కడియం శ్రీహరికి కేసీఆర్ టికెట్ ఇచ్చారని గుర్తుచేశారు. అందుకే నువ్వు ఏ పార్టీలో ఉన్నావని కడియం శ్రీహరిని అడిగామని తెలిపారు. తనతోపాటు బీఆర్ఎస్ సభ్యులందరూ అడిగారని,ఇది తప్పా అని నిలదీశారు. కాంగ్రెస్ వాళ్ల దగ్గర ఎందుకు కూర్చున్నావని ప్రశ్నించాం.. అది తప్పా అని ప్రశ్నించారు. నువ్వు ఏ పార్టీ పక్షాన మాట్లాడుతున్నావని కడియం శ్రీహరిని అడిగామన్నారు. కానీ కాంగ్రెస్ ఎమ్మెల్యే అందరూ నన్ను టా÷-గ్గ్ం÷ట్ చేశారని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రజల పక్షాన నిలబడినందుకు తనను టార్గెట్ చేశారని అన్నారు. నిరుద్యోగుల పక్షాన ఉద్యోగాలు అడిగినందుకు టార్గెట్ చేస్తున్నావా అని ప్రశ్నించారు. పెన్షన్లు ఎందుకు పెంచలేదని ప్రశ్నిస్తే టార్గెట్ చేస్తున్నావా అని నిలదీశారు. ప్రజల కోసం పోరాడుతున్నందుకే తన గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఎథిక్స్ కమిటీకి కాంగ్రెస్ నేతల తిట్లు కనిపించవా అని ప్రశ్నించారు. దానం తిట్లు ఎథిక్స్ కమిటీకి రావా అని అడిగారు. అసెంబ్లీలో కాంగ్రెస్ నేతలు మాట్లాడిన బూతులు అందరూ చూశారని తెలిపారు. కడియం శ్రీహరి బీఆర్ఎస్‌లో ఉంటే కేసీఆర్, హరీశ్‌రావును ఎందుకు విమర్శించారని ప్రశ్నించారు. హామీలపై మేం ప్రశ్నిస్తే మమ్మల్ని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టార్గెట్ చేశారని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజల కోసం పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అవినీతిని బయటపెడితే ప్రభుత్వం స్పందించడం లేదని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మండిపడ్డారు. మైనింగ్‌పై జరుగుతున్న అవినీతిపై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. సభాసంఘం వేయాలని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిమాండ్ చేసిందని గుర్తుచేశారు. ఎమ్మెల్యే సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. నిజమైన నాయకులంటే పార్టీ లైన్‌లో ఉండాలి.. కానీ పార్టీ మారిన మనిషిని మీ భుజాల మీద ఎత్తుకుంటున్నారని మండిపడ్డారు.. తోటి శాసనసభ్యుడిని తిట్టేందుకు మంత్రులకు మైక్‌లు ఇచ్చారని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో మంత్రులు ఒక్కరైనా సబ్జెక్ట్ మాట్లాడారా అని ప్రశ్నించారు. స్వర్ణకారుల కష్టాల గురించి ఒక్కరైనా మాట్లాడారా అని అడిగారు. అవినీతి మంత్రిని, పార్టీ మారిన వ్యక్తిని వెనుకేసుకొచ్చారని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అయితే మా వెనుకాల కూర్చోవాలి కదా అని ప్రశ్నించారు. కడియం శ్రీహరి వంటి నాయకుడి మీరు వెనుకేసుకొస్తారా అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కడియం శ్రీహరి ఏ పార్టీ అని మేం తప్పకుండా అడుగుతామని తెలిపారు. తొలిసారి అసెంబ్లీకి వచ్చిన ఎమ్మెల్యేలు రాజ్యాంగ విలువలు కాపాడాలని సూచించారు. అసెంబ్లీలో చర్చ చూసి పిల్లలు నవ్వుకుంటున్నారని అన్నారు. సభలో పాలసీల గురించి మాట్లాడుతున్నామా? అని అడిగారు. మనం చర్చించాల్సింది ప్రజల సమస్యల గురించి మాత్రమే అని స్పష్టం చేశారు.

# దోచుకోవడానికే అమరావతి ప్లాన్

మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై జగన్ నిప్పులు చెరిగారు. గత వారం శాసనసభలో అమరావతిపై ప్రవేశపెట్టిన తీర్మానం కేవలం ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నమని జగన్ విమర్శించారు. అసలు రాజ్యాంగంలో రాష్ట్రానికి 'రాజధాని' అనే పదమే లేదని, కేవలం దేశానికి మాత్రమే రాజధాని ఉంటుందని స్వయంగా మంత్రి పార్థసారథి చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా రాజధాని అనేది రాష్ట్రాల ఇష్టమని హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిందని, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు తమ రాజధానులను తామే నిర్ణయించుకున్నాయని తెలిపారు. అలాంటప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ఈ తీర్మానాల పేరుతో ఎందుకు డ్రామాలు ఆడుతోందని జగన్ ప్రశ్నించారు. అమరావతి నిర్మాణ వ్యయంపై జగన్ పలు ఆసక్తికరమైన ప్రశ్నలు సంధించారు. గతంలో 50 వేల ఎకరాల్లో మౌలిక సదుపాయాలకు లక్ష కోట్లు అవుతుందని చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు అదనంగా మరో 50 వేల ఎకరాలు ఎందుకు అడుగుతున్నారని నిలదీశారు. చదరపు అడుగుకు రూ. 11 వేల నుండి రూ. 14 వేల వరకు ఖర్చు అవుతుందని చెప్పడం వెనుక భారీ కుంభకోణం దాగి ఉందని ఆయన ఆరోపించారు. ఏ స్కాములు లేకపోతే అంత ఖర్చు ఎందుకు అవుతుంది? అభివృద్ధికి అవసరమైన రెండు లక్షల కోట్లు ఎక్కడి నుండి వస్తాయి? ఈ ప్రాజెక్ట్ ఎన్నేళ్లకు పూర్తవుతుందని ఆయన ప్రశ్నించారు. ఐదున్నర గంటల పాటు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఇలాంటి కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, కేవలం తనను , వైసీపీని దూషించడానికే సభను వాడుకున్నారని జగన్ మండిపడ్డారు. ఒకవైపు అసెంబ్లీని పిలిచిన ప్రభుత్వం, అదే చట్టసభలో భాగమైన కౌన్సిల్‌ను ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు. కౌన్సిల్‌లో చంద్రబాబు అవినీతిని సభ్యులు కడిగిపారేస్తారనే భయంతోనే బాబు ఈ నిర్ణయం తీసుకున్నారని ఎద్దేవా చేశారు. భవిష్యత్తులో ఎవరూ రాజధానిని మార్చకుండా చట్టం తెస్తామన్న చంద్రబాబు వ్యాఖ్యలపై జగన్ స్పందిస్తూ.. అసెంబ్లీలో చట్టసవరణలు చేసే అధికారం సభకు ఉంటుందన్న విషయం బాబుకు తెలియదా అని ప్రశ్నించారు. తన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి, ప్రజల్లో సానుభూతి పొందడానికే చంద్రబాబు ఇటువంటి విన్యాసాలు చేస్తున్నారని, ఆయన అసలు రంగు ప్రజలందరికీ తెలుసని జగన్ స్పష్టం చేశారు. అమరావతి విషయంలో చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును తప్పుబడుతూ జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రం రాజధాని అమరావతిపై మరోసారి అక్కసు వెళ్లగక్కారు. పార్లమెంట్‌లో రాజధాని అమరావతిపై కీలక చర్చ జరిగే సమయంలో తాడేపల్లి ప్యాలెస్‌లో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మావిగన్ ప్లాన్-బి అంటూ ఏపీ రాజధానిపై మరోసారి జగన్ గందరగోళ ప్రకటన చేశారు. ఏపీ కోసం ప్రాక్టికల్‌గా ఆలోచించే వారికి మాత్రమే తాను చెప్పేది అర్థమవుతుందని అన్నారు. ప్లాన్-బి ప్రకారం విజయవాడ, మచిలీపట్నం, గుంటూరు ప్రాంతాలను కలిపి రాజధాని చేయాలని జగన్ అన్నారు. దీనికి మావిగన్ అని పేరు పెట్టాలన్నారు. అమరావతికి పెట్టే రూ.2 లక్షల కోట్లలో 10 శాతం పెడితే మావిగన్ భవిష్యత్తులో మంచి నగరం అవుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరును తప్పుపట్టారు వైసీపీ అధినేత. రాష్ట్ర రాజధాని అనేది పూర్తిగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని అంశమని చెప్పుకొచ్చారు.

# రెండు నెలలకు సరిపడా ముడి చమురు నిల్వలు

**- పెట్రోలియం శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ**




న్యూఢిల్లీ,ఏప్రిల్ 1 : రాబోయే రెండు నెలలకు సరిపడా ముడి చమురు నిల్వలు దేశంలో ఉన్నాయని పెట్రోలియం శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ బుధవారంనాడు తెలిపారు. రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని, రిటైల్ అవుట్‌లెట్‌లలో ఇంధనం అందుబాటులో ఉందని, ఎలాంటి ఇంధన కొరత లేదని చెప్పారు. అంతర్జాతీయ ధరల ట్రెండ్‌ను ప్రస్తావిస్తూ, రెండు నెలల క్రితం వరకూ బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 70 డాలర్లు ఉండగా, అది ఇప్పుడు 100 డాలర్లు దాటిందని చెప్పారు. ధరల్లో పెరుగుదల ఉన్నప్పటికీ దేశీయ వినియోగదారులకు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచలేదని తెలిపారు. 2022 ఏప్రిల్ 6 నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు పెంచలేదని, 2024 మార్చిలో ధరలు రూ.2 చొప్పున తగ్గించామని, ఇప్పటికీ అదే అమల్లో ఉందని వివరించారు. అంతర్జాతీయ ధరల్లో అస్థిరత నుంచి దేశీయ వినియోగదారుల పరిరక్షణకు భారత ప్రభుత్వం ఎక్సైజ్ డ్యూటీ తగ్గించిందని, తద్వారా ధరల్లో ఎలాంటి పెరుగుదల లేకుండా చర్యలు తీసుకుందని చెప్పారు. దేశీయ మార్కెట్‌లో ఏటీఎఫ్, డీజిల్ లభ్యత కోసం ఎగుమతులపై సుంకం విధించినట్టు చెప్పారు. పెట్రోల్, డీజిల్ తగినంతగా అందుబాటులో ఉన్నాయని, ఎవరూ ఆందోళన చెందవద్దని, ప్యానిక్ కొనుగోళ్లకు పాల్పడవద్దని కోరారు. గృహావసరాలు, సీఎన్‌జీ ట్రాన్స్‌పోర్ట్‌కు 100 శాతం సరఫరాకు భరోసా ఇచ్చారు. విస్తరణ ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయని అన్నారు. మార్చిలో 3,25,000 కనెక్షన్లకు నేచురల్ గ్యాస్ సరఫరా చేశామని, 2,85,000 కొత్త కనెక్షన్లు ఇచ్చామని, 3,50,000 కొత్త వినియోగదారులు కనెక్షన్ కోసం రిజిస్టర్ చేసుకున్నారని చెప్పారు. ల్పీజీకి సంబంధించి 60 శాతం దిగుమతులపై మనం ఆధారపడి ఉన్నామని చెప్పారు. అంతర్జాతీయంగా ఎల్పీజీ ధరలు 522 డాలర్ల నుంచి 780 డాలర్లకు పెరిగిందన్నారు. అయినప్పటికీ డొమెస్టిక్ వినియోగదారుల ఎల్పీజీ సిలెండర్ల ధరలను పెంచలేదని చెప్పారు. ధరల్లో పెరుగుదల వల్ల తలెత్తిన నష్టాన్ని తట్టుకునేందుకు ఆయిల్ మా÷-గ్గ్ం÷టింగ్ కంపెనీలకు ప్రభుత్వం సపోర్ట్ అందిస్తోందన్నారు. 2023లో ఓఎంసీలకు రూ.22,000 కోట్లు కేటాయించగా, 2025-26లో సుమారు రూ.30,000 కోట్లకు ఆమోదం తెలిపామని చెప్పారు. ఏ ఒక్క గ్యాస్ ఏజెన్సీ నుంచి స్టాకు లేదనే సమాచారం లేదని, మంగళవారంనాడు కూడా 60 లక్షల సిలెండర్ల పంపిణీ జరిగిందని చెప్పారు.

## ఇక అమరావతే ఆంధ్రాకు శాశ్వత రాజధాని

ప్రక్రియ అరాచకంగా జరిగిందన్నారు. ఆనాడు చర్చ లేకుండానే రాష్ట్ర విభజన చేశారు. పార్లమెంట్‌లో లైట్లు, కెమెరాలు ఆపి బిల్లు పాస్ చేశారు. చట్టాన్ని గౌరవించి విభజనను ప్రజలు అంగీకరించారు. ఆ తర్వాత ఏపీకి రాజధాని అవసరం వచ్చింది. రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ పాలన ప్రారంభమైంది. విభజన ఆగ్రహం నుంచి రాజధాని అమరావతి పుట్టింది. రాజధానికి 29వేల మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి భూములిచ్చారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక అమరావతి భవితవ్యం అంధకారంలో పడింది. త్యాగం చేసిన రైతుల పట్ల గత ప్రభుత్వం అమానుషంగా ప్రవర్తించిందని పురందేశ్వరి అన్నారు. వైసీపీ హయాంలో రాజధానిపై తీవ్ర అస్థిరత నెలకొందని.. రాజధానిపై గత ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడిందని విమర్శించారు. అమరావతి తొలి ప్రజా రాజధానిగా గుర్తింపు తెచ్చుకుందని ఎంపీ తెలిపారు. విభజన ఆగ్రహం నుంచి రాజధాని అమరావతి పుట్టిందని వెల్లడించారు. రాజధాని నిర్మాణానికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారన్నారు ఎంపీ. వైసీపీ వచ్చాక అమరావతి భవితవ్యం అంధకారంలో పడిందని వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో ఏపీలో అరాచక పాలన సాగిందని విమర్శలు గుప్పించారు. వికేంద్రీకరణ పేరుతో రాష్ట్రాన్ని వైసీపీ నాశనం చేసిందన్నారు. అమరావతి కోసం రాజధాని రైతులు 1600 రోజులకు పైగా ఉద్యమించారని తెలిపారు. రాజధాని రైతులను అప్పటి ప్రభుత్వం నానా ఇబ్బందులు పెట్టిందని మండిపడ్డారు. ఆడవారని కూడా చూడకుండా నానా హింసలు పెట్టారని అన్నారు. రాజధాని నిర్మాణానికి కేంద్రం సహకరించలేదన్న కాంగ్రెస్ విమర్శలు సరికాదన్నారు. రాజధాని కోసం కేంద్ర ప్రభుత్వం హడ్కో నిధులు విడుదల చేసిందని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు.

## ఈ వేసవిలో మండుటెండలు ఖాయం

నుంచి జూన్ వరకు పగటి ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా నమోదుకానున్నాయని వాతావరణ వాఖ హెచ్చరించింది. రానున్న మూడు నెలలకు దేశంలో వాతావరణ పరిస్థితులు, ఎండలు, వడగాడ్పులు, వర్షాలపై భారత వాతావరణ శాఖ(ఐఎండీ) బులెటిన్ విడుదల చేసింది. వచ్చే మూడు నెలలు రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారే అవకాశం ఉంది. ఏపీతోపాటు ఒడిశా, తెలంగాణలో కొంత భాగం, పశ్చిమ బెంగాల్, బిహార్, యూపీ, ఈశాన్య రాష్ట్రాల్లో పగటి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదుకానున్నాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం లేదా అంతకంటే తక్కువగా నమోదవుతాయి. ఈ మూడు నెలల్లో ఎక్కువ రోజులు వడగాడ్పులు వీయనున్నాయి. ఏప్రిల్‌లో సగటున మూడు, నాలుగు రోజులు, మే, జూన్ నెలల్లో పది, అంతకంటే ఎక్కువ రోజులు వడగాడ్పులు వీస్తాయి. రాత్రి వాతావరణం కూడా వేడిగానే ఉండనుంది. దేశంలోని 95 శాతం ప్రాంతాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా నమోదవుతాయి. ఎక్కువ రోజులు వడగాడ్పులు వీస్తాయి. ఏప్రిల్‌లో రాష్ట్రంలోని గోదావరి జిల్లాలు తప్ప మిగిలిన ప్రాంతాల్లో పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా నమోదవుతాయి. ఇక ఏప్రిల్‌లో ఈశాన్య రాష్ట్రాలు తప్ప దేశంలోని అనేక ప్రాంతాల్లో సగటు కంటే ఎక్కువ వర్షపాతం నమోదుకానుంది. మార్చిలో సాధారణ వర్షపాతం 29.9 మిల్లీమీటర్లకుగాను 33.7 మిల్లీమీటర్లు నమోదైంది. 1901 నుంచి ఇప్పటి వరకు మార్చిలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోద వడం ఇది 32వ సారి. పసిఫిక్ మహాసముద్రంలో లానినా చివరిదశకు చేరుకుంది. కొద్దిరోజుల్లో తటస్థ పరిస్థితులకు చేరుకునే అవకాశం ఉందని అంతర్జాతీయ మోడల్స్ వెల్లడిస్తున్నాయి. దీనికి అనుగుణంగా ఏప్రిల్ నుంచి జూన్ వరకు తటస్థ పరిస్థితులు కొనసాగుతాయని, జూన్(నైరుతి రుతుపవనాల ప్రారంభం) నుంచే ఎల్‌నినో మొదలవుతుందని ఐఎండీ అంచనా వేసింది.

## అమరావతికి చట్టబద్దత ఐదుకోట్ల ఆంధ్రుల విజయం

ఎక్స్ వేదికగా పవన్ ట్వీట్ చేశారు. అమరావతికి చట్టబద్ధత లభించడాన్ని జీర్ణించుకోలేక విషం చిమ్ముతున్న వారికి రాబోయే రోజుల్లో ప్రజలు బలమైన గుణపాఠం నేర్పిస్తారని మండిపడ్డారు. రాజధాని అమరావతికి తోడ్పాటును అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తన అపార అనుభవంతో.. అమరావతి ప్రజారాజధానిగా, భావితరాల అభివృద్ధికి కేంద్రంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. 'లోక్ సభలో అమరావతి బిల్లు ఆమోదం పొందిన ఈ చారిత్రక సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు కోట్ల మంది పౌరులకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నా. ఈరోజు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక కీలక మలుపుగా నిలుస్తుంది. అమరావతిని ఏపీ ఏకైక, శాశ్వత రాజధానిగా ప్రకటిస్తూ అమరావతి బిల్లు ఆమోదం పొందడం ప్రజా సంకల్పం, స్థైర్యం, ఆశయాలకు ప్రతిబింబంగా నిలుస్తోంది. రాజధానికి 33,000 ఎకరాలకు పైగా భూమిని అప్పగించి సాటిలేని త్యాగం చేసిన అమరావతి ప్రాంత రైతాంగానికి నా ప్రగాఢ కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. వారి చేసిన త్యాగం తరతరాలపాటు గుర్తుండిపోతుందని అన్నారు. అమరావతి నిర్మాణానికి పునాది వేసి అచంచలమైన నిబద్ధత కలిగిన సీఎం చంద్రబాబు దూరదృష్టితో కూడిన నాయకత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ఈ కలను సాకారం చేయడంలో నిరంతర మద్దతు అందించిన ప్రధాని మోదీ, ఎన్డీయే ప్రభుత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. గత ప్రభుత్వపు తిరోగమన, ఏకపక్ష నిర్ణయాల వల్ల తలెత్తిన సవాళ్ల సమయంలో రాష్ట్ర ప్రజలు అద్భుతమైన ధైర్యాన్ని ప్రదర్శించారు. తమ ఆశయాలకు అనుగుణంగా స్థిరమైన ఎన్డీయే ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా ప్రగతి, స్థిరత్వానికి అనుగుణమైన భవిష్యత్తును ఎంచుకున్నారు. పార్లమెంటు ఈ బిల్లును ఆమోదించడంతో ఆంధ్రప్రదేశ్ ప్రజల్లోనే కాకుండా పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారుల్లో బలమైన నూతన విశ్వాసం చిగురించింది. 'స్వర్ణ ఆంధ్ర-2047' కలను సాకారం చేయడంలో అమరావతి కీలకపాత్ర పోషిస్తుందని, అలాగే ప్రధాని మోదీ 'వికసిత్ భారత్- 2047' లక్ష్యానికి గణనీయమైన తోడ్పాటును అందిస్తుందని దృఢంగా విశ్వసిస్తున్నా' అంటూ పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

# సంపాదకీయం

## ట్రంప్ చితిమంటల్లో ప్రపంచం విలవిల!

పశ్చిమాసియా యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో అంతుచిక్కడం లేదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. అయితే ఈ యుద్ధం వల్ల ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతున్నా అగ్రరాజ్యం అమెరికా పట్టించుకోవడం లేదు. అమెరికా షరతులకు లొంగేది లేదని ఇరాన్ కరాఖండిగా చెప్పడంతో ఎటు వెళుతుందో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. పరిస్థితి ఇలాగే ఉంటే పశ్చిమాసియా సంక్షోభంతో ప్రపంచంలో తలెత్తే ఆర్థిక సమస్యల గురించి చర్చ మొదలైంది. నెల రోజులు దాటిన యుద్ధంతో చమురు నుంచి ఆహారం వరకు ప్రభావితం అవుతున్నాయి. అమెరికాకు మంగళవారం నాటి వరకు 36 బిలియన్ డాలర్లకు పైగా నష్టం జరిగింది. ప్రతి సెకనుకు 11,574 డాలర్లు ఖర్చు అవుతున్నాయి. ట్రంప్‌కు వ్యతిరేకంగా అమెరికాలో గడచిన తొమ్మిది నెలల్లో మూడుసార్లు అక్కడి కార్మికవర్గం ప్రదర్శనలు చేశారు. ఎవరినైనా అదుపులోకి తెచ్చుకోవాలంటే అంతర్జాతీయ సూత్రాలను పక్కన పెట్టు, జనం మీద బాంబులు వేసి చంపు, దేశాలను నాశనం చేయి, అప్పుడు జనం నిరాశతో లొంగిపోతారనే అమెరికా అనుసరిస్తున్న విధానం ప్రపంచ దేశాలకు గుదిబండగా మారాయి. అమెరికా అడుగుజాడల్లో నడుస్తున్న ఇజ్రాయిల్ కూడా రెచ్చిపోవడం దారుణం. ఇదే క్రమంలో భారత ఆర్థిక వ్యవస్థ దిగజారుతుండటం ఆందోళనకరం. మన ఆర్థిక వ్యవస్థ త్వరలోనే ఐదు ట్రిలియన్ డాలర్ల మైలురాయిని చేరుకుంటుందన్న మోడీ లక్ష్యానికి గండిపడినట్లే. ఎందుకంటే మన ఆర్థిక వ్యవస్థ కూడా ప్రపంచ దేశాల మీద ఆధారపడి నడుస్తోంది. దీనికితోడు చమురు దిగుమతులపై ప్రభావం కారణంగా దేశంలో ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా తయారయ్యింది. చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ 95కి పడిపోయింది. నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చేనాటికి 2013లో డాలర్‌తో రూపాయి విలువ పోలిస్తే 62గా ఉండేది. రూపాయి విలువ అత్యంత ప్రమాదకర స్థాయికి చేరిందని అప్పట్లో నిర్మలా సీతారామన్, మోడీ విమర్శించారు. ఇప్పుడు అంతా బాగుందని పార్లమెంట్ సాక్షిగా ఆర్థిక మంత్రి ప్రకటించడం విడ్డూరం. డాలర్ పడిపోతున్న సమయంలో సైతం రూపాయి విలువ దిగజారడం, ఆసియా లోనే అత్యంత అధ్వాన స్థితికి చేరుకోవడం కేంద్రం వైఫల్యాన్ని చాటిచెప్పేదే. పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావంతో ఆర్థిక సూచీల వృద్ధి మందగించిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ తన తాజా నివేదికలో ప్రకటించింది. వాస్తవానికి యుద్ధం ప్రారంభానికి ముందే మన ఆర్థిక వ్యవస్థ ఆందోళనకర స్థితిలో ఉంది. దేశీయ ముడి చమురు పరిశ్రమ గత 24 నెలల్లో 20 నెలలు కుంచించుకుపోయింది. ప్రస్తుత ఎల్‌పిజి, పెట్రో ఉత్పత్తుల సంక్షోభానికి, తద్వారా ఆర్థిక రంగానికి ముప్పుగా పరిణమించిందనేది నిర్వివాదాంశం. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రెండంకెల స్థాయిలో క్షీణిస్తున్నాయి. ఎగుమతులు గత కొన్ని నెలలుగా 5 శాతం నుండి 7 శాతం ప్రతికూల వృద్ధిని నమోదు చేస్తున్నాయి.సరుకుల ఎగుమతులు 0.8 శాతం పతనమై 36.61 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. పశ్చిమాసియా సంక్షోభం, అమెరికా విధిస్తున్న కొత్త టారిఫ్‌లు భారత తయారీ రంగానికి, ముఖ్యంగా ఐటి, ఫార్మా ఎగుమతులకు గొడ్డలి పెట్టుగా మారాయి. ఉత్పత్తికి డిమాండ్ తగ్గిపోయిందని ఈ గణాంకాలన్నీ చెబుతూనే ఉన్నాయి. కేంద్రం చెబుతున్నట్టు 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని చేరుకోవాలంటే దేశ జిడిపి కనీసం 8 నుండి 9 శాతం స్థిరమైన వృద్ధిని నమోదు చేయాలి. వాస్తవంగా 5 శాతానికి మించదనేది నిపుణుల వాదనగా ఉంది. స్టాక్ మార్కెట్‌కు ఈ యేడాది 'బ్లాక్ ఇయర్'గానే మిగిలిపోయింది. లక్షల కోట్ల సంపద ఆవిరైంది. విదేశీ పెట్టుబడిదారులు గత ఏడాది కాలంలో రూ.1.80 లక్షల కోట్ల నిధులను వెనక్కి తీసుకోవడం మార్కెట్లను అగాథంలోకి నెట్టేసింది. పశ్చిమాసియాలో అమెరికా- ఇజ్రాయిల్ రుద్దిన యుద్ధం మనదేశాన్ని గణనీయంగా దెబ్బతీసింది.ద్రవ్యోల్బణం, నిరుద్యోగం సామాన్యుల జీవితాలను అల్లకల్లోలం చేస్తున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో రిటైల్ ద్రవ్యోల్బణం 3.2 శాతానికి ఎగిసి 10 నెలల గరిష్ట స్థాయికి చేరుకోవడం ప్రమాద ఘంటికగా చూడాలి. ప్రస్తుత ఆర్థిక వ్యవస్థ విద్యావం తులకు సరిపడా ఉద్యోగాలను సృష్టించలేక పోతోంది. ప్రభుత్వ విధానాలు కొన్ని కార్పొరేట్ సంస్థల లాభాలకూ, కుబేరుల సంపద పెరుగుదలకూ ఉపయోగపడుతున్నాయి. అసమానతలు తీవ్రమవుతున్నాయి. సామాన్యులు, మధ్యతరగతి వర్గాలు దారిద్ర్యంలోకి నెట్టబడుతున్నారు. ప్రజల కొనుగోలు శక్తి పడిపోవడం, చిన్న పరిశ్రమలు కునారిల్లడం ఇందుకు నిదర్శనం. వాస్తవ సమస్యలను గుర్తించి పరిష్కరించినప్పుడే దేశానికి నిజమైన ఆర్థిక పురోగతి సాధ్యం. ఇరాన్‌పై దాడుల తరువాత అనేక దేశాల్లో స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. వాటి విలువ ఎంత అన్నది స్పష్టంగా చెప్పలేము. మన దేశంలో రూ.51 లక్షల కోట్లు నష్టపోయినట్లు అంచనా, ఇంకా పతనం కొనసాగితే నష్టాలు పెరుగుతాయి. ఈ ఏడాది చివరి నాటికి అమెరికా మాంద్యంలోకి వెళ్లేందుకు 37 శాతం అవకాశాలున్నట్లు పోలీ మార్కెట్ అంచనా వేసింది. కార్పొరేట్ కంపెనీలు పెరిగిన ఖర్చులను వినియోగదారుల మీద మోపితే ద్రవ్యోల్బణం పెరుగు తుంది, పెట్టుబడులు పెట్టేవారు ఆచితూచి అడుగేస్తారు, నియామకాలు తగ్గిపోతాయి. పశ్చిమాసియా సంక్షోభాన్ని ట్రంప్ ఎలా ముగిస్తాడో తెలియదు. స్వస్థి పలకటం అనివార్యం, అయితే అది అమెరికా నిర్దేశించినట్లు కాదు. ఇప్పుడు ఇరాన్ తన షరతులను ముందుకు తెస్తున్నది, ఇది ట్రంప్ కలలో కూడా ఊహించి ఉండడు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## రెండేళ్లలో 12082 మంది లబ్ధిదారులకు రూ. 714309360 కోట్ల విలువ గల చెక్కుల పంపిణీ

## వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నిరుపేదలకు ఉపయోగపడే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేడు గడపగడపకు సంక్షేమ ఫలాలు అందేలా చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన, జవీ=ఖీ, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఇప్పటివరకు 15 విడతలలో చెక్కుల పంపిణీ చేపట్టామన్నారు. ఇందుకుగాను ఇప్పటివరకు 15 విడతల్లో 6883 మంది జవీ=ఖీ లబ్ధిదారులకు రూ. 163030600 కోట్ల రూపాయలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సంబంధించి 15 విడతలలో 4860 మంది లబ్ధిదారులకు రూ. 486563760 కోట్ల రూపాయలను అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆసుపత్రులలో మెరుగైన చికిత్స అందించడం కోసం నేటి వరకు 339 మంది బాధితులకు రూ. 64715000 కోట్ల రూపాయలను ఆపత్కాలంలో మెరుగైన వైద్యం కోసం అందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. మొత్తం 12082 మందికి గాను రూ. 714309360 చెక్కులను లబ్ధిదారులకు నేరుగా అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటివరకు వనపర్తి నియోజకవర్గ పరిధిలోనే మహిళా సంఘాలకు రూ. 359 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 1 కోటి 17 లక్షల కుటుంబాలకు 5 లక్షల బీమా వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల మందికి కొత్త పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ లను ఏర్పాటు చేసి గ్రామీణ స్థాయిలోనూ నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ఎమ్మెల్యే అన్నారు. పని ఒత్తిడిలో పడి తల్లిదండ్రులను చూసుకోలేని ఉద్యోగస్తుల జీతంలోనుంచి 10 నుంచి 15 వేల రూపాయలను తల్లిదండ్రులకు అందజేసే విధంగా చట్టం చేసిందని, దీని ద్వారా కన్న తల్లిదండ్రులను జన్మనిచ్చిన గ్రామాన్ని ప్రతి ఒక్కరు ఎప్పటికీ గుర్తు గుర్తుపెట్టుకుంటారన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఉచిత కరెంటు, రైతు భరోసా, రైతులు పండించిన సన్న వడ్లకు బోనస్, రుణమాఫీ, రైతులకు రాయితీపై పనిముట్లు, ఇలాంటి అనేక పథకాలు చేపట్టి నిరుపేదలకు ఎంతో చేయూతని అందిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. సొంత చెల్లినే సరిగా చూసుకోలేని నాయకులు రాష్ట్రాన్ని ఉద్ధరిస్తామంటూ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్యే విమర్శించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన శ్రీశైలం,నాగార్జునసాగర్, కోయిల్ సాగర్ , జూరాల నెట్టెంపాడు, లాంటి అనేక రిజర్వాయర్ల ద్వారా నేడు ఆయకట్టుకు సాగునీరు అందుతుందని మేమే నీళ్లు తెచ్చామని చెప్పే నాయకులు వనపర్తి నియోజకవర్గానికి నీళ్లు అందించిన ఒక్క ప్రాజెక్టును ఎక్కడ నిర్మించారో చూపించాలని ఆయన ప్రశ్నించారు. మేఘన అభయాసం పేరున మృతి చెందిన కుటుంబాలకు 5000 ఆర్థిక సహాయం అందజేస్తుంటే చూడలేని కొందరు దద్దమ్మలు దానిని కూడా రాజకీయం చేయడం సిగ్గుమాలిన తనమని ఆయన అన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని దివాలా తీయించి ధ్వంసం చేశారని నేడు రాష్ట్రాన్ని చక్కదిద్దడంలో 18 గంటలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రమిస్తున్నారన్నారు. గతంలోని కొందరు నాయకులు పక్క వాళ్ళు చేసిన పనులకు రంగులేసి తామేదో ఉద్ధరించినట్లు ఫోటోలకు ఫోజులు ఇవ్వడం సిగ్గుచేటని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, జవీ=ఖీ లబ్ధిదారులకు ఆయన చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ వనపర్తి మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, పట్టణ కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచు, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ వి. రజని



వనపర్తి,విజన్ ఆంధ్ర ప్రతినిధి :చట్టాలపైన అవగాహన కలిగి ఉండాలి అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. రజని అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో తాడిపర్తి లోని గాయత్రి బి.ఈ.డి కళాశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి పోక్సో మరియు చీణూా చట్టం గురించి వివరించారు. ఈ చట్టాల గురించి కాబోయే ఉపాధ్యాయులుగా అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తు తరాలైన విద్యార్థులను సక్రమమైన మార్గంలో నడిపించడానికి మార్గం సులువు అవుతుందని అన్నారు. అదేవిధంగా బాల్యవివాహాల నిర్మూలన చట్టం మరియు వినియోగదారుల రక్షణ చట్టం గురించి వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రఘు , గాయత్రి బిఈడి కళాశాల అధ్యాపక బృందం మల్లికార్జున్, మోహన్, సురేష్, వీరభద్రయ్య, నిరంజన్ వలి, నాగేంద్రం మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అవర్చుకోవాలిరాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్



శేరిలింగంపల్లి: ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర) రాజీవ్ గృహకల్పలో శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామి వారి దివ్య ఆశీస్సులతో మాజీ స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్పర్సన్ రాగం సుజాత యాదవ్, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ దంపతుల సొంత ఖర్చులతో నూతనంగా నిర్మాణం చేపట్టిన శ్రీ షిర్డీ సాయినాథ, మార్కండేయ స్వామి మరియు సంతాన నాగదేవత అమ్మవారి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం జరిగి 41 రోజులు పూర్తయిన సందర్భంగా వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించిన మండల పూజా, లక్ష్మీ గణపతి నవగ్రహ స్థాపిత దేవత మూల మంత్ర హోమాలు, ప్రధాన కలశ స్థాపన పూజ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం రాగం అనిరుధ్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలందరూ తమ కుటుంబాలతో సుఖశాంతులతో.. జీవించాలని ఈ సందర్భంగా ఆ దేవదేవులను ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకురాళ్లు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న

## ఎమ్మెల్యే పిఏసి చైర్మెన్ ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి. ఏప్రిల్ 1: (విజన్ ఆంధ్ర)భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎం.ఐ.జి కాలనీ లో నిర్వహించిన శ్రీ రామాలయం దేవాలయం లో జరిగిన శ్రీ హనుమాన్ విజయోత్సవం మరియు 27 అడుగుల శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు భారతి ఆదర్శ్ రెడ్డి నార్నె శ్రీనివాసరావు ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పీఏసీ చైర్మన్ ఈసందర్భంగా మాట్లాడుతూ 27 అడుగుల శ్రీ అభయ ఆంజనేయస్వామి విగ్రహం ను ప్రతిష్ఠించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని , భక్తి శ్రద్ధలతో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదాలు పొందడం జరిగినది , అనంతరం శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు, ఆలయాలు ప్రజలకు ఆధ్యాత్మిక శాంతి, సామాజిక ఐక్యతను అందించే కేంద్రాలుగా నిలుస్తాయని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ఆనందంగా ఉందని తెలిపారుఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భీమ్ రెడ్డి, సత్యనారాయణ, టి.వి. రావు, శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు మోహన్ గౌడ్, నాగమణి, ఆదర్శ్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి , సొసైటీ మాజీ డైరెక్టర్లు వెంకట్ రావు, నారాయణ గౌడ్, నీలకంఠం,రామచంద్రాపురం మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి, సంపత్ గౌడ్, చిన్న, రాకేష్ రెడ్డి, కుమార్, భక్తులు, స్థానిక నాయకులు భాస్కర్ ముదిరాజ్, నరేందర్ మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్లంపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

## త్వరలోనే మల్లంపల్లి మండల పోలీస్ స్టేషన్ ఏర్పాటు

## మంత్రి సీతక్క



ములుగు ఏప్రిల్ 01;విజన్ ఆంధ్ర ప్రతినిధిబుధవారం : ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఉపాధి హామీ పథకం పది లక్షల రూపాయల నిధులతో గ్రామైక్య సంఘం భవన నిర్మాణానికి, సి ఆర్ ఆర్ 72.50 లక్షల రూపాల నిధులతో అంతర్గత సిసి రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.అనంతరం పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం, ఉపాధి హామీ పథకం 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన శ్రీనగర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., శ్రీనగర్ సర్పంచ్ మల్లేష్ యాదవ్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని మల్లంపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం అని మంత్రి సీతక్క అన్నారు.ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడగానే మల్లంపల్లిని ప్రత్యేక మండలంగా ప్రకటించి, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని హర్షం వ్యక్తం చేశారు.నూతన మల్లంపల్లి మండల కేంద్రం లో మండల సమైక్య భవనాలు రెండు నిర్మిస్తున్నామని, పరిపాలన సౌలభ్యం కోసం ఎంపీడీఓ, ఎంఆర్ఓ ఆఫీసులను ఒకే చోట మండల సముదాయ భవనం నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.గ్రామంలోని అంగడి స్థలాన్ని మాస్టర్ ప్లాన్ తో ప్రజల అవసరాల కోసం అభివృద్ధి చేస్తామని, త్వరలోనే పోలీస్ స్టేషన్ అవసరమైన సిబ్బందిని కూడా కేటాయిస్తామని హామీ ఇచ్చారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందించేలా గ్రామసభల ద్వారా దరఖాస్తులను తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళా సంఘంలోని సభ్యురాలు ప్రమాదవశాత్తు చనిపోతే రూ. 10 లక్షలు, సహజ మరణానికి రూ. 5 లక్షలు రూపాయలు అందించే విధంగా 'ఇందిరమ్మ జీవిత బీమా' పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.'అక్షరమాల' కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో 7 లక్షల మంది మహిళలు చదువుకోవడం గర్వకారణమని, ములుగు జిల్లా నుంచి పరీక్ష రాసిన మహిళలను అభినందించారు. ఈ నెల 14న ఫలితాలు రాగానే ఉత్తీర్ణులైన వారిని సత్కరించి బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా 18 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులను చేపట్టినట్లు వివరించారు.సిఆర్ఆర్, ఎంఆర్ నిధులతో జిల్లాలో 60 నుండి 70 శాతం మేర రోడ్ల పనులు పూర్తయ్యాయని, జిల్లాలో 40 వీఓ భవనాలు, కొత్తగా మంజూరు అయినా గ్రామపంచాయతీ కార్యాలయాలు, అంగన్వాడీ భవనాల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో నీటి వనరుల వినియోగం కోసం వాగులపై చెక్ డాం నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేసామని తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి



ములుగు ఏప్రిల్ 01;విజన్ ఆంధ్ర ప్రతినిధి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ దివాకర టి.ఎస్. ఆదేశాల ప్రకారం జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకొని ముందుకు సాగుతుందని అదనపు కలెక్టర్ సి. హెచ్. మహేందర్ జి అన్నారు.బుధవారం ఏటూరు నాగారం, తాడ్వాయి మండల కేంద్రంలలోని రైతు వేదికలో అదనపు కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భాల్లో అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి మాట్లాడుతూ ఇప్పటి వరకు సహకార (81 ) ఐకెపి (52) గిరిజన కార్పొరేషన్ (0) ఎఫ్ పి ఓ (7) మొత్తం (140) కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, అందుకు సంబంధించిన రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి ప్రభుత్వం నుండి (డబ్బులు) పేమెంట్ త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ వెంట వెంటనే వారి వారి ఖాతాలలో డబ్బులు జమ కావడం జరుగుతుందన్నారు, కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేస్తాము అన్నారు అదే విధంగా హార్వెస్టర్ యజమానులకు, తసీల్దార్లకు ఆదర్శ రైతులకు, కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్న ఏజెన్సీ నిర్వాహకులకు రైతు వేదికలుగా ఉన్న ఏటూరునాగారం, తాడ్వాయి, ములుగు ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

# ఆర్టీసీ నిర్మల్ డిపోను సందర్శించిన నూతన ఆర్.ఎం.విజయబాను

నిర్మల్, ఏప్రిల్:01: ఆర్టీసీ ఆదిలాబాద్ రీజియన్ కు నూతనంగా బదిలీపై వచ్చిన రీజినల్ మేనేజర్ విజయబాను ను నిర్మల్ డిపో మేనేజర్ కే.పండరి శాలువతో సత్కరించి బొకే ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఇటీవలే ఆదిలాబాద్ నుండి భవానీ ప్రసాద్ వరంగల్ కు బదిలీ పై వెళ్లారు. ఆయన స్థానంలో వరంగల్ ఆర్.ఎం.విజయబాను ఆదిలాబాద్ రీజియన్ కు బదిలీ పై వచ్చారు.నిర్మల్ డిపో అభివృద్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులు పరిశీలించినారు. కార్యక్రమములో ఆదిలాబాద్ డిప్యుటి రీజినల్ మేనేజర్ ( ఓ) శ్రీ హర్ష డిప్యూటీ రీజినల్ మేనేజర్ ( ఎమ్) రామయ్య, రీజినల్ ఆసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, నిర్మల్ అసిస్టెంట్ ఇంజనీర్ ( ఎమ్) నవీన్ కుమార్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనదిరిరి రోజుల ప్రగతి ప్రణాళిక పై కళాజాత నిర్వహించిన కళాకారులు

ములుగు ఏప్రిల్ 01;విజన్ ఆంధ్ర ప్రతినిధితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై జిల్లా కలెక్టర్, జిల్లాసమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశానుసారం స్థానిక ములుగు మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పర్యావరణ పరిరక్షణ మత్తు పదార్థాల నివారణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఇంకుడు గుంతలు తీసి నీటిని నిలువ చేసుకోవాలని ఎండాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి , రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఏప్రిల్ 2వ తేదీన జరగబోయే గ్రామ సభలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని. కళాకారులు కళా ప్రదర్శన ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి టీం కోఆర్డినేటర్ రాగుల



శంకర్ ,కళాకారులు రహీముద్దీన్ ,విజయ్, కిషన్, భాస్కర్, తిరుపతి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయం లో ప్రత్యేక పూజలు



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర) అయ్యప్ప జన్మ నక్షత్రం అయిన ఉత్తర నక్షత్రం పురస్కరించుకొని నేడు స్థానిక అయ్యప్ప ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు పంచామృత అభిషేకం ,పడి , హారతి ఇచ్చి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు చాలా మంది పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి,శ్రీనివాసులు శర్మ, ప్రధాన కార్యదర్శి కంది వినోద్, కోశాధికారి ఎర్ర నరేందర్ కార్యదర్శి పన్యాల బాపురెడ్డి , పూజారులు శరత్ శర్మ , అమిత్ మిశ్రా, నల్లపు సంతోష్, చిన్నూ, దినేష్ మొదలగు వారు పాల్గొన్నారు

# జూలూరుపాడు మండల చికెన్ షాపుల ఆధ్వర్యం లో బంద్ పాటిస్తూ నిరసన

## పౌల్ట్రీ యాజమాన్యం చికెన్ షాపుల కు 30 రూ మార్జిన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న దుకాణ దారులు




జూలూరుపాడు ఏప్రిల్ 2 (విజన్ ఆంధ్ర) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల వ్యాప్తంగా ఉన్న చికెన్ షాపుల దుకాణదారులు ఐక్యతగా చికెన్ షాపుల బందుకు పిలుపునిచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా చికెన్ షాపులు బంద్ లో భాగంగా షాపులు బంద్ చేసి నిరసన వ్యక్తం చేస్తున్నారు.

పౌల్ట్రీ కంపెనీలు తమ మార్జిన్‌ను కేజీకి రూ.30కి పెంచాలని చికెన్ షాపు యజమానులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు నేటి నుంచి చికెన్ షాపుల బంద్ పాటిస్తున్నమన్నారు గతంలో మార్జిన్ కేజీకి రూ.26 ఉండగా, ఇటీవల మార్జిన్ దాన్ని అసలు పూర్తిగా తగ్గించడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని యజమానులు పేర్కొన్నారు. ఈ నిరసన కారణంగా చికెన్ దుకాణాలు మూత వేసి నిరసన తెలియ చేస్తున్నామన్నారు. చికెన్ దుకాణాలు బంద్ కారణంగా మాంసం ప్రియులు ఇబ్బందులను ఎదుర్కోనున్నారు..ఈ కార్యక్రమంలో పొదిల రామారావు, నలగట్ల రాము,జమలయ్య, ధర్మరాజు ల వెంకటనారాయణ,కంచర్ల రాఘవేంద్రరావు(రాజు), నాగ రాజు ,గోపాలకృష్ణ , సుగుణరావు ,రంజిత్ , వెంకటయ్య, శ్రీను,గురు,జానీ బీ రమేష్ ఆర్ శ్రీను బీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీలు మాత్రమే సరిపోవు : ఆధునిక యుగంలో 'నైపుణ్యమే' అసలైన ఆయుధం

హైదరాబాద్, (ప్రబోధ సుమేర్) : నేటి ఆధునిక ప్రపంచం శరవేగంగా మారుతోంది, నూతనత్వాన్ని, అభివృద్ధిని అందిపుచ్చుకుంటోంది ఒకప్పుడు 'చదువుకుంటే చాలు, జీవితం సెటిల్ అయిపోతుంది' డిగ్రీలు ఉంటే చాలు అనే నమ్మకం ఉండేది. కానీ నేడు పరిస్థితి వేరు, చేతిలో బంగారు పతకాలు, పట్టాలు ఉన్నా సరైన ఉద్యోగం దొరకక లక్షలాది మంది యువకులు సతమతమవుతున్నారు. దీనికి కారణం విద్యావంతుల సంఖ్య పెరగడం కాదు, మారుతున్న పారిశ్రామిక అవసరాలకు (ఇండస్ట్రీ నీడ్స్ ) తగ్గట్టుగా విద్యార్థులలో నైపుణ్యాలు లేకపోవడమే. అందుకే ఇప్పుడు నినాదం మారాలి "కేవలం విద్యావంతులు కావడమే కాదు నైపుణ్యం కలిగిన విద్యావంతులు కావాలి."విద్య – ఉపాధి మధ్య అగాధంమన ప్రస్తుత విద్యావిధానం ఎక్కువగా 'థియరీ' (సిద్ధాంతం) చుట్టూ తిరుగుతోంది. తరగతి గదిలో నేర్చుకున్న పాఠానికి, బయట ప్రపంచంలో ఎదురయ్యే సవాళ్లకు మధ్య చాలా దూరం ఉంటోంది. ఒక ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ యంత్రాన్ని ఎలా నడపాలో పుస్తకాల్లో చదువుతున్నాడే తప్ప, ఆ యంత్రం ముందు నిలబడి దాన్ని రిపేర్ చేసే 'ప్రాక్టికల్' నైపుణ్యాన్ని సాధించలేకపోతున్నాడు. ఈ అంతరాన్ని పూడ్చడమే 'స్కిల్ డెవలప్‌మెంట్' (నైపుణ్య అభివృద్ధి) ప్రధాన ఉద్దేశం.నేడు యువత పెంపొందించుకోవాల్సిన కీలక నైపుణ్యాలుకేవలం పుస్తక జ్ఞానంతోనే సరిపెట్టుకోకుండా, నేటి యువత ఈ క్రింది అంశాలపై దృష్టి సారించాలి. డిజిటల్ అక్షరాస్యత (డిజిటల్ లీటరసీ ) నేడు కంప్యూటర్ పరిజ్ఞానం లేని వ్యక్తి అక్షరాస్యుడు కాదని చెప్పక తప్పదు. బేసిక్ సాఫ్ట్‌వేర్ల నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ ), డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్ వరకు కనీస అవగాహన ఉండటం నేటి తక్షణ అవసరం. టెక్నాలజీని మనం వాడుకోవాలే తప్ప, అది మనల్ని శాసించకూడదు.కమ్యూనికేషన్ స్కిల్స్ ఎంతటి మేధావి అయినా తన ఆలోచనలను ఇతరులకు అర్థమయ్యేలా వివరించలేకపోతే ఆజ్ఞానం వృధా. స్పష్టంగా మాట్లాడటం, ధైర్యంగా ప్రెజంటేషన్ ఇవ్వడం, చక్కగా ఇమెయిల్స్ రాయడం వంటివి వృత్తిపరమైన ఎదుగుదలకు ఎంతో కీలకం. సమస్య పరిష్కార సామర్థ్యం (ప్రాబ్లెమ్ సొల్వింగ్ ) పరిశ్రమలు ఈరోజు ఆశించేది మార్కులను కాదు, సమస్యలను ఎంత వేగంగా, ఎంత వినూత్నంగా పరిష్కరిస్తారనే విషయాన్ని. విశ్లేషణాత్మక ఆలోచన (ఎనాలిటికల్ థింకింగ్ ) అలవరుచుకోవడం ద్వారా ఏ రంగంలోనైనా రాణించవచ్చు.లైఫ్ స్కిల్స్ తో ఒత్తిడిని తట్టుకోవడం, టీమ్ వర్క్ (బృందంతో కలిసి పని చేయడం), నాయకత్వ లక్షణాలు, మరియు నిరంతర అభ్యాసం (కంటిన్యూయస్ లెర్నింగ్ ) అనేవి జీవితకాలం తోడుండే ఆస్తులు.ప్రభుత్వం మరియు విద్యాసంస్థల పాత్ర స్కిల్ డెవలప్‌మెంట్ అనేది కేవలం విద్యార్థుల బాధ్యత మాత్రమే కాదు. విద్యాసంస్థలు తమ పాఠ్యాంశాలను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలి.ఇంటర్న్‌షిప్స్: ప్రతి విద్యార్థి చదువుకునే కాలంలోనే కనీసం ఆరు నెలల పాటు ఇంటర్న్‌షిప్ చేసేలా ప్రోత్సహించాలి. వృత్తి విద్యా కోర్సులు: డిగ్రీతో పాటు సమాంతరంగా షార్ట్-టర్మ్ సర్టిఫికేషన్ కోర్సులను అందుబాటులోకి తీసుకురావాలి.ప్రభుత్వ పథకాలు: తెలంగాణలోని 'టాస్క్ ' (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ) వంటి సంస్థలు అందిస్తున్న శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.స్వయం ఉపాధి – కొత్త ఆశఅందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు రావడం అసాధ్యం. కానీ నైపుణ్యం ఉంటే స్వయం ఉపాధి (సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ) ద్వారా పదిమందికి పని ఇచ్చే స్థాయికి ఎదగవచ్చు. నేటి 'స్టార్టప్' యుగంలో ఒక చిన్న ఐడియా, దానికి తోడు సాంకేతిక నైపుణ్యం ఉంటే అద్భుతాలు సృష్టించవచ్చు. వ్యవసాయం నుండి అంతరిక్షం వరకు ప్రతి రంగంలోనూ నూతన ఆవిష్కరణలకు తావుంది.ముగింపుభారతదేశం ప్రపంచంలోనే అత్యధిక యువజన జనాభా కలిగిన దేశం. ఈ 'యువ శక్తి' శాపంగా మారకూడదంటే, వారికి నాణ్యమైన విద్యతో పాటు సరైన నైపుణ్యాలను అందించాలి. సర్టిఫికేట్లు మనల్ని ఇంటర్వ్యూ డోర్ వరకు తీసుకెళ్తే, మన దగ్గరున్న నైపుణ్యం మాత్రమే ఆ సీటులో మనల్ని కూర్చోబెడుతుంది. కాబట్టి విద్యార్థులారా కేవలం పరీక్షల కోసం చదవకండి రేపటి ప్రపంచాన్ని వెళ్ళడానికి అవసరమైన 'నైపుణ్యాల' ను సొంతం చేసుకోండి.నైపుణ్యమే నేటి సంపద ఆచరణే రేపటి విజయంని 'ప్రబోధ సుమేర్'అధినేత – ఐ ఐ ఎ ఎస్ జి, ప్రబోధ సాధన నేషనల్ ఆర్గనైజేషన్ యువతలో చైతన్యం తేవడానికి కృషి చేస్తున్నారు.

# అయ్యప్ప ఆశీర్వాదంతోనే ఈ స్థాయికి ఎదిగా

## అయ్యప్ప జన్మ దినోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త

నిజామాబాద్ ఏప్రిల్01:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలో అయ్యప్ప స్వామి ఆశీర్వాదంతోనే తాను ఎమ్మెల్యేగా ఎదిగానని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. అయ్యప్ప జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నగరంలోని అయ్యప్ప ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ.. ఇందూరు అయ్యప్ప ఎంతో మహిమాన్మితుడని, కొలిచిన వారికి అండగా నిలుస్తాడని తెలిపారు. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని చేసిన అలంకరణ ఎంతో ఆకట్టుకుందన్నారు. మండల పూజ సమయంలో నగరంలోని అనేక పడి పూజలకు హాజరవుతానని, అది ఎంతో సంతృప్తినిస్తుందన్నారు. అయ్యప్పను నమ్మినవారికి కొండంత అండగా నిలుస్తాడని పేర్కొన్నారు. యువత ఆధ్యాత్మికం వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే గురువారం జరిగే హనుమాన్ శోభాయాత్ర కు భక్తులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు.



అనంతరం భజన బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి రమేష్ గురుస్వామి, గుండయ్య స్వామి, భక్తులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఇంటింటికి సిపిఐ

ఖమ్మం అర్బన్,ఏప్రిల్ 01 ( విజన్ ఆంధ్ర )ఏప్రిల్ 01 నుండి 20 వరకు ఇంటింటికి సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈ రోజు బుధవారం స్థానిక ఖమ్మం నగరంలో టూ టౌన్ ఏరియాలో సిపిఐ ఖమ్మం జిల్లా సమితి మరియు నగర సమితి సభ్యులు బృందం ఇంటింటికి సిపిఐ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్, జమ్ముల జితేందర్ రెడ్డి, షేక్ జానిమియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. భారత గడ్డపై వందేళ్ళు పూర్తి చేసుకుని దేశాన్ని మతోన్మాద కార్పోరేట్ కబంధ హస్తాల నుండివిముక్తి చేసి సమసమాజ స్థాపనకై వందేళ్లుగా రాజీలేని పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ భారతకమ్యూనిస్టు పార్టీ సి.పి.ఐ అని కొనియాడారు.కార్మిక, రైతు, మహిళ, విద్యార్థి, యువజన తదితర ప్రజాసంఘాలు నిర్మించి వెట్టి చాకిరి విముక్తి కార్మికులను, కర్షకులను దోపిడి నుండి విముక్తి చేయడానికి పోరాటాలు చేస్తున్న పార్టీ సిపిఐ అని తెలిపారు. ఈ శతాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు ఎన్నెన్నో త్యాగాలు ఎంతో మంది అమరవీరుల రక్త తర్పణతో ఎన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటు ఒక ప్రత్యేక స్థానంసంపాదించుకున్నారు. నిరంకుశ నిజాంను గద్దె దించడానికి సాగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో మూడు వేల గ్రామాలను విముక్తి, 10 వేల ఎకరాల భూమిని పంచిన ఘనమైన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదేనని. ఆ పోరాట స్పూర్తితోనే నేటికి తెలంగాణ అంటే పోరాట గుడ్డిగా బాసిల్లుతున్నదని. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో సిపిఐ ప్రత్యేక పాత్ర వహించిందని. దేశంలో అనేక ప్రాంతాలలో



దున్నేవాడికి భూమి కావాలని భూ సంస్కరణల కోసం వీరోచిత పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐ దన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ అనుకూల ప్రజా వ్యతిరేఖ విధానాలు అమలు చేస్తు రైతుల హక్కులను కాలరాసే విధంగా మూడు రైతు చట్టాలను తీసుకొచ్చింది.అదేవిధంగా కార్మిక హక్కులను హరించే 4 కార్మిక కొడ్లను విద్య ప్రైవేటీకరణ, ఉద్యోగ అవకాశాలను కల్పించకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ఎత్తేసి, బ్యాంకులు, టెలికామ్, గనులు, చివరకు రక్షణ రంగాన్ని కూడా ప్రైవేటుపరం చేస్తూ ఆదాని, అంబాని కార్పోరేట్ పెట్టుబడి దారులకు దోచి పెడుతుందన్నారు. ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తూ కాంట్రాక్టు విధానాన్ని అమలు చేస్తున్నది. ఖమ్మం జిల్లాలో గిరిజనుల పోడు భూముల సాధనకై, రైతుల పంటకు కనీస మద్దుతు ధర తడిసిన పంటను కోనుగోలు చేయాలని అంగన్వాడి మద్యాహ్న భోజన కార్మికులు, సివిల్ సప్లై హమాలి, మార్కెట్ హమాలి, మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్, పేయింటర్స్, ఆర్టీసి కాంట్రాక్ట్ వర్కర్స్, ఆర్టీసీ ఎంప్లాయిస్ సమస్యల సాధనకు తీవ్రమైన పోరాటాలు చేసి విజయం సాధించడం జరిగిందన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత రానివ్వొద్దు

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

అలంపూర్ ఏప్రిల్ 01( విజన్ ఆంధ్ర)ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ అలంపూర్ తహసిల్దార్ కార్యాలయంలో పలువురు అధికారులతో సమావేశమై మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు అధిక ధరలు చెల్లించి ప్రైవేట్ వ్యక్తుల నుంచి ఇసుక కొనుగోలు చేయవద్దని, ప్రభుత్వం నుంచి నిబంధనల ప్రకారం కొనుగోలు చేసేలా సంబంధిత అధికారులు లబ్ధిదారులకు సహకరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం కావాలని, ప్రభుత్వ లక్ష్యం మేరకు నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. సెన్సస్ పై ఇప్పటికే జిల్లాలో కార్యకలాపాలు మొదలయ్యాయని, సంబంధిత అధికారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకెళ్లాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయంలో రికార్డు గది, ఇతర పలు విభాగాలను పరిశీలించారు. అనంతరం అలంపూర్ మున్సిపల్ కార్మికులు తమకు పెండింగ్ లో ఉన్న జీతాలను ఇప్పించాలని కలెక్టర్ ను కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అలంపూర్ లోని నిర్మాణంలో ఉన్న పలు ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు.అనంతరం కలెక్టర్ అలంపూర్ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డులో తిరుగుతూ పలువురు రోగులు, సహాయకులతో మాట్లాడారు. ఫార్మసీ, ఎక్స్రే, డయాలసిస్ యూనిట్, తదితర విభాగాలను పరిశీలించారు. హాజరు రిజిస్టర్ తో పాటు పలు రికార్డులను పరిశీలించారు. ఓపిల సంఖ్య పెరగాలని, సబ్ సెంటర్స్ నుంచి రోగులను రెఫర్ చేయాల్సి వస్తే ప్రభుత్వ ఆసుపత్రులకే పంపించేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. టాయిలెట్స్ ను శుభ్రంగా ఉంచాలని, ఆసుపత్రిలో అనవసరమైన ఫర్నిచర్ తొలగించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అలంపూర్ ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి దీప్తి, ఇతర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. బాల బ్రహ్మేశ్వర స్వామి, జోగులాంబ అమ్మవారిని



కలెక్టర్ దర్శించుకునీ ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామి, అమ్మవార్ల ప్రసాదాలను కలెక్టర్ కు అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు అలంపూర్ దేవాలయాల విశిష్టతను కలెక్టర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అలంపూర్ ఆలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, మొక్కలను పెద్ద ఎత్తున పెంచి పచ్చదనానికి ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో అలంపూర్ మండల ప్రత్యేక అధికారి విమల, తహసిల్దారు ప్రభాకర్, ఎంపీడీవో పద్మావతి, మున్సిపల్ కమిషనర్ శంకర్, ఇతర అధికారులు, తదితరులున్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకతే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి జూపల్లి కృష్ణారావు

చిన్నంబావి ఏప్రిల్ 01:(విజన్ ఆంధ్ర)వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని చిన్నదగడ,అమ్మాయిపల్లి గ్రామాల్లో పర్యటించిన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ప్రజలతో ముఖాముఖి సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని, సంక్షేమ పథకాల అమలు తీరును సమీక్షించిన మంత్రి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు సకాలంలో చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడొద్దని, పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన ఆయన, సంక్షేమ పథకాల అమలులో అత్యంత పారదర్శకతను పాటించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి, వాటిని తక్షణమే పరిష్కరించడం



ద్వారా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన స్పష్టం చేశారు.

# మెగా వైద్య శిబిరం విజయవంతం

ఖమ్మం ఏప్రిల్ 1 ( విజన్ ఆంధ్ర ) ఖైదీల ఆరోగ్య పరిరక్షణ కోసం మెగా వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ శిబిరంలో కార్డియాలజీ (హృదయ సంబంధిత వైద్యం), జనరల్ మెడిసిన్, ఆప్టామాలజీ (కంటి వైద్యం) మరియు డెంటల్ (పళ్ల వైద్యం) విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొన్నారు. ఖైదీలకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వివిధ వ్యాధులను గుర్తించి తగిన చికిత్స అందించారు.ప్రత్యేకంగా హృదయ సంబంధిత సమస్యలు, మధుమేహం, రక్తపోటు, కంటి సమస్యలు మరియు దంత సంబంధిత సమస్యలను గుర్తించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ శిబిరం ఖైదీల శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలకంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో శ్రీ ఏ .శ్రీధర్, పర్య వేక్షణాధికారి, జిల్లా కారాగారం, ఖమ్మం, డా. డి. రామ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ఖమ్మం, డా. నరేందర్, సూపరింటెండెంట్, గవెర్నమెంట్ జనరల్ హాస్పిటల్, ఖమ్మం, డా రాంబాబు, =మీా , గవెర్నమెంట్ జనరల్ హాస్పిటల్, ఖమ్మం, డా. రాజశేఖర్, డా. చంద్రశేఖర్, డా. నాగేశ్వర రావు( జనరల్ మెడిసిన్), డా. ఎస్.సునీల్( జనరల్ మెడిసిన్), డా. లిఖిత (కార్డియాలిజిస్టు), డా ాఖ. అస్మా(ఆప్తమాలజీ), డా. నరేష్(డెంటల్), డా. శ్రీకాంత్ (డెంటల్), మరియు జైలు అధికారుల డా. సిద్ధార్థ, మెడికల్ ఆఫీసర్, ఏ .సక్రు, జి లక్ష్మి నారాయణ జైలర్లు, ఏ.సుభాష్, ఎం. వెంకటేశ్వర్లు, హనుమంత రావు, డిప్యూటీ జైలర్స్ పాల్గొన్నారు.

# రష్యాలో కుప్పకూలిన సైనిక విమానం

## 29మంది దుర్మరణం చెందినట్లు ధృవీకరణ

మాస్కోఏప్రిల్1: క్రిమియాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. రష్యాకు చెందిన సైనిక విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో 29 మంది దుర్మరణం చెందారు. ఆంటోనోవ్– 26 మోడల్‌కు చెందిన విమానం స్థానిక కాలమాన ప్రకారం మంగళవారం సాయంత్రం 6 గంటలకు క్రిమియా ద్వీపకల్పం మీదుగా వెళ్తోంది. అదే సమయంలో ఆ విమానానికి రాడర్‌తో సంబంధాలు తెగిపోయాయి. అయితే ఆ విమానం ఒక కొండను ఢీకొని కూలిపోయినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో విమానంలో 23 మంది సైనికులు, ఆరుగురు సిబ్బంది ఉండగా.. వారందరూ మృతిచెందారని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. సాంకేతిక సమస్య కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని ప్రాథమిక అంచనా వేసింది. విమానంపై దాడి జరిగింది అనడానికి ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునేందుకు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపింది. ప్రమాదానికి గురైన ఆంటోనోవ్ ఎన్– 26 విమానాలను 1960 చివరలో ప్రవేశపెట్టారు. వీటని సైనిక అవసరాలతో పాటు సరుకు రవాణాకు ఉపయోగిస్తుంటారు. అయితే ఈ మోడల్‌కు చెందిన విమానాలు గత కొన్నేళ్లుగా ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇదే ఏడాది దక్షిణ సూడాన్‌లో జరిగిన ప్రమాదంలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. 2022లో ఉక్రెయిన్‌లో జరిగిన ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. 2020లో శిక్షణ విమానం కూలి 20 మంది మరణించారు.

## జిల్లాలో కేజీబీవి ఇంటర్ ప్రవేశాలకు నోటిఫికేషన్

గద్వాల ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో (కేజీబీవి) ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. గద్వాల్, ఐజా, వడ్డేపల్లి కేజీబీవి పాఠశాలల్లో యంపిసి,బిసిసిఐ, సిఈసి గ్రూపుల్లో ఇంగ్లీష్ మీడియంలో విద్యనభ్యసించేందుకు అవకాశం కల్పించారు. ఈ ప్రవేశాలు టిజిఅర్ జేసి సేట్-2026 ఉమ్మడి ప్రవేశ పరీక్ష ద్వారా నిర్వహించబడతాయి. ఈ పరీక్ష మే 3, 2026న జరుగుతుంది. మార్చి 2026లో 10వ తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థినులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఆన్‌లైన్ దరఖాస్తుల చివరి తేదీ ఏప్రిల్ 15, 2026గా నిర్ణయించారు. దరఖాస్తు రుసుము రూ. 200గా ఉంటుంది. ప్రవేశ పరీక్షలో ప్రతిభ ఆధారంగా,కేజీబీవి మార్గదర్శకాల ప్రకారం ఎంపిక చేస్తారు. ఎంపికైన విద్యార్థినులకు ఐఐటి-జెఈఈ, నీట్ ,ఈఏపి సేట్ వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందించబడుతుంది. అదనంగా ఉచిత భోజనం, వసతి, స్టడీ మెటీరియల్, లైబ్రరీ, సైన్స్ , కంప్యూటర్ ల్యాబ్ వంటి సౌకర్యాలు కల్పించబడతాయి. వివరాలకు అధికారిక వెబ్‌సైట్ హ్ట్టు:/ /tgrjc.cgg.gov.in/TGRJC ను సందర్శించాలని జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు

# గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలి

### కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం
### ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికపై అధికారులతో సమీక్ష



వనపర్తి,విజన్ ఆంధ్ర ప్రతినిధి : ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2 న నిర్వహించే గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఏప్రిల్, 2న నిర్వహించబోయే గ్రామ సభలు, మున్సిపల్ వార్డుల్లో సభల నిర్వహణ పై బుధవారం మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచనలు ఇచ్చారు. గ్రామ సభలు, మున్సిపల్ సభలు పండగ వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని, గ్రామ సభల్లో ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని ఆదేశించారు. అదేవిధంగా గ్రామాల్లో టామ్ టామ్ చేయించాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ రెండున్నర సంవత్సరాల్లో అనేక అభివృద్ధి పనులను చేపట్టిందని, అదేవిధంగా కొత్తగా మరికొన్ని పతాకాలు చేపట్టబోతుంది. ఈ అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వార ఆయా గ్రామ పంచాయతీలు, వార్డు, మున్సిపాలిటీలో ఈమేరకు అభివృద్ధి పనులు జరిగాయి, ఖర్చు చేసిన నిధులు తదితర విషయాలను గ్రామ సభ సందర్భంగా ప్రజలకు వివరించాలని సూచించారు. కొత్త పథకాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ఆయా గ్రామాల్లో ఇచ్చిన రైతు భరోసా, రుణ మాఫీ, ధాన్యం సేకరణ, రైతులకు 500 రూపాయల బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పొందిన లబ్ధిదారులు ఎంతమంది ఉన్నారు, 500 రూపాయలకే సిలిండర్, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు తదితర అన్ని వివరాలతో కూడిన కరదీపికలు తయారు చేయించి గ్రామ సభకు వచ్చే ప్రతి ఒక్కరికి అందజేయాలని సూచించారు. లబ్ధిదారుల పేర్లు సైతం చదివి వినిపించాలని చెప్పారు. ఎవరైనా అర్జీలు ఇచ్చేవారు ఉంటే వాళ్లనుండి దరఖాస్తులు తీసుకునేందుకు ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి అర్జీలు తీసుకోవాలని సూచించారు. గ్రామ సభకు అత్యధికంగా ప్రజలు వచ్చే విధంగా చూడాలని, గ్రామ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా టెంట్, షామియానా, మంచినీరు, ముఖ్యమంత్రి సందేశం చూసేందుకు టి.వి తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతి గ్రామ సభకు ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు తెలిపారు. సభ ఉదయం 10 గంటలకు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని, సభ ఏ విధంగా నిర్వహించాలి అనే అంశాలను మినిట్ టు మినిట్ కార్యక్రమాలను అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్.ఖీమ్య నాయక్ వివరించారు. సి.పి.ఓ హరికృష్ణ, పి.డి. డీఆర్డీఒ ఉమాదేవి, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
### ప్రైవేట్ ఆసుపత్రుల్లో తప్పనిసరిగా రేట్ చార్టులు ప్రదర్శించాలి
### క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్-2010ను పక్కాగా అమలు చేయాలి
### స్కానింగ్ సెంటర్లు, క్లినిక్‌లపై నిరంతర నిఘా



హౌవనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్ లు, స్కానింగ్ కేంద్రాలు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ -2010 ప్రకారం రేట్ చార్టులను ప్రదర్శించడంతో పాటు, నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం ఐ.డి. ఒ.సి కాన్ఫరెన్స్ హాల్లో ప్రయివేట్ హాస్పిటల్ రిజిస్ట్రేషన్ జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించి, పలు దరఖాస్తులను సమీక్షించారు. 3 ఆసుపత్రులు, 3 క్లినిక్ లు, 1 డయాగ్నొస్టిక్ సెంటర్, 4 స్కానింగ్ కేంద్రాల కోసం పలువురు దరఖాస్తు చేసుకోగా కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ పరిశీలన చేసింది. కొత్తగా ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకున్న కిరణ్ గ్యాస్ ట్రోల్ లివర్ ఎండోస్కోపీ సెంటర్ క్లినిక్, డాక్టర్ మనిషా రెడ్డి పాలి క్లినిక్, గాయత్రి డెంటల్ క్లినిక్ లకు ఆమోదం తెలిపింది. అదేవిధంగా కొత్త హాస్పిటల్ కోసం దరఖాస్తు చేసుకున్న రవీంద్రబాబు హాస్పిటల్, హైందవ్ న్యూరో హాస్పిటల్, ఆర్య హాస్పిటల్ కి కమిటీ ఆమోదం తెలిపింది. వీటితోపాటు ఒక డయాగ్నస్టిక్ సెంటర్, నాలుగు(2కొత్తవి +2 రెన్యువల్) స్కానింగ్ కేంద్రాలకు కూడా కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్‌న మాట్లాడుతూ ఆసుపత్రులుహౌనిబంధనలకు తు.చ. తప్పకుండ పాటించాలని, సకాలంలో రెన్యువల్ కు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఆస్పత్రులు పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రులు, క్లినిక్ లలో రేట్ ఛార్ట్ తప్పక ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా స్కానింగ్ కేంద్రాలలో ఎట్టి పరిస్థితుల్లోనూ లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా జాగ్రత్త పడాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చర్యలు తప్పవని తెలిపారు. అటువంటి సంఘటనలు ఏవైనా జిల్లాలో ఉంటే దృష్టికి తీసుకురావాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సాయినాథ్ రెడ్డి, డి ఎస్పీ బాలాజీ నాయక్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శ్రీనివాసులు, డాక్టర్ బాబు, ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్, ఇతర డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర)ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ రెండవ తేదీన నిర్వహించే గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులకు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దారులు, మండల అభివృద్ధి అధికారులు, పురపాలక సంఘాల కమిషనర్లు, తదితరులతో జిల్లా కలెక్టర్ గూగుల్ మీట్ ద్వారా గ్రామసభల నిర్వహణపై మాట్లాడారు. షెడ్యూల్ ప్రకారం గ్రామ, వార్డ్ సభలను ఉదయం 9 గంటలకే ప్రారంభించాలని, సభలకు వచ్చే ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సభల్లో సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొనేలా చూడాలన్నారు. ఇప్పటికే అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన కొత్త పథకాలు, చేపట్టిన ఆయా అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించాలన్నారు. ఆయా పథకాల వారీగా లబ్ధిదారుల వివరాలను ఇప్పటికే సంబంధిత మండలాలకు పంపించినందున సభల్లో వివరించాలన్నారు. కొంతమంది లబ్ధిదారులతో సభల్లో మాట్లాడించాలని, ఆయా పథకాలపై వారి అభిప్రాయాలను తీసుకోవాలన్నారు. బాల్య వివాహాలు వంటి సామాజిక సమస్యలపై కూడా చర్చించాలన్నారు. సభల్లో ప్రజలు ఏమైనా సమస్యలు తెలియజేస్తే వాటిని నోట్ చేసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వేసవిలో త్రాగునీటి సమస్యల నివారణకు చర్యలువేసవిలో జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్యలు ఉత్పన్నం అవ్వకుండా సంబంధిత అధికారులు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో వృద్ధులు, చిన్నారులు ఇబ్బంది పడకుండా సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సలహాలు, సూచనలు తెలియజేయాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకోవాలని, వడదెబ్బ బారిన పడిన వారికి అవసరమైన వైద్య సహాయం చేయాలన్నారు. దాతల సహకారంతో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీలలో, పురపాలక సంఘాల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ కార్మికులు పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ చేసుకునేలా సంబంధిత అధికారులు ప్రోత్సహించాలన్నారు. 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైల్స్ క్లియరెన్స్, పరిశుభ్రత కార్యక్రమాల గురించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినందున అమలు చేయాలన్నారు. సంబంధిత మండలాల అధికారులు తమ పరిధిలోని గురుకుల విద్యాలయాలు, వసతి గృహాలను తరచు సందర్శించాలని అక్కడి కార్యకలాపాలపై పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. జనాభా గణనకు సంబంధించి ఇప్పటికే జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ప్రభుత్వ విధి విధానాల ప్రకారం సంబంధిత సిబ్బంది ముందుకెళ్లాలన్నారు. ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో సంబంధిత అధికారులు ఎల్లవేళలా ముందుండాలని, జిల్లా అధికార యంత్రాంగం తరపున తాము కూడా ఏ సమస్య వచ్చిన పరిష్కరించేందుకు సహకరిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీకాంత్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### 50 లక్షల నిధులతో అభివృద్ధి పనులు
### గ్రామ అంతర్గత రోడ్లతో సవ్యంగా రాకపోకలు
### శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారం
### వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి చొరవ
### పీలారం గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ లక్ష్మారెడ్డి



వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 01 ( విజన్ ఆంధ్ర ) : గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని పీలారం గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ లక్ష్మారెడ్డి అన్నారు. గ్రామ అంతర్గత రహదారి వ్యవస్థను పటిష్టం చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. బుధవారం వికారాబాద్ మండల పరిధిలోగల పీలారం గ్రామంలో గ్రామ సర్పంచ్ పట్లోళ్ల లక్ష్మారెడ్డి విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి చొరవతో 50 లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరు అయ్యాయని అన్నారు. 20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్లు, 10 లక్షల నిధులతో మహిళా సమైక్య భవనం నిర్మాణం, 10 లక్షల నిధులతో అంగన్వాడి భవనం నిర్మాణం, 10 లక్షల నిధులతో ప్రాథమిక పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. హరిజన్ రామయ్య ఇంటి నుండి పంచాయతీరాజ్ రోడ్డు ధర్మాపూర్ గేట్ వరకు సుమారు 250 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణం పూర్తి చేశామని అన్నారు. మంగలి లక్ష్మయ్య ఇంటి నుండి మజ్జిద్ వరకు సుమారు 40 మీటర్ల సిసి రోడ్డు, కొంపల్లి గోపాల్ ఇంటి నుండి పోచమ్మ గుడి వరకు సుమారు 80 మీటర్లు సీసీ రోడ్డు, లింగంపల్లి రవీందర్ రెడ్డి ఇంటి నుండి పంచాయతీ కార్యాలయం రోడ్డు వరకు సుమారు 30 మీటర్లు సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేశామని ఆయన వివరించారు. 10 లక్షల నిధులతో మహిళా సమైక్య భవనం స్లాబ్ లెవెల్ వరకు నిర్మాణం పూర్తి చేశామని ఆయన చెప్పారు. 10 లక్షల నిధులతో అంగన్వాడీ భవనం స్లాబ్ లెవెల్ వరకు నిర్మాణం పూర్తయిందని ఆయన వెల్లడించారు. 10 లక్షల నిధులతో ప్రాథమిక పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులు తుది దశకు వచ్చాయని ఆయన అన్నారు. గ్రామం అభివృద్ధిలో భాగంగా 22 సిమెంట్ కరెంటు స్తంభాలు తెప్పించి కొన్ని వేయించామని మరికొన్ని త్వరలో వేయిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర కొత్త మోటర్ ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. గ్రామం అభివృద్ధికి అధినాయకత్వం, గ్రామ పెద్దల సహకారం ప్రజల భాగస్వామ్యంతో ముందుకు వెళ్తున్నామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్ఆధ్వర్యంలో ఉగాది ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం





హైదరాబాద్ ఏప్రిల్ 2026 విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ విశ్వనాథ్ ) : శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకల సంధర్భంగా ప్రఖ్యాత సాంస్కృతిక, సేవా సంస్థ "విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్"ఆధ్వర్యంలో వివిధ రంగాలలో నిష్ణాతులైన విశ్వబ్రాహ్మణ ప్రముఖులకు"ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం" కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. రవీంద్రభారతి మెయిన్ హాల్ హైదరాబాద్ లో "విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్" ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఈ ఉగాది ప్రతిభా పురస్కారాల ప్రధానం కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య గొప్ప వేడుకలా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసనమండలి సభ్యుడు ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ, సృష్టికర్తలు మేధావులు అయిన విశ్వ బ్రాహ్మణులు ప్రస్తుతం తమ ఉనికిని కోల్పోతున్నారని, ఐకమత్యంగా ఉంటూ తమ హక్కుల సాధనకోసం రాజకీయ పరంగా విశ్వకర్మలు ఎదగాలని కోరారు. ఈ ఉగాది పురస్కారాల ప్రధాన కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన విశ్వబ్రాహ్మణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్ తరపున వివిధ రంగాలలో ముఖ్యంగా ఐదు కులవృత్తులలో ఉన్న ప్రముఖులను అలాగే, విద్యా రంగం, వైద్యరంగం ఇతర వృత్తులలో విశేష ప్రతిభను కనబరుస్తున్న విశ్వబ్రాహ్మణు లకు అతిథుల చేతుల మీదుగా ఉగాది ప్రతిభా పురస్కారాలను ప్రధానం చేశారు. ఈ పురస్కారాలు అందుకున్న వారిలో కంభంపాటి సుబ్బరాయ వరప్రసాద్, డాక్టర్.సాయి రాజేంద్ర,డాక్టర్ కామాక్షి, డాక్టర్. సుంకోజు భాస్కర్, డాక్టర్.రాజరికం నాగార్జునాచారి,సాయిరామ్ చింతమడక డాక్టర్.ఉమాదేవి, వడ్ల లక్ష్మీనారాయణ అదనపు కలెక్టర్, నర్సింగోజు వెంకటేష్ ఎ.సి.పి. మమ్నూర్,డాక్టర్. పిట్టంపల్లి రామలింగాచారి స్వర్ణ శిల్పి,దొడోజు యోగేంద్ర కుమార్ స్వర్ణ శిల్పి, తాళాబత్తుల సాయి మైక్రో ఆర్టిస్ట్, పెద్దాపురం విశ్వబ్రాహ్మణ సంఘ నాయకుడు,డాక్టర్. వంగాల శాంతికృష్ణ ఆచార్య శాంతి కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు వజ్రాల ఇందిర కవయిత్రి, బొండాడ రాధా గాయనిబ్రహ్మశ్రీ దాసరోజు యోగానంద్ కరాటే శిక్షకులు,కోట ను గ్యుంజయరావు, తంగెళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ పురస్కారాలు అందుకున్న వారిలో ఉన్నారు. ఈ సంధర్భంగా విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యులు ఇడికోజు వెంకటాచారి, డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్, అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్, డాక్టర్. కె.ఎం. కిరణ్ కుమార్ ఏసీపీ ఈఓడబ్ల్యూ సీసీఎస్ , హైదరాబాద్ మాట్లాడుతూ,వివిధ రంగాలలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న నిష్ణాతులైన విశ్వకర్మ సోదర, సోదరీమణులను ఎంపిక చేసి వారికి స్కిల్ డెవలప్మెంట్ లో తర్ఫీదును అందజేయడం ఆర్థికంగా తోడ్పాటున అందించడం విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ప్రతిభ, నైపుణ్యం కనబరుస్తున్న విశ్వబ్రాహ్మణు లను అన్ని విధాలుగా ప్రోత్సహించాలనే ప్రధాన ఉద్దేశంతో విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్ ను స్థాపించామని, ఎంతోమంది నిరుపేద విశ్వబ్రాహ్మణ ప్రతిభావంతులను తమ ఫౌండేషన్ ద్వారా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రముఖులను గుర్తించి వారికి ఫౌండేషన్ ద్వారా పురస్కారాలను ప్రతి సంవత్సరం ప్రధానం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలోవిశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు డాక్టర్. తుంపాల వెంకటేశ్వరరావు, బంగారు తాతారావు, వందూరు వి.ఆర్.కె. ప్రసాద్,కమ్మరి పార్వతమ్మ,చేపూరి జె.వి. కుమార్, చింతాడ నరేంద్ర కుమార్, పెంట శ్రీనివాస ఆచార్య, కాసోజు నిరంజన్, పెద్ద సంఖ్యలో విశ్వబ్రాహ్మణులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# తిరుపతిలో కోర్ట్ యార్డ్ బై మారియట్ ప్రారంభం



హైదరాబాద్, ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర) : మారియట్ బోన్వాయ్ యొక్క 30కి పైగా అసాధారణమైన హోటల్ బ్రాండ్ల పోర్ట్ పోలియోలో భాగమైన కోర్ట్యర్డ్ బై మారియట్, భారత దేశంలోని అత్యంత రద్దీగా ఉండే పుణ్యక్షేత్రాలలో ఒకటైన తిరుపతిలో తమ బ్రాండ్ యొక్క సహజమైన ఆతిథ్యాన్ని అందిస్తూ కోర్ట్ యార్డ్ బై మారియట్ తిరుపతిని ప్రారంభించినట్లు మారియట్ ఇంటర్నేషనల్, సౌత్ ఏషియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ అండికాట్ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తిరుపతి నూతన బ్రాంచ్ జనరల్ మేనేజర్ సమతా దండే చంద్ తోకలసి ఆయన మాట్లాడుతూ 130 గదులు గల ఈ హోటల్లో ప్రతి అతిథికి అనుగుణంగా వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గదులు, సూట్లు స్థలాన్ని, సహజ కాంతిని గరిష్టంగా ఉపయోగించుకునేలా రూపొందించ బడ్డాయని తెలిపారు.

# దళితులకు దేవాలయాలలో ప్రవేశం కల్పించాలి సహపంక్తి భోజనాలు చెయాలి

### - ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 1 (విజన్ఆంధ్ర)కుల వివక్ష నిర్మూలనకు దిశగా నర్సంపల్లి గ్రామంలో బుధవారం సమగ్ర సామాజిక సమానత్వ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని దళితులకు అన్ని దేవాలయాలలో ప్రవేశం కల్పించడం, సహపంక్తి భోజనాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు ఈ సందర్భంలో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ రవి, డీటీడివో సౌజన్య, తహసిల్దార్ హిమబిందు, ఇతర సంబంధిత అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు విస్తృతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం సమానత్వాన్ని ప్రతిపాదించిందని, సమాజంలో కులాల ఆధారంగా ఉన్న వివక్షలు, విభేదాలు పూర్తిగా తొలగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సమాన హక్కులతో జీవించే సమాజం నిర్మాణం మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా కొనసాగుతున్న కుల వివక్షను నిర్మూలించడానికి ప్రభుత్వం, అధికారులు ,ప్రజలు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేవాలయాలు, సామాజిక కార్యక్రమాలు, పండుగలు వంటి అన్ని వేదికలలో ప్రతి వర్గానికీ సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కుల వివక్ష లేదా దళితులపై ఏ విధమైన అన్యాయం జరిగినా, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధితులు భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సమానత్వం, సామాజిక న్యాయం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. గ్రామాల్లో సామాజిక ఐక్యత పెంపొందించుకోవాలని అన్నారు. తదుపరి అదనపు కలెక్టర్, అధికారులు, ప్రజలు కలిసి గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం, శివాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గర్భగుడిలోకి అన్ని వర్గాల ప్రజలు కలిసి ప్రవేశించడం ద్వారా సామాజిక సమానత్వానికి ప్రాతినిధ్యం వహించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి సహపంక్తి భోజనాలు నిర్వహించడం ద్వారా కుల వివక్షకు వ్యతిరేకంగా బలమైన సందేశం పంపించారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఐక్యత, సామరస్య వాతావరణాన్ని నెలకొల్పడంలో కీలక పాత్ర పోషించింది. కార్యక్రమం విజయవంతం కావడంలో గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు, అధికారులు సమన్వయంతో కృషి చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

# మీ పిల్లలకు కూడా ఇలానే భోజనం పెడతారా

## పాఠశాలలో జిల్లా కలెక్టర్ అంకిత్ ఆగ్రహం

కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 02(విజన్ ఆంధ్ర)దమ్మపేట మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం విస్తృత పర్యటన నిర్వహిస్తూ తహసీల్దార్ కార్యాలయం, పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవలు, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, ముఖ్యంగా మధ్యాహ్న భోజన నాణ్యతపై సమగ్రంగా ఆరా తీశారు.మొదటగా దమ్మపేట తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్, కార్యాలయంలోని అన్ని విభాగాలను తనిఖీ చేసి, దరఖాస్తుల పరిష్కార విధానంపై అధికారులను ప్రశ్నించారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి, కుల ధృవీకరణ, ఆదాయ, నివాస ధృవీకరణ, రేషన్ కార్డుల వంటి దరఖాస్తుల పురోగతిని తెలుసుకున్నారు. దరఖాస్తులను నిర్ణీత గడువులోనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. "మీ సేవ" ద్వారా చెల్లించవలసిన రుసుముల వివరాలను కార్యాలయంలో స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు.భూ సమస్యలు, సర్టిఫికెట్ల జారీ వంటి అంశాలు మండల స్థాయిలోనే పరిష్కారం కావాల్సి ఉండగా, ప్రజలు ప్రజావాణి కార్యక్రమానికి ఎందుకు దూర ప్రాంతాల నుంచి రావాల్సి వస్తోందని తహసీల్దార్‌ను ప్రశ్నించారు. సమస్యలను స్థానికంగానే త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రికార్డు రూమ్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమావేశమై, విద్యుత్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, వ్యవసాయం, పోలీస్ శాఖల పనితీరును సమీక్షించారు. గ్రామసభల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు చేయాలని, వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని





ఆదేశించారు.అనంతరం దమ్మపేట తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలించిన కలెక్టర్,ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న భోజనాన్ని నేరుగా పరిశీలించారు. మెనూ ప్రకారం ఆ రోజు చికెన్ బగారా రైస్ అందించాల్సి ఉండగా, అది అందుబాటులో లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, మెనూ పాటించకపోవడంపై సంబంధిత సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థులకు అందించవలసిన ఆహారాన్ని ఎందుకు ప్రదర్శించడం లేదని వెంటనే ప్రదర్శించాలని ఆదేశించారు.విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా ఉన్న ఆహారాన్ని స్వయంగా రుచి చూసిన కలెక్టర్, ఆహార నాణ్యతపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "మీ పిల్లలకు కూడా ఇలానే భోజనం పెడతారా?" అని ప్రశ్నిస్తూ వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిల్మేకర్ కూర సరిగా నువ్వు ఉడకక పోవడం , రుచి, నాణ్యత లోపించడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ, విద్యార్థులకు పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారం అందించాలని, భవిష్యత్తులో నిర్లక్ష్యం పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకునే ప్రదేశంలో కుళాయిలకు ట్యాప్‌లు లేకపోవడంతో నీరు వృథాగా పోతున్న పరిస్థితిని గమనించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం మండలపల్లి క్రాస్ రోడ్డు వద్ద గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను పరిశీలించిన కలెక్టర్, అక్కడ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి భోజన నాణ్యత, సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. స్టోర్ రూమ్‌ను పరిశీలించి కూరగాయలు, ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. వంటశాలలో గ్యాస్ సిలిండర్ల నిల్వలు, భద్రతా చర్యలపై ఆరా తీసి, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ రామ్ నరేష్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంఈఓ జగదీష్, ఉపాధ్యాయురాలు స్టెల్లా, వార్డెన్ దుర్గ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఎన్‌పీసీ డిపార్ట్మెంట్‌లో గౌస్ కి ఘన వీడ్కోలు



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 02(విజన్ ఆంధ్ర)ఎస్ఎన్‌పీసీ డిపార్ట్మెంట్‌లో జూనియర్ ఇన్స్పెక్టర్‌గా సేవలందించిన గౌస్ మంగళ వారం పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆయనకు ఘనంగా, భావోద్వేగపూర్వకంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష చేతుల మీదుగా, మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఫంక్షన్ కమిటీ మరియు టెంపుల్ కమిటీ సంయుక్తంగా జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. గౌస్ తన సేవాకాలంలో చూపిన నిజాయితీ, క్రమశిక్షణ, సహచరులతో కలిసిమెలిసి పనిచేసిన తీరు అందరికీ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ఆయనతో గడిపిన అనుభవాలను గుర్తుచేసుకుంటూ కార్యక్రమం ఎంతో భావోద్వేగ వాతావరణంలో కొనసాగింది.ఈ కార్యక్రమంలో ఎ ఐ టి యు సి ఫిట్ సెక్రటరీ జే. రాంబాబు, జూనియర్ ఇన్స్పెక్టర్ కామరాజు, జమేదార్లు కమల్ సింగ్, జయరాజు, వై. శ్రీనివాస్, సీనియర్ గార్డ్స్ ఆర్. హనోక్ రాజ్, జనార్దన్ రావు, మల్లికార్జున్, సుధాకర్, గౌస్, వి. సురేష్, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్లు సుంకరి శ్రీనివాస్, ఈశ్వర్, నూకరాజు తదితరులు, తోటి గార్డ్స్, డ్రైవర్లు మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.చివరిగా అందరూ కలిసి గౌస్ భవిష్యత్తు జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## అజహర్ షరీఫ్ కుసహాయ కోశాధికారిగా పూర్తి బాధ్యతలు




భూపాలపల్లి జిల్లా 01 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) భూపాలపల్లి ట్రెజరీ కార్యాలయంలో ఉప-కోషాధికారిగా విధులు నిర్వహిస్తున్న అజహర్ షరీఫ్‌కు సహాయ కోశాధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ తెలంగాణ రాష్ట్ర ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ డైరెక్టర్, హైదరాబాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు జారీ చేసిన ఆదేశాల ప్రకారం, అజహర్ షరీఫ్ తన ప్రస్తుత విధులతో పాటు సహాయ కోశాధికారిగా అదనపు బాధ్యతలను కూడా నిర్వర్తించనున్నారు. శాఖ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా కొనసాగేందుకు ఈ నియామకం దోహదపడుతుందని డిటిఓ జ్యోతిరావు తెలిపారు.అజహర్ షరీఫ్ గతంలో కూడా తన విధులను సమర్థంగా నిర్వహించిన అనుభవం ఉండటంతో, కొత్త బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సహాయ కోశాధికారి పదవీ బాధ్యతలు చేపట్టిన అజహర్ షరీఫ్ ను సిబ్బంది అభినందించారు.

# బార్ అసోసియేషన్‌కు కొత్త నేతృత్వం

## కిరణ్ కుమార్ ముదలక్కర్ బాధ్యతల స్వీకరణ

కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 02 (విజన్ ఆంధ్ర)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన సీనియర్ న్యాయవాది కిరణ్ కుమార్ ముదలక్కర్ బుధవారం జిల్లా కోర్టు లైబ్రరీ హాల్‌లో ఘనంగా బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 30 ఓట్ల మెజారిటీతో విజయం సాధించిన ఆయనకు ఎన్నికల అధికారి పలివెల గణేష్ బాబు పదవీ బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ, న్యాయవాదులందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, సమన్వయంతో పని చేస్తానని తెలిపారు. న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడతామని, కొత్త జిల్లా కోర్టు భవన నిర్మాణం పూర్తి చేసే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఎన్నికల్లో గెలుపొందిన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.2026 ˙27 సంవత్సరానికి గాను ఎన్నికైన ప్యానెల్ సభ్యులు కూడా తమ తమ బాధ్యతలకు న్యాయం చేస్తూ బార్ అసోసియేషన్ ప్రతిష్టను మరింత పెంచేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులుగా కాటూరి సంజీవ్ రావు, శషాజన్ పర్వీన్, ప్రధాన కార్యదర్శిగా గడిపెల్లి మహేష్, సంయుక్త కార్యదర్శిగా గడదాస్ నాగరాజు, గ్రంథాలయ కార్యదర్శిగా దొడ్డ ప్రసాద్, కోశాధికారిగా గుళ్ళ సంధ్యరాణి, క్రీడలు మరియు సాంస్కృతిక విభాగ కార్యదర్శులుగా బానోత్ దేవదాస్, నకిరికంటి ఉమా, మహిళ ప్రతినిధిగా నిమ్మలూరి ఉషారాణి తమ నియామక పత్రాలు స్వీకరించారు.మొత్తం 10 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో కిరణ్ కుమార్






ప్యానెల్ నుండి పోటీ చేసిన 9 మంది విజయం సాధించడం విశేషం.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జీ.వి.కే మనోహర్, బాబురావు, ఉటుకురి పురుషోత్తం, పలివేల సాంబశివరావు, ఆర్. విజయ్ కుమార్, లక్కినేని సత్యనారాయణ, రమేష్ కుమార్ మక్కడ్, గాజుల రామ్మూర్తి, అనుబ్రోలు రాంప్రసాద్, భాగం మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి శోభాయాత్రలు ప్రశాంతంగా నిర్వహించాలి

### డి.ఎస్పి వెంకటేశ్వర్లు



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 1 విజన్ ఆంధ్ర జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు, బుధవారం మహబూబ్‌నగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో డి.ఎస్.పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి శోభాయాత్ర నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డి.ఎస్పి మాట్లాడుతూ, హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే శోభాయాత్రలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో జరగాలని సూచించారు. పోలీసులు నిర్దేశించిన రూట్లలోనే శోభాయాత్రలు నిర్వహించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని కోరారు.అలాగే శోభాయాత్రల్లో డీజే సౌండ్ సిస్టమ్స్ వినియోగాన్ని అనుమతించబోమని స్పష్టం చేశారు. యువత మరియు నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరిస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శోభాయాత్ర సజావుగా జరిగేందుకు పోలీసులు అన్ని విధాల సహకరిస్తారని, అదే విధంగా ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో మహబూబ్‌నగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజుద్దీన్, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీ మరియు ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు త్రాగునీటి సౌకర్యాలను కల్పించాలి

### కలెక్టర్ "బడుగు చంద్రశేఖర్"

### శాలిగౌరారం మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

### ప్రభుత్వ పథకాల అమలుపై క్షేత్రస్థాయిలో తనిఖీ

శాలిగౌరారం, ఏప్రిల్ 1, (విజన్ ఆంధ్ర): ఉపాధి హామీ పనులు చేసే చోట కూలీలకు నీడతోపాటు, తాగునీరు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని "జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్" జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డిని ఆదేశించారు.వన మహోత్సవం కింద రానున్న వర్షాకాలంలో మొక్కలు నాటేందుకుగాను అన్ని గ్రామాలలో మొక్కలు నాటే స్థలాలను గుర్తించాలని, నర్సరీలలో పెంచుతున్న మొక్కల గురించి గ్రామసభలలో ప్రజలకు తెలియజేసి వారి అభిప్రాయాలను తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ తన పర్యటనలో ముందుగా వల్లాల గ్రామంలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పెంచుతున్న వనమహోత్సవం నర్సరీని తనిఖీ చేశారు.గృహాలకు పంపిణీ చేసే మొక్కలు,జియో ట్యాగింగ్ తదితర వివరాలన్నింటిని ఏపీఎం శంకరయ్య ,ఏపీవో జంగమ్మ, వన సేవకుడు తంబయ్య ద్వారా అడిగి తెలుసుకున్నారు.గ్రామానికి నిర్దేశించిన 13,800 మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం పక్కనే ఉన్న "పల్లె ప్రకృతి వనాన్ని" జిల్లా కలెక్టర్ తనిఖీ చేసిగ్రామస్తుల ఉదయం నడకకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామంలోని చెరువులో ఉపాధి హామీ పథకం కింద కూలీలు ఫిష్ పాండ్ తవ్వుతుండగా



తనిఖీ చేశారు.కాగా ఉపాధి హామీ పథకం కింద 6 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 3000 పని దినాలు కల్పించేందుకు "ఫిష్ పాండ్" పనులు చేపట్టారు. కూలీలతో కలెక్టర్ మాట్లాడుతూ ఎంతమంది వస్తున్నారని? పని ఎప్పుడు ప్రారంభించారని? మెజర్మెంట్ ఎంత తీసుకున్నారని? అడిగారు.ఎండలకు పనిచేయలేకపోతున్నామని కూలీలు కలెక్టర్ కు తెలిపారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం వచ్చి పని చేసుకోవాలని, తక్కువ పని చేస్తే తక్కువ వేతనం వస్తుందని, ఎక్కువ పనులు చేసుకున్నప్పుడు ఎక్కువ వేతనం వస్తుందని తెలిపారు.ఆ తర్వాత కలెక్టర్ గ్రామంలో కట్టగూరు సుధారాణి అనే లబ్ధిదారు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు.గ్రామపంచాయతీని సందర్శించి ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం నిర్వహించనున్న గ్రామ సభకు సంబంధించి సర్పంచి తిరుపతమ్మ, పంచాయతీ కార్యదర్శి, ఇతర అధికారులతో చర్చించారు. గ్రామసభకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.కాగా గ్రామానికి సంబంధించి పాఠశాల సమస్యను, విద్యుత్ సమస్యను , పాత బిల్లుల విషయాన్ని సర్పంచ్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.అనంతరం జిల్లా కలెక్టర్ గ్రామంలో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్ ను సందర్శించి యోగ తరగతి గదిని తనిఖీ చేశారు. పాఠశాలలోని తాగునీటి ఆరో ప్లాంట్ పనిచేయడం లేదని తెలుసుకొని తక్షణమే మరమ్మతులు చేయించాలని, పిఎంసి బోర్డు ఏర్పాటు చేయాలని, డ్యూయల్ డేస్కులను తక్షణమే ఫిట్ చేయించాలని ప్రిన్సిపల్ కృష్ణమోహన్ ను ఆదేశించారు.అనంతరం వంటగదిని, డైనింగ్ ను పరిశీలించి కట్టెలపై వంట వండుతుండడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ తక్షణమే కట్టెల ద్వారా వండడాన్ని నిలిపివేసి గ్యాస్ పై వండాలని వంట మనుషులను, పాఠశాల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. తెలంగాణ మోడల్ స్కూల్ పిఎం శ్రీ కింద చేపట్టినందున మోడల్ స్కూల్ గా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పిడి శేఖర్ రెడ్డి, తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో జ్యోతిలక్ష్మి, ఎంఈఓ సైదులు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు ఎస్పీ యం. రాజేష్ చంద్ర



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర)కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (ఏప్రిల్ 1వ తేది నుండి 30 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## కెపి రాజారెడ్డి జనసేవా ట్రస్ట్ ఆధ్వర్యం 4 కోట్ల రూపాయల వ్యయంతో 6000 డ్యూయల్ డెస్క్ లు పంపిణీకి సిద్ధం

కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 1 (విజన్ఆంధ్ర)కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆధ్వర్యంలో కెపి రాజారెడ్డి జనసేవా ట్రస్ట్ సారథ్యంలో కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోనీ అన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం 6000 డెస్క్ బెంచీలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల, కెజిబివి బాలికల పాఠశాలలో, సాంఘిక సంక్షేమ పాఠశాల ఇలా అన్ని రకాల ప్రభుత్వ పాఠశాలల్లో 1 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదువుతున్న ప్రతి విద్యార్థి కి సౌకర్యవంతంగా ఉండేందుకు, నాణ్యమైన విద్య అందించే ఉద్దేశంతో , ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విద్యార్థుల సంఖ్య పెరగాలనే ఉద్దేశంతో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కెపి రాజారెడ్డి జనసేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపు 18.000 మంది విద్యార్థిని విద్యార్థుల కోసం సుమారు 4 కోట్ల రూపాయల వ్యయం 6000 డ్యూయల్ డెస్క్ లు పంపిణీకి సిద్ధం చేశారని, ఈ నెల 4వ తేదీ నుండి విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్వయంగా పాఠశాలకు అందించడం జరుగుతుందని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలకు అనేక మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివించేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

## గామం మొత్తానికి మిషన్ భగీరథ నీళ్లు అందించాలని:కలెక్టర్ కు వినతి పత్రం

### కలెక్టర్ దృష్టికి... డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

### గ్రామ సమాఖ్య భవనాల పనుల తనిఖీ

### అంగన్వాడి కేంద్రం సందర్శన

శాలిగౌరారం, ఏప్రిల్ 1,(విజన్ ఆంధ్ర): మండలంలోని అడ్లూరు గ్రామంలో "మిషన్ భగీరథ మంచినీరు" సగం గ్రామానికి మాత్రమే అందుతుందని, మిగతా సగం గ్రామానికి మిషన్ భగీరథ నీటిని అందించి మంచినీటి సమస్యను పరిష్కరించాలని సర్పంచ్ కట్టా లక్ష్మీ-వెంకట్ రెడ్డి జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ దృష్టికి తీసుకెళ్లారు.గతంలో గ్రామానికి 50 డబుల్ బెడ్ రూమ్ లు మంజూరు కాగా, 25 మాత్రమే పూర్తయ్యాయని, తక్కినవి ఆగిపోవడాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న "గ్రామ సమాఖ్య భవనాలను" తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సంఘ బంధం అధ్యక్షురాలు సమాఖ్య భవనానికి టాయిలెట్లు లేవని, వాటిని ఏర్పాటు చేయించాలని కలెక్టర్ కి తెలిపారు.స్పందించిన కలెక్టర్ వెంటనే ఎస్బిఎంలో టాయిలెట్లు మంజూరు చేయాలని డిఆర్డిఓ పిడిని ఆదేశించారు.అనంతరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలో ఉన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, శామ్,మామ్ పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాన్ని ప్రైవేటు భవనంలో నిర్మిస్తుండగా ప్రభుత్వము ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా అంగన్వాడి కేంద్రం మంజూరు చేసిందని తెలుసుకొని తక్షణమే పనులు



ప్రారంభించి పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు.అంగన్వాడి కేంద్రం ద్వారా గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు.కేంద్రంలోని స్టాక్ రిజిస్టర్ లను, గుడ్లు, బియ్యం, ఆయిల్ తదితర వంట సరుకులను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్ట లక్ష్మీ-వెంకట్ రెడ్డి, డిఆర్డిఓ పిడి శేఖర్ రెడ్డి,ఎంపీడీవో జ్యోతిలక్ష్మి, తహసిల్దార్ వరప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈ భరత్ చంద్ర, ఏపిఎం శంకరయ్య, ఏపీఓ జంగమ్మ,ఎంఈఓ సైదులు,మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణమోహన్,సంఘ బంధం అధ్యక్షురాలు కళ్యాణి, పద్మ , సీసీలు కొండ మట్టయ్య, చంద్రయ్య, యశోద, పంచాయతీ కార్యదర్శి నరేందర్ , దొనకొండ అంజయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి వు న్నాం

### ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు పటేల్

జన్నారం, ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర) : ప్రజా సంక్షే మం, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. గురువారం రోజు న జన్నారం మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యా లయ సమావేశ మందిరంలో నిర్వహించిన కళ్యా ణలక్ష్మి, షాదిముబారక్, సిఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొని పలు గ్రామాల కు చెందిన లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశా రు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రాష్ట్రం లోని అర్హులైన పేద ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని మహాలక్ష్మి, గృహజ్యోతి ఇందిర మ్మ గృహాలు, రైతు బరోసా ఇలా ప్రజల అబివృద్ధి సంక్షేమం కొరకు రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పథ కాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తున్నామని అ యన తెలిపారు. వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని మండలంలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు రా కుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా మండలంలో నిర్మిస్తున్నఇందిరమ్మ గృహాలు సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని సూచించారు. ఉపాది హామీ కూలిలతో పాటు ప్రతి ఒక్కరు ఎండ తీవ్రతను గమనిస్తూ ప నులు చేసుకోవాలని ఆరోగ్యాని కాపాడుకోవాలని ఆరోగ్యంగా ఉంటే ఎల్లాగైనా బతకచ్చని సూచిం చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మెన్ వైస్ చైర్మెన్లు దుర్గం లక్ష్మీనారాయణ, సయాద్ ఘని వుల్లా, ఎంపిడిఓ ఉమర్ షరీఫ్, తహసిల్దార్ రామ్మో హన్, మాజీ జడ్పిటీసీ ఎర్ర చంద్రశేఖర్, పోనకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, ఎంపిఓ జలందర్, గిర్దావారి గంగరాజు, కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్ష ప్రధానకార్యదర్శులు ముజఫర్ ఆలీఖాన్, మేకల మాణిక్యం, జిల్లా ప్రధాన కా ర్యదర్శి సయ్యద్ ఇసా క్, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ ఉదయ్, జిపిఓలు సుధాకర్, జ్యోతి, శ్రీనివాస్, శివాజీ, పార్టీ నాయకు లు ఎండి రియాజోద్దిన్, మామిడిపెల్లి ఇందయ్య, ముత్యం సతీష్, పాదం రాకేశ్, నందునాయక్, ముత్యం రాజన్న, దుమల్ల రమేష్, బొంతల మల్లేష్ అజ్మాద్, గాజుల సత్తయ్య, అజహర్, షాకిర్, ప్రవీ ణ్, మంద రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# హామీలపై కేంద్రాన్ని నిలదీసిన ఎంపీ రఘురామిరెడ్డి

ఖమ్మం బ్యూరో ఏప్రిల్ 01 ( విజన్ఆంధ్ర)ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం2014 అమలుపై ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్‌సభలో బుధవారం గళమెత్తారు. విభజన సమయంలో తెలంగాణ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. సంస్థాగత, ఆర్థిక, మౌలిక రంగాలకు సంబంధించిన పలు కీలక అంశాలను సభ దృష్టికి తీసుకువచ్చారు. లిహామీలు కాగితాలకే పరిమితం కావద్దువిభజన చట్టంలో తెలంగాణ అభివృద్ధి కోసం అనేక హామీలు, కట్టుబాట్లు ఉన్నప్పటికీ, వాటి అమలు ఇంకా పూర్తికాలేదని రఘురాం రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ హామీలు కాగితాలకే పరిమితం కాకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఎన్ఐటి , ఐఐఎం , ఐఐఎస్ఇఆర్ , సెంట్రల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికే ఉన్న విద్యాసంస్థలను జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లాలని సూచించారు. ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధికి కేంద్రం మద్దతు ఇవ్వాలని, హైదరాబాద్ ఇప్పటికే ఐటీ హబ్‌గా ఉన్నందున దాన్ని మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహబూబ్‌నగర్, ఖమ్మం వంటి వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి సెక్షన్ 94(2) కింద రావాల్సిన ఆర్థిక తోడ్పాటు ఇంకా పూర్తిగా అందలేదని పేర్కొన్నారు. ఈ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీని అమలు చేయాలని డిమాండ్



చేశారు. సెక్షన్ 93 ప్రకారం బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు హామీ ఇంకా నెరవేరలేదని పేర్కొంటూ దీనిపై స్పష్టత ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. గోదావరి, కృష్ణా నదులు తెలంగాణలోనే అత్యధికంగా ప్రవహిస్తున్నందున, రెండు రాష్ట్రాల్లో కృష్ణా, గోదావరి నది యాజమాన్య బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించాలని కోరారు. కేటీపీఎస్ థర్మల్ పవర్ స్టేషన్‌కు అదనంగా 825 మెగావాట్ల సామర్థ్యాన్ని పునరుద్ధరించాలని సూచించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిరీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) కోసం..అదనపు నిధులు కేటాయించాలని కోరారు. వరంగల్‌కు విమానాశ్రయం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, కొత్తగూడెం మరియు ఆదిలాబాద్/పెద్దపల్లి ప్రాంతాల్లో కూడా విమానాశ్రయాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరారు. భద్రాచలం గ్రామాల సమస్యపై..రెండో సవరణలో భద్రాచలం అసెంబ్లీ పరిధిలోని నాలుగు గ్రామ పంచాయతీలు ఆంధ్రప్రదేశ్‌లో విలీనం కావడంతో అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆ గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాలని కేంద్రాన్ని కోరారు. ఏపీ సోదర, సోదరీమణులారాఅది బ్లాక్ డే కాదు..రెండు రాష్ట్రాల అభివృద్ధికి చక్కటి అవకాశంఆంధ్రప్రదేశ్ సోదర సోదరీమణులరా.. అని పేర్కొని ప్రత్యేకంగా విన్నపం చేస్తూ... రాష్ట్ర విభజనను ఒక చీకటి రోజుగా చూడవద్దని సూచించారు. ఇది రెండు రాష్ట్రాల అభివృద్ధికి గొప్ప అవకాశమని పేర్కొన్నారు. లిసమాన న్యాయం చేయాలి. ఆంధ్రప్రదేశ్‌కు అదనపు నిధులు ఇవ్వడంపై తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, అయితే అదే విధంగా తెలంగాణ అభివృద్ధికి కూడా ఈ బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరారు. రెండు రాష్ట్రాలు సమానంగా అభివృద్ధి చెందేలా చూడాలని సూచిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

# మహిళాపై అత్యాచారం కేసులో ఐదేళ్ల జైలు శిక్ష

## 5 సం.లు నిందితునికి శిక్ష వేసిన న్యాయమూర్తి. ఏ నాగరాజు

భూపాలపల్లి జిల్లా 01 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర)మహిళపై అత్యాచారం చేసిన కేసులో నిందితునికి 5 సం.ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1000/– జరిమానా విధిస్తూ భూపాలపల్లి అసిస్టెంట్ సెషన్స్ న్యాయస్థానం తీర్పునిచ్చింది. ఈ కేసు వివరాల ప్రకారం, తేదీ 26.09.2020 న మహాముత్తారం గ్రామానికి చెందిన మోడెం లక్ష్మి అనే మహిళ కాటారం లోని లక్ష్మీనరసింహ హాస్పిటల్‌లో శిక్షణకు వెళ్లి తిరిగి తన గ్రామానికి వెళ్లేందుకు సాయంత్రం సమయంలో కాటారం ఆటో స్టాండ్ వద్ద టాటా మేజిక్ ఆటో (నెంబర్:ట్రా36ఎ1405) ఎక్కింది. ఆటో డ్రైవర్ గుగులోతు వినోద్ అలియాస్ వినయ్ కుమార్ (వయసు 24 సం.లు), నివాసం: దూదేకులపల్లి, భూపాలపల్లి, ఆమెను గమ్యస్థానానికి తీసుకెళ్లకుండా కాటారం శివారులోని కొత్తపెల్లి అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారానికి ప్రయత్నించగా, బాధితురాలు ప్రతిఘటించినప్పటికీ ఆమెను చంపుతానని బెదిరించాడు. అనంతరం తేదీ 27.09.2020 ఉదయం కాటారం సెంటర్లో వదిలి అక్కడి నుంచి పరారయ్యాడు. బాధితురాలు అదే రోజు కాటారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్సై ఎస్. సాంబమూర్తి గారు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కోర్టు విచారణ సమయంలో, ఏఎస్ఐ జి. వెంకన్న ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ ఎం. సంపత్ రెడ్డి సాక్షులను సమర్పించగా, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.డి. రఫీ వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాల ఆధారంగా నిందితునిపై నేరం రుజువవడంతో న్యాయమూర్తి ఎ. నాగరాజు నిందితునికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ.1000/– జరిమానా విధించారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడేలా సమగ్ర దర్యాప్తు చేసిన అధికారులను జిల్లా ఎస్పీ శ్రీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ గారు ప్రత్యేకంగా అభినందించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించండి

## కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి.. జిల్లాలోని ప్రత్యేక పరిస్థితులను ముఖ్యమంత్రికి వివరిస్తా మంత్రి అడ్లూరి..



జగిత్యాల(విజన్ ఆంధ్ర) మార్చ్ 01.రబీ సీజన్ లో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు,రబీ కొనుగోలు పై బుధవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో పాటు రైస్ మిల్లలతో మంత్రి లక్ష్మణ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మరో వారం పది రోజుల్లో జిల్లాలో రబీ పొలాలు కోతలు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు,వేసవి ఎండలతో రోజురోజుకు ఉష్ణోగ్రతను పెరుగుతున్నాయని ఈనేపథ్యంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు తాగునీటి సౌకర్యంతో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని మంత్రి సూచించారు,ఈ రబీ సీజన్లో జగిత్యాల జిల్లాలో 4. 83 లక్షల మెట్రిక్ టన్ల ధాన్యం దిగుబడులు వస్తాయని అంచనా వేశారని మంత్రి తెలిపారు,ధాన్యం సేకరణ కోసం జిల్లాలో 407 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు అధికారులు అన్ని రకాల చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు,ధాన్యం కొనుగోలు సందర్భంగా తప్ప తాలు పేరుతో ఎలాంటి కోతలు విధించవద్దని అధికారులను మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆదేశించారు,జగిత్యాల జిల్లాలో ఉన్న ప్రత్యేక పరిస్థితిలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి మిల్లర్ల సమస్యకు పరిష్కారం చూపిస్తానని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు,ధాన్యం సేకరణలో ఎలాంటి అంతరాయాలు లేకుండా చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీచేసారు. ఈకార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు..

# ప్రయాణికుల కోసం కొద్దిగా నీటిని, నీడను ఏర్పాటు చేయండి

## ప్రయాణికుల కోసం అంబేద్కర్ సెంటర్లో బస్ షెల్టర్ నిర్మించాలని ఎమ్మెల్యే మరియు కలెక్టర్ ని వేడుకుంటున్న ప్రయాణికులు

భూపాలపల్లి జిల్లా 01 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర)భూపాలపల్లి అంబెద్కర్ విగ్రహం దగ్గర అన్ని గ్రామాలకు రాష్ట్రశీ లోని అన్ని పట్టణాలకు వెళ్లే ప్రయాణికులు బస్సుల కోసం నిల్చొని చూస్తూ ఉంటారు. అక్కడ ఇంతకూ ముందు ఒక్క వేప చెట్టు ఉంటె దాని నిడకు కొంత మంది నిల్చొని ఉండేవారు అది ప్రమాదవశాత్తు కూలి పోయింది నిల్చోడానికి కనీసం నీడ లేక ఎండ తీవ్రతకు పిల్లలు వృద్ధులు వికలాంగులు విద్యార్థులు అవస్థలు పడుతున్నారు గంటలు తరబడి బస్సుల కోసం వేచిచూస్తు పరీక్షల మరియు పెళ్లిల సీజన్ కాబట్టి అక్కడ వందల సంఖ్యలో జనాలు నీడ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కావున ప్రజల అవసరాలకు అక్కడ నీడ కోసం చలువ పందిరి ఏర్పాటు చేయవలసిందిగా మనవి ఇంకా ఎప్రిల్, మే, జూన్ నెలలో సింగరేణి ప్రభావిత ప్రాంతం కబ్బాట్టి ఎండా తీవ్రస్థాయిలో ఉంటుంది దాయటలచి తాత్కాలిక పందిరి వేయాలని స్థానిక ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మరియు కలెక్టర్ ని రాహుల్ శర్మని వేడుకుంటున్నారు.



# ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభల నిర్వహణ

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 02 (విజన్ ఆంధ్ర)రాష్ట్రంలో ప్రజాపాలన ప్రతిబింబించే విధంగా గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులకు సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు, ఏప్రిల్ 2న నిర్వహించనున్న గ్రామ, వార్డు సభల ఏర్పాట్లపై మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణా రావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభల నిర్వహణ ఒకే విధానంలో ఉండాలని, గ్రామ సభలకు వార్డు సభ్యుల నుండి ఎంపీ, ఎమ్మెల్యేల వరకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. గ్రామసభలో ముఖ్యమంత్రి సందేశంతో పాటు ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలను చదివి వినిపించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, గిరిజన రైతులకు ఉచిత పంపు సెట్లు వంటి పథకాల లబ్ధిదారులను గ్రామసభలో మాట్లాడేలా చేయాలని తెలిపారు .జూన్ 2 నుండి ప్రారంభించనున్న ఇందిరమ్మ జీవిత భీమా పథకం, ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం, పాలు, రాగి జావా పంపిణీ, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వంటి కార్యక్రమాలపై ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రజల నుండి వచ్చే ఫీడ్‌బ్యాక్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలని, సాంస్కృతిక శాఖ కళాకారుల ద్వారా పథకాలపై అవగాహన పెంచేందుకు కార్యాచరణ





ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. సీఎస్ కే. రామకృష్ణా రావు మాట్లాడుతూ మార్చి 6 నుండి 15 వరకు నిర్వహించిన పెండింగ్ ఫైల్స్ పరిష్కారం, పారిశుద్ధ్య కార్యక్రమాలకు మంచి స్పందన లభించిందని తెలిపారు. అదే స్ఫూర్తితో గ్రామ, వార్డు సభలను విజయవంతంగా నిర్వహించాలని, ప్రతి జిల్లాలో గ్రామసభల నిర్వహణపై నివేదికలు అందించాలని కలెక్టర్లను ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు. గ్రామసభలలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు, గ్రామ సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను తెలియజేయాలని సూచించారు. మున్సిపాలిటీ వార్డుల్లో కూడా ఇలాంటి సభలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రస్తుత బడ్జెట్‌లో ప్రతిపాదించిన పథకాల మార్గదర్శకాలను కూడా ప్రజలకు వివరించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించి వారి నుంచి అవసరమైన సలహాలు, సూచనలు స్వీకరించాలన్నారు. జిల్లా, డివిజన్, మండలం, గ్రామస్థాయి వరకు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో చేపట్టిన పనులు ప్రజలకు వివరించాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో వార్డు సభలను నిర్వహించి ప్రజలకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సభలకు స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 2న అన్ని గ్రామపంచాయతీలలో గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక అధికారులను నియమించాలని, ముందస్తు షెడ్యూల్ సిద్ధం చేసి సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు .గ్రామసభల్లో లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా ప్రదర్శించి, జాబితాలను ప్రజలకు చదివి వినిపించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, జేడ్పిసిఈఓ నాగలక్ష్మి, సి పి ఓ సంజీవరావు, వ్యవసాయ శాఖ అధికారిబాబురావు, వైద్య శాఖ అధికారులు తుకారాం రాథోడ్, మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా, డి పి ఓ సుధీర్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ ల అమలును వ్యతిరేకిస్తూ CITU నిరసనలు



భూపాలపల్లి జిల్లా 01 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని నిరసన కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం దేవేందర్ మాట్లాడుతూ... నూతనంగా తీసుకువచ్చిన లేబర్ కోడుల అమలతో కార్మికులకు, కార్మిక సంఘాలకు ఎటువంటి చట్టపరమైన హక్కులు లేకుండా పోతాయని దీన్ని అన్ని కార్మిక సంఘాలు కార్మికులు ముక్తకంఠంతో వ్యతిరేకించాలని అవసరమైతే ఢిల్లీలోని రైతుల స్ఫూర్తితో నిరవధిక సమ్మె చేయడానికి అయినా కార్మికులందరూ సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని కార్మిక సంఘాలు విజ్ఞప్తి చేసిన ఇప్పటివరకు లేబర్ కోడ్ లను అమలు చేయమని చెప్పడానికి వెనుకడుగు వేస్తున్నారని, అన్నారు కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడులను ఈరోజు నుండి అమలు చేస్తుంటే కొన్ని కార్మిక సంఘాలు దానిపై మాట్లాడడానికి సైతం వెనుకడుగు వేస్తున్న విధానాలు సరైనది కావన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలను ఉపసరించుకునేలా కార్మిక వర్గం ప్రతిఘటనకు పునుకోవాలన్నారు లేబర్ కోర్స్ రుద్దయ్య వరకు ఐక్యంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని కార్మికుల్ని నిరాయుధలను చేసి పెట్టుబడుదారులు పారిశ్రామికవేత్తలు కార్పొరేటర్లకు బంగారు పళ్లెంలో పెట్టి బహుమానం ఇచ్చేందుకు సిద్ధమైందని అన్నారు అందులో భాగంగానే వీరోచితంగా పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసింది వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తెచ్చింది అన్నారు కార్మికులకు రైతులకు ప్రజలకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ ల ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గడప శేఖర్ ప్రభాకర్ రాజశేఖర్ శంకర్ జ్ఞానేశ్వరి రాజేష్ రమ సమ్మక్క రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏళ్ల తరబడి సాగు చేస్తున్న భూములకు హక్కు పత్రాలు జారిపై సమావేశం

## భూములను సాగు చేస్తున్న రైతులకు భూ హక్కు పత్రాలు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలి

భూపాలపల్లి జిల్లా 01 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర)సింగరేణి గనులు ఏర్పాటుతో రైతులు భూములు కోల్పోయిన వారికి పరిహారం అందించాలి.

ఎమ్మెల్యే జి ఎస్ ఆర్., కలెక్టర్ రాహుల్ శర్మభూపాలపల్లి నియోజకవర్గంలో ఏళ్ల తరబడి ప్రభుత్వ భూములను సాగు చేస్తున్న రైతులను నిర్ధారణ చేసి గుర్తించి భూ హక్కు పత్రాలు జారీ చేయుటకు చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావులి తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో భూపాలపల్లి డివిజన్ పరిధిలోని రెవెన్యూ మరియు అటవీ శాఖల అధికారులతో లిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతోలి కలిసి ఏళ్ల తరబడి సాగు చేస్తున్న భూములకు హక్కు పత్రాలు జారిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలాల వారిగా ప్రభుత్వ భూముల్లో సాగులో ఉన్న రైతులు, భూ సమస్యల వివరాలను తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధర్మారావుపేట గ్రామంలోని రైతులు దీర్ఘకాలంగా సాగు చేస్తున్న భూమిలో సింగరేణి గనులు ఏర్పాటుతో కొందరు రైతులు భూములు కోల్పోయారని వారికి పరిహారం అందించాలని సూచించారు. గనులు ఏర్పాటు తదుపరి మిగిలిన భూములను సాగు చేస్తున్న రైతులకు భూ హక్కు పత్రాలు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే సింగరేణి గనులు, జెన్కో పరిశ్రమ ఏర్పాటుతో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించాల్సి ఉందని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ భూముల్లో ఏళ్ల తరబడి సాగుచేస్తూ జీవనం సాగిస్తున్న రైతులకు గ్రామ సభలు నిర్వహించడం ద్వారా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి హక్కు పత్రాలు ఇవ్వాలని తెలిపారు. కోర్టు వివాదాల్లో లేని భూములు జోలికి వెళ్లకుండా ఇతర భూములకు హక్కు పత్రాలు జారీ





చేయాలని సూచించారు. దాదాపు 70 సంవత్సరాలుగా సాగులో ఉన్న రైతులకు కోర్టు కేసులు లేని పక్షంలో గ్రామ సభల ద్వారా భూ హక్కు పత్రాలు జారీ చేయాలని తెలిపారు. భూ హక్కు పత్రాలు లేకపోవడం వల్ల రైతులు రైతు భరోసా, రైతు భీమా వంటి ప్రయోజనాలను పొందలేకపోతున్నారని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ కోర్టు వివాదాలు లేని భూములను లైసెన్స్ సర్వేయర్ల ద్వారా సర్వే నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి, ఆర్డిఓ హరికృష్ణ, భూపాలపల్లి డివిజన్ పరిధిలోని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాలకు రక్షణ




సూర్యాపేట ఏప్రిల్ 01:(విజన్ ఆంధ్ర)కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు రక్షణ లభిస్తుందని సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కోర్టు సముదాయంలో సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి షఫీ ఉల్లా తో కలిసి మార్చి 30న కాంగ్రెస్ ప్రభుత్వం అడ్వకేట్ ప్రొటెక్షన్ ఆక్ట్ ను అమలుపరిచిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 35వేల మంది న్యాయవాదులలో 100 మంది వివిధ రకాల కక్షలు కార్పన్యాలు వివాదాల ద్వారా భౌతికదారులకు పాల్పడడం, చంపబడినట్లు పేర్కొన్నారు. కక్షిదారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే న్యాయవాదులపై కేసులు పెట్టడం భౌతిక బాడులకు పాల్పడి అంతమొందించడం సమంజసం కాదని పేర్కొన్నారు. న్యాయవాదులకు ఏ ఒక్కరితో వ్యక్తిగత కక్షలు విభేదాలు ఉండవని ఈ విషయాన్ని కక్షిదారులు గమనించాలని కోరారు. రాష్ట్రంలో ప్రతి ఒక్క న్యాయవాది కుటుంబాల రక్షణ కోసం చట్టం చేసిన అందరం ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ ఎండి షఫీ ఉల్లా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో సబ్బండ వర్గాలు ప్రశాంత జీవనం కొనసాగించే వెసులుబాటు ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపించారని, తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదుల పరిరక్షణ కోసం కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు టేకులపల్లి శ్రీనివాసరావు, వసంత సత్యనారాయణ పిల్లయ్ యాదవ్, కోణం రఘురామయ్య, నరసయ్య, ఫరుద్దీన్ అహ్మద్, సీనేపల్లి సోమేశ్వర్, నరేష్ పిళ్ళేయ్, మోదుగు నాగిరెడ్డి,దొరేపల్లి రమేష్, బొమ్మ గాని శ్రీనివాస్ గౌడ్, వాంకుడోత్ రవి, పసల బాలరాజు, సరిత, పల్లా పరమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలుసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

కాగజ్ నగర్ ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర):కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం లోని కనికి గ్రామం లో కౌటాల సీ ఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు ఈ కార్యక్రమానికి 200 మంది గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ప్రత్యక్షంగా మాట్లాడి, గుడుంబా వినియోగం వల్ల కలిగే నష్టాలు, గేమింగ్ వ్యసనం, సైబర్ మోసాల నుండి జాగ్రత్తలు, అలాగే »»Arrive Aliveµµ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో భాగంగా ఒక గుడుంబా కేసు నమోదు చేయబడింది మరియు సుమారు 5 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకోబడింది. అదేవిధంగా వాహన తనిఖీలు నిర్వహించి, సుమారు 70 వాహనాలను తనిఖీ చేసి, సరైన పత్రాలు లేని వాహనదారులపై జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమం లో కౌటాల ఎస్ ఐ చంద్రశేఖర్, చింతలమానేపల్లిఎస్ ఐ నరేష్, బెజ్జూర్ ఎస్ ఐ సర్తాజ్ పాషా, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 25నుండి బాలకేంద్రంలో వేసవి శిక్షణ శిభిరం



నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 1(విజన్ ఆంధ్ర) చదువుతోపాటు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలిక్కి తీసేందుకు విద్యార్థులకు బాలకేంద్రంలో ఈనెల 25వ తేది నుండి సాయంత్రం 5గంటలనుండి 7గంటల వరకు 41రోజుల పాటు గాత్రం నృత్యం తబలా సీతార్ చిత్రలేఖనం పియానో కళాశీశాలపై వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి బాలకేంద్ర కన్వీనర్ డాక్టర్ గోవిందరాజు బాలకేంద్ర సూపరింటెండెంట్ మహి పాల్ రెడ్డి తెలిపారు బుధవారం వేసవి శిక్షణ శిభిరంకు సంబందించిన కరపత్రంను డిఈవో ఆవిష్కరించి మాట్లాడారు విద్యార్థులు వేసవి సెలవులను వృధా చేయకుండా తమకు నచ్చిన సాంప్రదాయ కళలు నేర్చుకోవాలని అన్నారు ఈకార్యక్రమంలో సెక్టోరల్ అధికారి రాజేంద్ర కుమార్ ఎఫ్ ఏవో నాగభూషణం మిడ్డే మిల్స్ ఇంచార్జ్ యాదయ్యాశెట్టి సీనియర్ అసిస్టెంట్ ఉదయబాను బాల కేంద్ర సిబ్బంది సంగనర్సింహులు వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# తపాలపూర్ గ్రామంలో మధుమేహం, రక్తపోటు పరీక్షలు




జన్నారం, ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర) : తపాలపూర్గ్రామంలో వైద్యాధికారులు మధుమేహం, రక్తపోటు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణి చేశారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా బుధవారం రోజున జన్నారం మండ లంలోని తపాలాపూర్ గ్రామంలో మండలకేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ఉమాశ్రీ ఆధ్వర్యంలో 30 సంవత్సరాల పై బడిన వారంద రికీ మధుమేహం, రక్తపోటు పరీక్షలు నిర్వహిం చా రు. ఈ సందర్భంగా వ్యాధి గ్రస్తులను గుర్తించి తగిన మందులను పంపిణి చేసి ప్రతినెలా వారికి రిస్కి నింగ్ చేయడం జరుగుతుందని డాక్టర్ ఉమాశ్రీ తెలిపారు. వ్యాధుల నివారణకు మంచి ఆహారపు అలవాట్లు ,యోగ , మెడిటేషన్ వ్యాయామం చే యాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మురిమడుగుల కవిత రాజన్న, ఉప సర్పంచ్ మామిడి రాజన్న,హెల్త్ సూపర్వైజర్ జంగమ్మ,ఎం ఎల్ హెచ్ పి సందీప్, హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్, మాధవి,పంచాయతీ కార్యద ర్శి రమేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలపై డ్రోన్ లు తిరిగితే దొరకబట్టి లోపలపెట్టండి



జన్నారం, ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర) : గిరిజన గ్రామాలపై ఫారెస్ట్ అధికారులు డ్రోన్ లు తిరిగితే వాటిని దొరకబట్టి లోపలపెట్టండి అని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గిరిజనులకు సూచించారు. జన్నారం మండలంలోని గిరిజన గ్రామాలపై డ్రోన్ కెమరాలు కనబడితే దొరకబట్టి లోపల పెట్టండి అని ఖానాపూర్ శాసనసభ్యులు మండలంలోని గిరిజనలకు సూచించారు. బుదవారం రోజున మం డలకేంద్రంలోని మండల పరిషత్ అబివృద్ది కార్యా లయంలో జరిగిన కార్యక్రమంలో అయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇ టీవల మండలంలోని మారుమూల గిరిజన ఆది వాసీ గ్రామాలపై అటవీశాఖ అధికారులు డ్రోన్ కెమ రాలను తింపుతున్నారని ఆదివాసీలు నా దృష్టికి తీసుకరావడంతో ఈ విషయాన్నీ ఇటీవల అసెంబ్లీ లో ప్రస్తావించడం జరిగిందని అంతేకాకుండా అట వీశాఖ మంత్రి తోపాటు ఉన్నత అధికారులకు పి ర్యాదు చేసినట్లు అయన తెలిపారు. డ్రోన్ కెమరా లు తిరిగిన ప్రాంతానికి చెందిన గిరిజన మహిళల తో అయన మాట్లాడారు. ఈ విషయంలో మీరు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లే దని మీకు మీ హక్కులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా వుంటుందని మరోసారి మీ గ్రామాలపై డ్రోన్ లు తిరిగితే వాటిని పట్టి లోపల పెట్టి నాకు సమాచారం అందిస్తే వాటి సంగతి నేను చూసు కుంట అని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్ర తినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆనంద్ రావు



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 1 విజన్ ఆంధ్ర మహబూబ్నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కే ఆనంద్ రావు ఎన్నికైయ్యారు.. ఇటీవల జరిగిన బారాసోసియేషన్ ఎన్నికల్లో న్యాయవాదులు ఓటు వేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా వెంకటయ్య ప్రధాన కార్యదర్శిగా నరసింహారెడ్డి సంయుక్త కార్యదర్శిగా సబిత ట్రెజరర్ గా రాజు లైబ్రరీ సెక్రెటరీగా ప్రభావతి కమిటీ సభ్యులుగా కృష్ణ వంశీ, మహేష్ కుమార్, విష్ణు వేద ,వంశీకృష్ణ ,శ్రీకర్, చంద్రశేఖర్ ,మురళీమోహన్, ఎం మాధవరాజ్, మమతా, వి.జ్యోతి ,ఝాన్సీ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం బార్ కౌన్సిల్ భవనంలో న్యాయమూర్తులందరూ నూతన కమిటీకి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బారసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్ రావు భాధ్యత పెట్టారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం ఆమోదం పట్ల బార్ అసోసియేషన్ హర్షం



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 1 విజన్ ఆంధ్ర న్యాయవాదుల రక్షణ చట్టం బిల్లు ఆమోదం పట్ల బార్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. బుధవారం మహబూబ్ నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి మాట్లాడారు. న్యాయవాదుల పోరాటం ఫలించిందని,న్యాయవాదుల సంఘం లీగల్ న్యాయవాదులు చేసినటువంటి పాదయాత్ర పై స్పందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చోరవతో న్యాయవాదుల రక్షణ చట్టం బిల్లును శాసనసభలో ఆమోదించడం జరిగిందని అన్నారు . న్యాయవాదుల రక్షణ చట్టం బిల్లును శాసనసభలో అన్ని పక్షాలు ఆమోదించేలా ముఖ్యమంత్రి చొరవ తీసుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు .తెలంగాణ రాష్ట్రంలోని అందరు న్యాయవాదుల పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు అదేవిధంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని అలంపూర్ న్యాయవాదుల సంఘం సాహసోపేతమైనటువంటి నిర్ణయం తీసుకొని పాదయాత్రని చేపట్టారని నవంబర్ 9 2025 నుండి మొదలైన పాదయాత్ర ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ మరియు మహబూబ్నగర్ బార్ అసోసియేషన్ ల సంయుక్త సహకారంతో నవంబర్ 14 2025 కు పాదయాత్ర భూత్పూర్ చేరుకుందని అన్నారు భూత్పూర్ లో పాదయాత్రకు హాజరైనటువంటి మహబూబ్నగర్ ఎమ్మెల్యే ఎమ్మెల్ శ్రీనివాస్ రెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణలు ఆ సమావేశానికి హాజరై దీక్ష విరమించాలని ముఖ్యమంత్రితో చెప్పి తాము చట్టం వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఆ తర్వాత గ్రామపంచాయతీ మున్సిపల్ ఎలక్షన్ల కారణంగా ముఖ్యమంత్రిని కలవడం సాధ్యం కాలేదని పేర్కొన్నారు రెండో విడత పాదయాత్ర చేపట్టి అలంపూర్ న్యాయవాదులతో కలిసి భూత్పూర్ నుండి సెక్రటేరియట్ వరకు పాదయాత్ర కొనసాగించడం జరిగిందని అన్నారు ఫిబ్రవరి 27వ తేదీన పాదయాత్ర సెక్రెటరీ వరకు చేరుకుని ముఖ్యమంత్రి కలిసి వినతి పత్రం అందించడం జరిగింది అన్నారు ఈ నేపథ్యంలో కేబినెట్లో లక్షణం చట్టం బిల్లు ఆమోదించారని ఆ తర్వాత శాసనసభలో మార్చి 30వ తేదీన ఆమోదించడం జరిగిందని అన్నారు బిల్లును ఆమోదించేందుకు చొరవ చూపినటువంటి దేవరకద్ర మహబూబ్నగర్ అచ్చంపేట ఎమ్మెల్యేలతో పాటు రాష్ట్ర మంత్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు న్యాయవాదులపై ఎవరైనాఇబ్బందులకు గురిచేసి దాడులను చేసిన వారిపై నాన్బెలబుల్ కేసులు నమోదు అవుతాయని చెప్పారు అదేవిధంగా న్యాయవాదులు ఎవరైనా వారికి రక్షణ కావాలని కోరితే పోలీసులు వారికి రక్షణ కల్పించేలా చర్యలు తీసుకునే విధంగా చట్టంలో రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు న్యాయవాదులపై దాడులు జరిగినటువంటి కేసులను డిఎస్పీ స్థాయి అధికారి విచారించేలా చట్టం రూపకల్పన జరిగిందని ఆయన అన్నారు. శాసనసభలో ఆమోదం పొందినటువంటి బిల్లు గవర్నర్ ఆపదముద్ర తర్వాత అమల్లోకి వస్తుందని ఆయన చెప్పారు ఈ విలేకరుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు, ఉపాధ్యక్షుడు వెంకటయ్య ,సంయుక్త కార్యదర్శి నాగోజి, మీడియా రిప్రెజెంటేటివ్ తగిలి కృష్ణ. కార్యవర్గ సభ్యుడు రాఘవేందర్, సీనియర్ మహిళ న్యాయవాది ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# ఏప్రిల్ 5న 'చేతక్ స్క్రీన్ అవార్డ్స్-2025' వేడుక




హైదరాబాద్, ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర) : ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్‌కు చెందిన స్క్రీన్ అకాడమీ, 2025 సంవత్సరానికి గాను హిందీ సినిమా, ఓటీటీ కంటెంట్‌లో ఉత్తమ ప్రతిభను గౌరవించే చేతక్ స్క్రీన్ అవార్డ్స్ నామినేషన్లను ప్రకటించింది. అవార్డు వేడుక ఏప్రిల్ 5న నిర్వహించబడుతుంది. ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన స్పై థ్రిల్లర్ 'ధురంధర్' అత్యధికంగా 24 నామినేషన్లతో ముందంజలో నిలిచింది. మోహిత్ సూరి దర్శకత్వంలోని 'సయ్యారా' 17 నామినేషన్లు సాధించగా, నీరజ్ ఘయ్వాన్ రూపొందించిన 'హోంబౌండ్' 15 నామినేషన్లు పొందింది. మొత్తం 31 విభాగాల్లో నామినేషన్లు ప్రకటించబడగా, థియేట్రికల్, ఓటీటీ విడుదలలను సమగ్రంగా ప్రతిబింబిస్తున్నాయి. ఈ అవార్డులు భారతీయ వినోద రంగంలో సృజనాత్మక ప్రతిభను గౌరవించేందుకు, సినీ, డిజిటల్ కంటెంట్‌లో ఉత్తమతను గుర్తించేందుకు లక్ష్యంగా ఉన్నాయి. 1995లో స్థాపించబడిన స్క్రీన్ అవార్డ్స్, 50 మందికి పైగా ప్రముఖ దర్శకులు, కళాకారులు, సాంస్కృతిక ప్రముఖులతో కూడిన స్వతంత్ర, లాభాపేక్షలేని స్క్రీన్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్నాయి. ఎంపిక ప్రక్రియ కఠినంగా, నిష్పాక్షికంగా నిర్వహించబడింది. 95 శాతం కంటే ఎక్కువ మంది అకాడమీ సభ్యులు పాల్గొని, ప్రతి విభాగాన్ని సగటున 38–40 మంది సభ్యులు 'ట్రిమ్డ్ మీన్(ఒలింపిక్)' పద్ధతిలో మూల్యాంకనం చేశారు. పారదర్శకతను మరింత బలోపేతం చేయడానికి యూనివర్సిటీ ఆఫ్ సదర్న్ కాలిఫోర్నియా స్కూల్ ఆఫ్ సినెమాటిక్ ఆర్ట్స్‌లో సినిమా, మీడియా స్టడీస్ చైర్ ప్రొఫెసర్ ప్రియా జైకుమార్ ప్రత్యేక స్కోరింగ్ విధానాన్ని రూపొందించారు.

# రుమటాయిడ్ ఆర్థరైటిస్‌పై అవగాహన అవసరం

## సీనియర్ రుమటాలజిస్టుడాక్టర్ జి. సుధీష్

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర రుమటాయిడ్ ఆర్థరైటిస్‌పై అవగాహన అవసరంసీనియర్ రుమటాలజిస్టుడాక్టర్ జి. సుధీష్ అన్నారు. బుధవారం హనంకొండ లో ఏర్పాటు చేసే విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ రుమటాలజిస్ట్ డాక్టర్ జి. సుధీష్ మాట్లాడుతు రుమటాయిడ్ ఆర్థరైటిస్ అనేది ఒక దీర్ఘకాలిక చిరకాలం కొనసాగే వ్యాధి. ఇది మన శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ ఇమ్యూన్ సిస్టం తప్పుగా పనిచేసి కీళ్లలోజాయింట్స్ దెబ్బతీసే వ్యాధి. సాధారణంగా చేతులు, మోకాళ్లు, కాళ్లు వంటి భాగాల్లో ఎక్కువగా ప్రభావం చూపుతుంది. ముఖ్య లక్షణాలు ఉదయం లేచినప్పుడు కీళ్లలో గట్టిదనం,చేతులు, కాళ్లలో వాపు నొప్పి,చిన్న కీళ్లలో మొదలై క్రమంగా పెరగడం, అలసట, జ్వరం లాంటి లక్షణాలు ఉంటాయి. ముఖ్యంగాఎందుకు వస్తుంది అంటేవంశపారంపర్యం,హార్మోన్ మార్పులు,పర్యావరణ ప్రభావాలు,పొగ త్రాగడం,ఎవరికీ ఎక్కువ ప్రమాదం అంటే మహిళలకు పురుషుల కంటే ఎక్కువగా కనిపిస్తుంది. 30 - 60 సంవత్సరాల మధ్య వయస్సు వారిలో సాధారణంగా ఎక్కువగా ఉంటుంది.కుటుంబంలో ఇదే వ్యాధి ఉన్నవారికి ప్రమాదం ఎక్కువరుమటాయిడ్ ఆర్థరైటిస్‌ను తొలిదశలో గుర్తిస్తే, కీళ్లలో కదలికలు తగ్గిపోవడం,జాయింట్ల ఆకారం మారడం, బలహీనత స్థిరత్వం కోల్పోవడం తగ్గించవచ్చు. చాలా మంది దీన్ని సాధారణ నొప్పిగా భావించి నిర్లక్ష్యం చేస్తారు. ఇది భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలకు దారితీస్తుంది.
ముందస్తు జాగ్రత్తే ఉత్తమ చికిత్స" అనే మాట రుమటాయిడ్ ఆర్థరైటిస్ విషయంలో ఎంతో వర్తిస్తుంది. లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు తెలిపారు. ఈ కార్యక్రమం లో మేనేజర్లు అసిస్టెంట్ మేనేజర్లు రాజ్ కుమార్, నరేష్, స్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జగదేవ్ పూర్ మండలకేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1సిద్దిపేట జిల్లా కేంద్రంలో గలబాలికలవిద్యాలయాన్నిసందర్శిం చిమధ్యాహ్నభో జనప్రక్రియనుక్షేత్రస్థాయిలోపరి శీలించారు. భాగార అన్నం, మిల్మికర్ కూర, సాంబారు, పెరుగు లను పరిశీలించారు. రోజు డైట్ మెనూ పాటిస్తూ నాణ్యమైన ఆహార పదార్థాలను రుచికరంగా వండాలని, వంటగది పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగాఉంచుకోవాలని వంట సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు వడ్డించే ప్రక్రియను పరిశీలిస్తూ మొదటగా కూర తర్వాతనే అన్నం వడ్డించాలని విద్యార్థులకు మరల అన్నం కూరలు వారు కూర్చున్న వద్దకు వెళ్లి వడ్డించాలని వంట సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులు కరాటేతప్పనిసరిగానేర్చుకోవాలని ముఖ్యంగా బాలికలకు, ఆత్మరక్షణ మరియు ఆత్మస్థైర్యం పెంపొందించడానికి కరాటే శిక్షణ అత్యంత ఆవశ్యకం. రాష్ట్ర ప్రభుత్వం బడులలో విద్యార్థినులకు ఉచిత శిక్షణ ఇస్తోందనీ. ఇది క్రమశిక్షణ, శారీరక దృఢత్వం,ఏకాగ్రతమరియు ఆపద సమయంలో తమను తాము రక్షించుకునే నైపుణ్యాలనునేర్పుతుందనీ తెలిపారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. స్టాక్ రిజిస్టర్ తనికి చేస్తూ పలు సూచనలు చేశారు. విద్యాలయంలో సిసికెమెరాలు పెట్టించుకోవాలనిఎస్ఓనుఆదేశించారు. అనంతరం మండలంలోని లితీగుల్ గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్లి ఆకస్మికంగాసందర్శించారు. రోగులకు ఎల్లప్పుడూఅందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఆసుపత్రిలో మేజర్ మైనర్ రిపేర్ పనుల గురించి ఆరా తియ్యగామీకుమంజూరురైన ప్రతిదీ తప్పనిసరిగా కాంట్రాక్టర్ తో చేయించుకోవాలని ఆదేశించారు.

# ఏప్రిల్ నెలను మహనీయుల మాసంగా పాటించండి



ఖమ్మం ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర) సాటి మనుషులంతా నాతో సమానమనే సమానత్వ భావనను పెంపొదించడానికి ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా పాటిస్తూ కులరహిత సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు బుధవారం ఖమ్మం ఎన్ ఎస్ పి క్యాంపు సుందరయ్య భవన్ లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో కులరహిత సాంస్కృతిక ఉత్సవాల సన్నాహక సమావేశం నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లాఉపాధ్యక్షులు పాపిట్ల సత్య నారాయణ అధ్యక్షత వహించారు ముఖ్యఅతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ ఏప్రిల్ 11 జ్యోతిబాపూలే జయంతి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతులను పురస్కరించుకొని ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా పాటించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కొనసాగుతున్న కులవివక్ష అంటరానితనాన్ని రూపుమాపాలని కులరహిత సాంస్కృతిక ఉత్సవాల ద్వారా ప్రజలలో చైతన్యాన్ని తీసుకురావాలని అయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో 200 గ్రామాలలో వీడీసీల పేరిట అట్టడుగు తరగతులపై దౌర్జన్యాల కొనసాగుతున్నాయని తక్షణమే ప్రభుత్వం విడిసి లను నిషేదించాలని డిమాండ్ చేశారు గత పదేండ్ల కాలంలో 143 కులదురహంకార హత్యలు జరిగాయని దళితులు పేదలపైన రోజురోజుకి దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని చెప్పారు. కులరహిత సాంస్కృతిక ఉత్సవాలలో జానపద కళాకారులు డప్పు కళాకారులు వివిధ సాంస్కృతిక రూపాలు హాజరుకావాలని కోరారుకేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ గణాంకాల ప్రకారమే దేశవ్యాప్తంగా నెలకు 10 వేలు చొప్పున దళితులపై దౌర్జన్యాలు జరుగుతున్నాయని చెప్పారు ఈ దౌర్జన్యాలను అరికట్టడంలో బిజెపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు పైగా వాటిని ప్రోత్సహించే విధంగా బిజెపి విధానాలు ఉన్నాయని చెప్పారు. కేంద్ర బిజెపి సర్కార్ వైఫల్యం వల్ల సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు గ్యాస్ కొరత ఏర్పడిందని తద్వారా విద్యార్థులకు భోజనం వడ్డనా ఇబ్బందిగా మారిందన్నారు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంటకాలు కూడా మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నాయని చెప్పారు గ్యాస్ కొరతకు నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికాతో అంటకాగుతున్న లొంగుబాటు వైఖరి కారణమని చెప్పారుపుట్టుకతో వచ్చే కులం కులవివక్ష అంటరానితనం కొనసాగుతూ మతం మారారనే పేరుతో దళితులకు ఎస్సి హోదా ఉండదని సుప్రీంకోర్టు తీర్పు రావడం దళితులపై ముప్పేట దాడి చేయడమేనని అన్నారు మతకోణంలో తీర్పులు రావడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం అన్నారు రాజ్యాంగంలోని 25 ఆర్టికల్ 15 ఆర్టికల్ ను ఈ తీర్పు అవమానిస్తుందన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం బెంచ్ కి వెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు సుప్రీంకోర్టు తీర్పును పునః సమీక్షించాలని అన్నారు కులరహిత సాంస్కృతిక ఉద్యమాలలో కుల వివక్ష అంటరానితనాన్ని వ్యతిరేకించే ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కవులు కళాకారులు మేధావులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా రైతులకు పవర్ టిల్లర్ల పంపిణీ



జన్నారం, ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర) : మండలం లోని రైతులకు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చేతుల మీ దుగా పవర్ టిల్లర్లను పంపిణి చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ యాంత్రీ కరణ పథకంలో భాగంగా జన్నారం మండలానికి చెందిన కోట శంకర్, కొండపర్తి అంజవ్వ, దుర్గం రా జు, సంతపురి ఇందురు, కోట కిషన్ లకు మంజూ రైన 5 పవర్ టిల్లర్లను గురువారంరోజున మండల కేంద్రంలోని రైతువేధికలో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చేతుల మీదుగా లబ్ధి దారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రై తు ప్రభుత్వమని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఏ కకాలం లో 2 లక్షల రుణమాఫీ చేశామని అన్నారు. వ్యవసాయ యాంత్రికరణ పథకం ద్వారా రైతు లకు ఒక యూనిట్ ఖర్చు 2,43,000 ఉండగా ప్ర భుత్వం 1,20,000 సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతిని ధులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ గ్యాస్ సిలిండర్ల నిల్వపై మెరుపుదాడి

## జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 01 ( విజన్ ఆంధ్ర ) : పరిగిలో అక్రమ గ్యాస్ సిలిండర్లు, కుళ్ళిన మాంసం, కల్తీ ఐస్‌క్రీమ్ కేంద్రాల పై టాస్క్ ఫోర్స్ మెరుపు దాడులు చేశామని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, శ్రీలాలి గారి ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ లిఎస్కే అన్వర్ పాషా వారి బృందం పరిగి పట్టణ పరిధిలో నిర్వహించిన ఈ దాడులలో అక్రమ గ్యాస్ సిలిండర్ల నిల్వ, కుళ్ళిన మాంసం విక్రయం నిబంధనలకు విరుద్ధంగా ఐస్‌క్రీమ్‌ల తయారీ చేస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పరిగి విద్యానగర్ కాలనీకి చెందిన లికృష్ణ (35)లి అనే వ్యక్తి తన నివాసంలో అక్రమంగా సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను నిల్వ ఉంచినట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. ఈ తనిఖీల్లో 5 నిండుగా ఉన్న సబ్సిడీ సిలిండర్లు, 4 ఖాళీ సిలిండర్లు 3 కమర్షియల్ నిండు సిలిండర్లతో కలిపి మొత్తం లి12 సిలిండర్లనులి స్వాధీనం చేసుకున్నారు. పరిగి విద్యానగర్ కాలనీలో నివాసముండే లిమహ్మద్ ఖలీల్ (34)లి అనే వ్యక్తి తన మటన్ షాపునకు సంబంధించి సుమారు లి35 కిలోల కుళ్ళిన మాంసాన్ని నిల్వ ఉంచినట్లు గుర్తించి, దానిని సీజ్ చేశారు. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పి ఆదేశించారు. పరిగి మెయిన్ రోడ్డులో ఎలాంటి అనుమతులు లేకుండా, గడువు ముగిసిన ముడి సరుకులు పారిశ్రామిక రంగులు ఉపయోగించి ఐస్‌క్రీమ్‌లు తయారు చేస్తున్న లిశ్రీ నిత్య ఐస్‌క్రీమ్ లి యూనిట్‌పై పోలీసులు దాడి చేశారు. దీని నిర్వాహకుడు వికారాబాద్‌కు చెందిన లివర్కాల హన్మంతు (45)లి నుంచి సుమారు కల్తీ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. సిద్ధార్థ కాలనీకి చెందిన లికె. రమేష్ (42)లి తన నివాసంలోనే తయారీ తేదీ, గడువు తేదీలు లేకుండా లిమహా ఐస్‌క్రీమ్‌లి పేరుతో ఐస్‌క్రీమ్‌లు తయారు చేస్తుండగా పట్టుబడ్డారు. పట్టుబడిన నిందితులందరినీ తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం పరిగి పోలీస్ స్టేషన్‌కు అప్పగించి,కేసులు నమోదు చేసి నట్లు ఎస్పీ స్నేహ మెహ్రా వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ఎటువంటి అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము. కేవలం లాభాల కోసం కల్తీ ఆహార పదార్థాలు తయారు చేయడం, గడువు ముగిసిన లేదా కుళ్ళిన పదార్థాలను విక్రయించడం చాలా తీవ్రమైన నేరం. ఇలాంటి చర్యలు ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తాయి. అక్రమంగా గ్యాస్ సిలిండర్లు నిల్వ చేయడం కూడా చట్ట విరుద్ధమే కాకుండా, అగ్ని ప్రమాదాలకు దారితీసే ప్రమాదం ఉంది. ఇటువంటి నిర్లక్ష్య చర్యలు సమీప ప్రాంత ప్రజల భద్రతకు కూడా ముప్పుగా మారుతాయి. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద కార్యకలాపాలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. ప్రత్యేకంగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆహార పదార్థాల నాణ్యతపై అధికారులు మరింత కఠినంగా నిఘా ఉంచుతున్నారు. హోటళ్లు, మాంసం దుకాణాలు, ఐస్‌క్రీమ్ తయారీ కేంద్రాలు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. లైసెన్సులు లేకుండా వ్యాపారం నిర్వహించడం నిబంధనలకు విరుద్ధంగా నిల్వలు ఉంచడం పట్ల కఠిన చర్యలు తీసుకుంటాం. చట్టవిరుద్ధ కార్యకలాపాలపై టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తాయి. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజల ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదు," అని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

# గ్రామ సభలు విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్




కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 02 (విజన్ ఆంధ్ర)జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గురువారం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు, మున్సిపల్ పట్టణాల్లో వార్డు సభలను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని సభలకు హాజరయ్యే ప్రజలకు తాగునీటి సదుపాయం కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే సభల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను గ్రామ, వార్డు స్థాయిలో ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. ఇందుకోసం ప్రతి శాఖ తమకు సంబంధించిన పథకాలపై సమగ్ర నివేదికలు సిద్ధం చేసి ప్రజలకు వివరించాలని తెలిపారు.

సభలు ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా షామియానాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే వైద్య ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి గర్భిణులు, చిన్నారులకు వైద్య పరీక్షలు చేయాలని సూచించారు. విద్యాశాఖ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, వ్యవసాయ శాఖ రైతులకు లాభదాయక పంటలు, ఉద్యాన పంటలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఏప్రిల్ 2వ తేదీ నుంచి జిల్లాలో వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో సభలను విజయవంతం చేయడం ద్వారా ప్రజల సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం చూపడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ప్రజలు సభలకు సమయానికి హాజరై స్థానిక సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అంగన్వాడి కేంద్రంలో బాలామృతం పంపిణి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01,(విజన్ ఆంధ్ర)మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 38 వ డివిజన్ సున్నంబట్టి వాడ లోగల అంగన్వాడీ కేంద్రం 4 లో చిన్నారులకు బాలామృతం ను కార్పొరేటర్ పూదరి విజయరాణి తిరుపతి పంపిణి చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ విజయరాణి తిరుపతి మాట్లాడుతూ ఏడు నెలల నుండీ మూడు సంవత్సరాల పిల్లలకు బాలామృతం, కోడిగుడ్లు పంపిణి చేయడం వల్ల ఆరోగ్యంవంతంగా ఉంటారని అన్నారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందించే పౌష్టికాహారం ఎంతో శ్రేష్ఠమైనదని పేర్కొన్నారు. ప్రతినెల ఒకటవ తేదీన విలేజ్ హెల్త్ సానిటేషన్ మరియు న్యూట్రిషియాన్ డే మొదటి రోజు లో భాగంగా పిల్లలందరి బరువు, ఎత్తు తప్పనిసరిగా తీయించు కోవాలన్నారు. మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలని అంగన్వాడి కేంద్రానికి పంపించాలని తల్లులందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడి టీచర్, హెల్పర్, తల్లులు, పిల్లలు హాజరయ్యారు.

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

## సిఐటియు గౌరవ అధ్యక్షులు గోమాస ప్రకాష్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 0,1(విజన్ ఆంధ్ర)మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం సిసిసి రైస్ మిల్స్ వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన చేయడం జరిగింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి, పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని, వెంటనే 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని హమాలీ యూనియన్, సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు గోమాస ప్రకాష్ అన్నారు. బుధవారం పౌరసరఫరాల గోదాముల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికులతో కలిసి నిరసన తెలియజేశారు.. ఈ లేబర్ కోడ్ లను ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి అమలు చేయాలని కేంద్రం నిర్ణయించిందని, ఈ కోడ్ లను అమలు చేస్తే కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులన్నీ హరించబడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంగం పెట్టుకునే హక్కు, వేతనాలు అడిగే హక్కు ,ఎనిమిది గంటల పని దినం తదితర వాటన్నింటిని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. మళ్లీ బానిస రోజులు వస్తాయని, లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సురేందర్, యూనియన్ కోశాధికారి మొగిలి, నాయకులు శంకర్, చంద్రయ్య, నాగన్న, శేఖర్, రాజు, సత్తయ్య ,రాజన్న, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మీడివెల్లి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావు రాసిన స్క్రిప్ట్ మాట్లాడే వీళ్ళకు మా గురించి మాట్లాడే అర్హత లేదు దొంగల గురించి మాట్లాడవలసిన అవసరం లేదు

## కాట శ్రీనివాస్ గౌడ్ కామెంట్స్..



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పై కాటా శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహంస్తాయి గురించిమాట్లాడటం అంటేనీకుఏస్థాయకావాలిహరీష్ రావు రాసిన స్క్రిప్ట్ వీళ్ళు మాట్లాడతారు అంతేదొంగలగురించివమాట్లాడటం సరి కాదని నేను హరీశ్రావుకిచెప్పానుఆస్తులు అమ్ముకుని పేదలకు అండగా నిలబడిన కుటుంబం మాదిమా కుటుంబం పేరుతో కొన్ని కాలనీలు ఉన్నాయిచరిత్ర కలిగిన కుటుంబం పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడతారాకేసీఆర్ మా కుటుంబానికి మంచి సంబంధాలు ఉన్నాయికాటా కుటుంబం రాజకీయ బిక్ష పెడితే నువ్వు ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నావునీకు స్తాయి అంటే పూటకు ఒక పార్టీ మరాలనా..? భూ కబ్జాలు చేయాలా..?మూడు సార్లు గెలిచిన నీకు రాజకీయం పై అవగాహన లేదురాజశేఖర్రెడ్డి..చనిపోయిన తర్వాత నీకు లీజు వచ్చిందనిచెపుతున్నావు62 సర్వే నంబర్ లో శంకర్ లాల్ కి కేటాయించటం నిజమేఅదే సర్వే నంబర్ లో నీవు ప్లాట్లు చేసావ్ కదా అదే నెంబర్ ఎందుకు వేయలేదు64, 65 సర్వే నంబర్ కు సంబంధించి ఆధారాలు ఉన్నాయి453 సర్వే నంబర్లో గీతలు గీసుకొని అమ్ముకోవడానికి సిద్ధంగాఉన్నాడుఇంద్రేశంలో 178 సర్వే నంబర్ లో కూడా ప్లాట్స్ వేయడానికి సిద్ధంగా ఉన్నావుఅక్రమంగా వందల కోట్లుసంపాదించుకుంటున్నావు అధికారంలో ఉన్నాను అని అక్రమంగా ప్లాట్స్ వేసుకుని అమ్ముకున్నవు62 సర్వే నంబర్ లో ఉన్న ప్లాట్లను వదిలిపెట్టంరెండు లక్షల జీతం ఉన్నవాళ్ళు నీలాగా అంతటి ఆస్తులు సంపాదించలేక పోయారుఅంత సంపాదన ఎలా వస్తుందో చెప్తే ఇబ్బందుల్లో ఉన్న వారికి చాలా ఉపయోగం ఉంటదిఈడీ అటాచ్ చేసిన పత్రాలు బహిరంగం చేస్తున్నఅవసరం అయితే తలకాయ నరుకుంటా తప్పు నేను తీసుకున్న స్టాండ్ లో తప్పు లేదుచైర్మెన్ పదవికి డబ్బులు తీసుకున్నాను అన్నావ్ నిరూపిస్తావా..మాట మీద నిలబడతావానీవు చేసిన ఆరోపణలు నిజం అని నువ్వునమ్మితేశివాలయంలో ప్రమాణం చేద్దాంలిరేపు బీరంగూడలో శివాలయలో 11 ఉదయం పసుపు బట్టలతో ప్రమాణం చేద్దాం సిద్ధమా..?కార్యకర్తలతో సంబంధం లేకుండా ప్రమాణం చేద్దాం ఆ దేవుడే నిర్ణఇస్తాడునా సర్పంచ్ పదవి తీప్పించింది గూడెం మహిపాల్ రెడ్డి, హరీశ్ రావు కదానిన్ను నువ్వు కాపాడుకోవటాని పార్టీలు మారే చరిత్ర నీదిఇద్దరి ఆస్తులుబైటకితీరద్దాం...వేల కోట్లు ఎలా సంపాదించావో తెలుస్తుందినాకు పది రోజులు ముందు బీ ఫారం ఇస్తే నీవు విజయం సాధించేవాడివాఈ రెండు సంవత్సరాల్లో నీ అవినీతి బాగోతం బయట పెడతారాష్ట్రంలో ఏ వ్యక్తిని అడిగినా నీ అవినీతి బాగోతం బయట పడుతుందినీవు గెలిచిన మూడు సార్లు వెన్ను పోటు తోనే గెలిచావుహరీశ్ రావు స్థాయి అంటే పెద్ద గొప్పనాకేసీఆర్ ని అడిగితే తెలుస్తుంది కాటా కుటుంబం చరిత్రపార్క్ స్థలాలను కూడా వదిలిపెట్టని చరిత్ర నీది

# గౌరవ డాక్టరేట్ మరియు అంబేద్కర్ పూలే ఇంటర్నేషనల్ అవార్డుల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

## డా.కాయితి శంకర్ రాష్ట్ర కోఆర్డినేటర్




హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర): సమాజంలో వివిధ రంగాలలో అత్యుత్తమ సేవలు అందించిన వారికి 2026 సంవత్సరంకుగాను లూసియాన యూనివర్సిటీ (అమెరికా) గౌరవ డాక్టరేట్ మరియు అంబేద్కర్ పూలే ఇంటర్నేషనల్ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అవార్డు సెలక్షన్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ బుధవారం పత్రిక ప్రకటన లో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి సామాజిక సేవలు చేసిన వారికి ఉపాధ్యాయలు, ప్రభుత్వ ఉద్యోగులు కళా రంగం,కరాటే, యోగా బ్యూటిషన్, జర్నలిజం పొలిటిషన్ ,మరియు వివిధ రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి వారికి గౌరవ డాక్టర్ మరియు అంబేద్కర్ ,పూలే ఇంటర్నేషనల్ మరియు జనరల్ అవార్డులు ప్రధానం చేయడం జరుగుతుంది సెలక్షన్ అయినవారికి ఈనెల 19వ తేదీన మహారాష్ట్ర పూణేలో అవార్డు ప్రదానం చేయబడుతుంది దరఖాస్తు చేసుకునే వారు ఈ నెల 10వ తేదీ వరకు 9491322556 నెంబర్ కు వాట్సాప్ ద్వారా దరఖాస్తు పంపించగలరు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ జట్టి రవికుమార్ కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ కొంపల్లి సాగర్ మాధారపు విజయ్, రడపాక అరుణ్,మాధారపు సృజన్ , తాటికాయల చందు తదితరులు పాల్గొన్నారు

# బూతు స్థాయి ఏజెంట్ల నియామకానికి చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 01 ( విజన్ ఆంధ్ర ) : బూతు స్థాయి ఏజెంట్ల నియామకానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సూచించారు. బుధవారం ప్రత్యేక ఇంటెన్సివ్ పునః పరిశీలన (ఎస్ ఆర్ ఐ)లో భాగంగా బూతు స్థాయి ఏజెంట్ల నియామకం, మ్యాపింగ్ ప్రక్రియ, ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులు, లాజికల్ ఎర్రర్స్ పై (మసక బారిన ఫోటోలు, ఫోటో వెనుక చెట్లు, వేరేవారి ఫోటోలు ఉండడం పై) జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ... ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేనట్లయితే ఎస్ఐఆర్ పారదర్శకంగా ఉంటుందన్నారు. జిల్లాలో 1133 వార్డులు ఉన్నాయని, రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో బూత్ స్థాయి ఏజెంట్ లను నియమించడం లేదని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ఏప్రిల్ 3 నాటికి బిఎల్ఏ ల జాబితాలను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో బూతు స్థాయి అధికారులను సంప్రదించి బోగస్, డబుల్, మరణించిన ఓటర్ల ను తొలగించే విషయంలో స్థానికంగా ఉన్న బిఎల్ఏ ల సహకారం ఎంతో అవసరమని కలెక్టర్ తెలిపారు. పూర్తిస్థాయిలో బిఎల్ఏ ల జాబితాను సమర్పించినట్లయితే వారికి శిక్షణ ఇచ్చి పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. ఓటర్ జాబితాకు సంబంధించి ఏవైనా తప్పులు దొర్లినట్లయితే ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకునే విధంగా ప్రజలకు సూచించాలని వివిధ పార్టీల ప్రతినిధులకు సూచించారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవడం తో పాటు లాజికల్ ఎర్రర్స్ (మసకబారిన, వెనుక భాగంలో చెట్లు ఉన్న, ఇతరుల ఫోటోలు రావడం వంటివి) సరి చేసుకునే విధంగా ప్రజల అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి, డిఆర్వో మంగీలాల్, ఆర్డీవోలు వాసు చంద్ర, కె.అనిత, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నైమత్ అలీ, తహసీల్దారులు లక్ష్మీనారాయణ, వెంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ రైతుకు 'ధర'హాసం

## రికార్డు స్థాయికి గెలల ధర



ఖమ్మం బ్యూరో ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర)రాష్ట్రంలోని ఆయిల్‌పామ్ సాగుదారుల ఇంట కాసుల పంట పండుతోంది. మార్కెట్ పరిస్థితులు, అంతర్జాతీయ ముడి పామాయిల్ ధరలను బేరీజు వేస్తూ తెలంగాణ ఆయిల్ ఫెడ్ తీసుకున్న తాజా నిర్ణయంతో గెలల ధర మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయికి చేరుకుంది. ఫిబ్రవరి నెలలో టన్ను ధర రూ. 21,546 ఉండగా, మార్చి నెలలో ఏకంగా రూ. 1,459 పెంచుతూ రూ. 23,005గా ఆయిల్ ఫెడ్ ఖరారు చేసింది. సంస్థ చరిత్రలో టన్ను ధర 23 వేల మార్కును దాటడం ఇదే తొలిసారి కావడంతో సాగుదారుల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ, ప్రభుత్వ మార్గదర్శకత్వంలో ఆయిల్ ఫెడ్ ఈ మేర నిర్ణయం తీసుకుంది. రైతులకు గరిష్ఠ లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా మంత్రి తుమ్మల నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ, ఆయిల్ ఫెడ్ ద్వారా మెరుగైన ధర లభించేలా చర్యలు చేపట్టారు. అంతర్జాతీయ మార్కెట్ హెచ్చుతగ్గుల ప్రభావం సాగుదారులపై పడకుండా సంస్థ తీసుకున్న ఈ నిర్ణయం క్షేత్రస్థాయిలో సత్ఫలితాలను ఇస్తోంది. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగును భారీగా విస్తరించి, రైతులను ఆర్థికంగా ఉన్నత స్థానంలో నిలపాలన్న మంత్రి సంకల్పం ఈ ధరల పెరుగుదలతో మరోసారి స్పష్టమైంది. ఆయిల్ ఫెడ్ ప్రకటించిన ఈ భారీ ఊరటపై రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా పాత ఖమ్మం, నల్గొండ వంటి జిల్లాల్లో సాగుదారులు వీధుల్లోకి వచ్చి సంబరాలు చేసుకున్నారు. పంటకు గిట్టుబాటు ధర దక్కేలా చొరవ చూపిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రైతులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు. పలుచోట్ల రైతులు మంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకాలు చేసి తమ సంతోషాన్ని చాటుకున్నారు. తాము కోరకముందే రికార్డు స్థాయిలో ధర పెరిగేలా కృషి చేసి తమ కుటుంబాల్లో వెలుగులు నింపిన మంత్రికి ఎప్పటికీ రుణపడి ఉంటామని వారు భావోద్వేగంతో చెబుతున్నారు. ఈ ధరల పెంపుతో రానున్న రోజుల్లో మరింత మంది రైతులు ఆయిల్‌పామ్ సాగు వైపు మళ్లుతారని నిపుణులు అంచనా వేస్తున్నారు


# భార్యను చంపిన భర్తకు ఏడేళ్లు జైలు శిక్ష, జరిమానా

కారేపల్లి ఏప్రిల్ 1( విజన్ ఆంధ్ర )క్షణికావేశంలో భార్యను చంపిన భర్తకు ఏడేళ్లు జైలు శిక్ష, 5 వేల రూపాయలు జరిమానా విదిస్తూ 4వ అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి (ఫ్యామిలీ కోర్టు) శ్రీమతి వీ. అర్చన కుమారి గారు తీర్పు వెల్లడించారు. వివరాలకు వెళితే.. 2025 ఫిబ్రవరి 20 న మధ్యప్రదేశ్ రాష్ట్రందిండోరి ప్రాంతానికి చెందిన నిందితుడు కమలేష్ మరావి (38) అతని భార్య పింకీ మాధవి మిర్చికోత పనులకు నిమిత్తం కారేపల్లి మండలంలక్ష్మీపురం, జైత్రం తండా పంచాయతీ సమీపంలో పలువురు కూలీలతో కలిసి ఉంటున్నారు. ఉదయాన్నే భార్యాభర్తలు గొడవపడి విచక్షణ కోల్పోయిన భర్త కమలేష్ భార్యను విపరీతంగా కొట్టడంతో మృతి చెందింది. బాధితుల ఫిర్యాదు మేరకు కారేపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసిన పోలీసులు సమగ్ర దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. నిందితుడిపై మోపిన అభియోగం రుజువు కావటంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కు సహకరించిన అప్పటి విచారణ

అధికారలు ఇన్స్పెక్టర్ దీ. తిరుపతి రెడ్డి, ఎస్సై. రాజారాం, అదనపు ప్రభుత్వ న్యాయవాధ్రి. స్వప్న,కోర్టు డ్యూటీ ఆఫీసర్/హెడ్ కానిస్టేబుల్ ఎ. వెంకటేశ్వరరావు, కోర్టు లైజనింగ్ కె.శ్రీకాంత్ (రా×)) ఖ. శ్రీనివాసరావు, (ఎజ)శ్రీనివాసరావు హోంగార్డ్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీసు అభినందించారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకం... పేదల కళ్ళలో ఆనందం

## మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01,(విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం తో పేదల కళ్ళలో ఆనందం వ్యక్తం అవుతుందని మంచిర్యాల మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. బుధవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 49 వ డివిజన్ లో లబ్ధిదారులైన ఫర్జానా బేగం మరియు రుబీన నహీద్ పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహ ప్రవేశానికి మాజీ డిసిసి అధ్యక్షురాలు సురేఖ, మేయర్ ధర్ని మధుకర్ తో కలిసి ప్రారంభించారు. నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా మేయర్ ధర్ని మధుకర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలకు ప్రభుత్వ పథకాలు ఎంత త్వరగా చేకూరుతున్నాయే పూర్తవుతున్న ఈ ఇందిరమ్మ గృహాలు నిదర్శనమని, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అండదండలతో మరింత అభివృద్ధి కోసం ముందుకెళ్తామని తెలియజేశారు. ఇందిరమ్మ ఇండ్లు గృహ ప్రవేశానికి విచ్చేసిన కొక్కిరాల సురేఖ ను లబ్ధిదారులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ అధ్యక్షులు,14వ డివిజన్ కార్పొరేటర్ తూముల నరేష్, స్థానిక కార్పొరేటర్లు ,హౌసింగ్ బోర్డు అధికారులు, కాంగ్రెస్ పార్టీనాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అమ్మి రెడ్డి పల్లిలోచిన్నారిని హత్య

## నారాయణపేట జిల్లాలో విషాదం

## చిన్నారి ఒంటిపై ఉన్న బంగారు వెండి వస్తువుల అపహరణ



నారాయణపేట ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర) అల్లారు ముద్దుగా ఆడుకునే వయస్సు గల ఓ చిన్నారిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి చిన్నారి ఒంటిపై ఉన్న బంగారు వెండి వస్తువులను అపహరించుకొని పారిపోయాయిన. ఈ విషాద ఘటన నారాయణపేట జిల్లా అమ్మిరెడ్డి పల్లి గ్రామంలో బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు గ్రామానికి చెందిన అంజయ్య శిరీష పొట్ట కూటికోసం హైదరాబాద్ కు వలస వెళ్లి అక్కడే కూలి పని చేసుకుని ఉండేవారు. వీరికి ఇద్దరు సంతానం కాగ చిన్న కూతురు తేజశ్రీని (5) గ్రామంలోని నానమ్మ తాతయ్య దగ్గర్నే ఉంటూ అంగన్వాడికి వెళ్తుండేది. రాత్రి ఆరు బయట నానమ్మ తాతయ్యతో కలిసి నిద్రించిన చిన్నారి తెల్లవారుజామున గ్రామ సమీపంలోని చెరువు కట్ట వద్ద స్థానికులకు శవమై కనిపించింది. పోలీసులకు సమాచారం అందించగా డిఎస్పి లింగయ్య, సిఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. ఆస్తి తగాదాల కోసం చిన్నారిని హత్య చేశారా. లేదా ఒంటిపై ఉన్న బంగారం వెండి అపహరించేందుకు హత్య చేశారా. మరి ఏమైనా ఇతర కారణాలు ఉన్నాయా తెలియాల్సి ఉంది.

# ఒంటిమిట్టలో ఘనంగా బ్రహ్మోత్సవాలు

## శివధనుర్భంగాలంకారంలో శ్రీ కోదండరాముడు

ఒంటిమిట్ట,ఏప్రిల్1 ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు బుధవారం ఉదయం శివధనుర్భంగాలంకారంలో శ్రీ కోదండ రాములవారి రాజసం భక్తులకు కనువిందు చేసింది. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. స్వయంవరం సమయంలో శ్రీరాముడు శివుని విల్లును విరిచి సీతమ్మవారిని వివాహమాడే ఘట్టాన్ని గుర్తుచేసేది శివధనుర్భంగాలంకారం. సీతారాముల కల్యాణం రోజున ఉదయం ఈ అలంకారంలో స్వామివారు భక్తులను కటాక్షించారు. ఇకపోతే వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదోరోజు మంగళవారం రాత్రి గరుడ వాహనంపై శ్రీ సీతారామలక్ష్మణులు భక్తులకు అభయమిచ్చారు. రాత్రి 7 నుండి వాహనసేవ వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారి ని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. గరుత్మంతుడు శ్రీమహావిష్ణువుకు నిత్యవాహనం. దాసుడుగా, సఖుడుగా, విసనకట్టగా, చాందినిగా, ఆసనంగా, ఆవాసంగా, వాహనంగా ధ్వజంగా అనేక విధాల సేవలందిస్తున్న నిత్యసూరులలో అగ్రగణ్యుడైన వైనతేయుడు కోదండరామస్వామిని వహించి కదిలే తీరు సందర్శనీయమైనది. 108 దివ్య దేశాలలోనూ గరుడసేవ విశిష్టమైనది. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈఓలు ప్రశాంతి, శివప్రసాద్, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగగా మారిన పనిమనిషి

**డబ్బుపై వ్యామోహంతో కూతురితో కలిసి దొంగతనం చేసిన మహిళ**
**ఇచ్చోడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.**
**100% రికవరీ**
**పది తులాల బంగారం, పది తులాల వెండి రికవరీ.**
**సిసిటీవీ కెమెరాల ప్రాధాన్యత పై వివరణ.**
**వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.**

**( నిందితుల వివరాలు**
**ఏ1) దేవల లక్ష్మి (35) భర్త నాని, అడేగాం గ్రామం, ఇచ్చోడ మండలం.**
**ఏ2) బాల నేరస్తురాలు, (ఏ నిందితురాలి కూతురు)**




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 1 , (విజన్ ఆంధ్ర) వివరాలలోకి వెళితే.ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రం నందు జరిగిన దొంగతనం కేసు వివరాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను వెల్లడించారు.ఇచ్చోడ టీచర్స్ కాలనీలో నివసిస్తున్న ఉపాధ్యాయుడు పవర్ ప్రేమ్ సింగ్ ఇంట్లో జరిగిన దంగతనం కేసును చేదించినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. బాధితుడు గత నెల 16న శుభకార్యానికి వెళ్లి తిరిగి వచ్చిన ఆయన బంగారం, వెండిని ఇంట్లోనే భద్రపరిచారు. ఈ పరిస్థితిని గమనించిన పనిమనిషి లక్ష్మి, తన కూతురితో కలిసి ముందుగానే కుట్ర పన్ని, ఇంటి వెనుక గది తలుపును గడియ పెట్టకుండా ఉంచింది.ఇంటి యజమానులు లేని సమయాన్ని అదునుగా చేసుకుని 18వ తేదీన పది తులాల బంగారం, పది తులాల వెండిని అపహరించారని, బాధితులకు వెంటనే అనుమానం రాకపోవడంతో ఘటన ఆలస్యంగా బయటపడింది అని తెలిపారు. ఈనెల 26న మరో శుభకార్యానికి వెళ్లే సందర్భంలో నగలు కనిపించకపోవడంతో, బాధితులు 27న ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు అని తెలిపారు.ఫిర్యాదు అనంతరం పోలీసులు సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారం ఆధారంగా సమగ్ర విచారణ చేపట్టి, నిందితులను గుర్తించడం జరిగిందని తెలిపారు. తల్లి అత్యాశతో కూతురితో కలిసి దొంగతనానికి పాల్పడిందని తెలిపారు. దొంగిలించిన సొత్తును విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో బుధవారం ఇచ్చోడ పట్టణంలో వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని తెలిపారు. వారి వద్ద నుంచి దొంగలించిన మొత్తం సొత్తును అనగా పది తులాల బంగారం, పది తులాల వెండి మొత్తం సొత్తును తిరిగి స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇంటి నమ్మకాన్ని దుర్వినియోగం చేసి, అత్యాశతో ఈ దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు.అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా సిసిటివి కెమెరాల ఏర్పాటు ఉద్యమంలా కొనసాగాలని, ప్రతి ఒక్కరు సిసిటీవీ కెమెరాలను స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. నేరాలు జరగకుండా జరిగిన నేరాలు ఛేదించడంలో సీసీటీవీ కెమెరాల పాత్ర కీలకంగా వ్యవహరిస్తుందని తెలిపారు. సిసిటివి కెమెరాలు ఉండడం వల్ల నేరాలు జరిగే ఆస్కారం తక్కువగా ఉంటుందని అన్నారు.ఈ కేసును వేగంగా ఛేధించిన ఇచ్చోడ ఎస్‌హెచ్‌ఓ బండారి రాజు, ఎస్ఐ రమేష్, సిబ్బంది రుక్మారెడ్డిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## ముక్రా కే గ్రామాన్ని సందర్శించిన... ఐ.ఎస్. ఓ . ఆడిటర్ శివయ్య



ఇచ్చోడ, ఏప్రిల్ 1,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల పరిధిలోని ముక్రా కే గ్రామాన్ని.... హైదరాబాద్ ఐఎస్ఓ ఆడిటర్ శివయ్య ఎంపీఓ అతుల్ కుమార్ , సర్పంచ్ గాయక్వాడ్ జైపాల్ , ఉప సర్పంచ్ బాలాజీ, వార్డు సభ్యులతో కలిసి ముక్రా కే జీపీని సందర్శించి, అన్ని సంక్షేమ పథకాలు, రోడ్లు, మురుగు కాలువలు, అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాలలు, మిషన్ భగీరథ నీటి ట్యాంక్, పారిశుధ్య కార్యకలాపాలు, ఇంకుడు గుంటలు మరియు జీపీ రికార్డులు మొదలైనవాటిని తనిఖీ చేశారు. ఆయన చాలా సంతృప్తి చెంది, ఏప్రిల్ 6వ తేదీన బజార్‌హత్‌నూర్ మండలం, పిప్రీ జీపీని ముఖ్యమంత్రి సందర్శించినప్పుడు ఐఎస్ఓ సర్టిఫికెట్ జారీ చేయడానికి సిఫార్సు చేస్తానని హామీ ఇచ్చారు.

## సమస్య తీర్చినందుకు జిల్లా ఎస్పీకి శాలువాతో సత్కరించిన బాధితులు

### 8 లక్షల డబ్బు తిరిగి బాధితులకు అందజేత



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 1 , (విజన్ ఆంధ్ర) వివరాలలోకి వెళితేఐదు సంవత్సరాల క్రితం ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలం చందు నాయక్ తండకు చెందిన రాజేశ్వర్ ఏఈఓ మరియు ఇద్దరు రైతులు రబ్డే రవి, పద్వల్ కవీందర్ ముగ్గురు కలిసి బోథ్ అగ్రికల్చర్ ఏవో, ద్యాగాల భాస్కర్ కు 800000 రూపాయలను అత్యవసర పరిస్థితులు ఉన్నవి అని అడగగా ఇవ్వడం జరిగిందని, ఎన్నిసార్లు అడిగినా తిరిగి డబ్బులు ఇవ్వకపోయేసరికి, జనవరి నెల నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కి సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల రోజున తమ సమస్యను తెలియజేశారు. ఈ సమస్యను విన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెంటనే బోథ్ సీఐ డీ గురుస్వామి సమస్య సామరస్యంగా పరిష్కరించాలని ఆదేశించగా, డి గురుస్వామి అప్పు తీసుకున్న వ్యక్తిని పిలిపించి కౌన్సిలింగ్ చేయగా రెండు నెలల్లో తిరిగి ఇస్తానని చెప్పడంతో, మార్చ్ 30 వ తారీఖున బాధితుల వద్ద తీసుకున్న పూర్తి డబ్బులు తిరిగి ఇచ్చేయడంతో సంతోషం వ్యక్తం చేసిన బాధితులు జిల్లా ఎస్పీకి బుధ వారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. తిరిగి రావనుకున్న డబ్బులు రావడంతో బాధితులు జిల్లా ఎస్పీకి శతకోటి వందనాలు అంటూ సంతోషం వ్యక్తం చేశారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి జిల్లా కలెక్టర్ రాజర్షి షా

### జిల్లా కలెక్టర్ కు మహనీయుల చిత్ర పటాన్ని అందజేసిన దళిత సంఘాల నాయకులు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 1, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమావేశం మందిరంలో దళిత సంఘాల సమితి ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈనెల 05 తేదీన బాబు జగజీవన్ రామ్ జయంతి, 14 న బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సన్నాహక నిర్వహణ కార్యక్రమం లో ప్రతినిధులు సూచనలు అందిందిన క్రమంలో దళిత సంఘాలు ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కి మహనీయుల చిత్ర పటాలను అందజేశారు. కార్యక్రమం అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్ ,ఆదిలాబాద్ మొదటి మహిళ బండారి అనూష సతీష్ , షెడ్యూల్ క్యాస్ట్ అభివృద్ధి అధికారి సునీత. ఈ.డి. మనోహర్ ... దళిత సంఘాల ప్రతినిధులు ప్రజ్ఞ కుమార్, మల్యాల మనోజ్ కుమార్, నక్కారాందాస్. రాజన్న.బాలశంకర్ కృష్ణ. దుర్గం శేఖర్. భూమన్న శశికాంత్ ,సందీప్, బింరావ్, రమేష్.అగ్గిమళ్ళ గణేష్ మల్లేష్.నిమ్మల ప్రశాంత్. నగేష్,మేకలమల్లన్న.తదితరులు పాల్గొన్నారు.

## 'ఓపెన్ జిమ్' ను ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, ఏప్రిల్ 1,(విజన్ ఆంధ్ర): ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలోనే పార్క్ లో సుమారు 10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను బుధవారం మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...కాలనీలలోనిచేపడుతున్న అభివృద్ధి పనులకు ప్రజల సహకారం ఎంతో అవశ్యమన్నారు. స్థానికులకు ఉపయోగ కరంగా ఉడే విధంగా కాలనీలలోని పార్క్ లను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. అదే విధంగా కాలనీవాసులు అభ్యర్థన మేరకు జిమ్ ఏర్పాటు చేసి ఆరోగ్య పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ అసోసియేషన్ సభ్యులు నారాయణ, ముత్యంరెడ్డి, కాశిరెడ్డి, జాన్, శ్రీనివాస్ రెడ్డి, వై ఆర్ కె ప్రసాద్, పద్మావతి, మల్లేష్, కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, సంపత్ రావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను వేగవంతం చేయాలి

### -- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



బజార్‌హత్నూర్, ఏప్రిల్ 1, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం లోని పిప్రి గ్రామంలో ఈ నెల 6వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించనున్న నేపథ్యంలో, ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి ఆయన పిప్రి గ్రామంలో పర్యటించి, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా హెలిప్యాడ్, బహిరంగ సభా స్థలిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం స్థానిక రైతు వేదికలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఆరు నెలల్లో జిల్లాలో జరిగిన కార్యక్రమాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, సీఎం సభకు సుమారు 30 వేల నుండి 50 వేల మంది ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.హెలిప్యాడ్ నుంచి సభా వేదిక వరకు డబుల్ బ్యారికేటింగ్ ఏర్పాటు చేయాలని, ప్రజల రాకపోకలకు సౌకర్యవంతమైన మార్గాలు కల్పించాలని ఆదేశించారు. సభకు వచ్చే ప్రజలకు తాగునీటి సౌకర్యం సభా ప్రాంగణం లోపలే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఇబ్బంది కలగకుండా షామియానాలు, నీడ ఏర్పాట్లు చేయాలని, వైద్య ఆరోగ్య శాఖ ఐసీయూ అంబులెన్సులతో పాటు అత్యవసర మందులతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ స్థలాలను ముందుగానే గుర్తించి, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొనే అధికారులందరికీ ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య, అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, ఐ టి డి ఏ పి ఓ యువరాజ్ మర్మాట్, ఆర్ డి ఓ స్రవంతి, డి ఎస్పీ జీవన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చొరవతో 3 కొత్త విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు

**ప్రతీ అడుగు వైపు అభివృద్ధి వైపు**
**ధన్నూర్, కుప్టి, కుచులపూర్ విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు**
**విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి ఈనెల 6వ తేదీన భూమిపూజ**



బోథ్, ఏప్రిల్ 1 , (విజన్ ఆంధ్ర)పార్టీలో ఏదైనా, ప్రజల పక్షాన, ప్రజా అభివృద్ధి కొరకు అహర్నిశలు కష్టపడి ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ ప్రజలు తనపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని.... బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు.బోథ్ మండలంలోని ధన్నూర్ బి గ్రామంలో మంజూరు అయిన విద్యుత్ సబ్ స్టేషన్ స్థలాన్ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరిశీలించారుబోథ్ మండలంలోని ధన్నూర్ బి గ్రామంలో, నెరడిగొండ మండలంలోని కుప్టి గ్రామంలో, తలమడుగు మండలంలోని కుచులపూర్ గ్రామంలో నూతనంగా విద్యుత్ సబ్ స్టేషన్లు కావాలని పలు మార్లు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంత్రులను, అధికారులను కలిసి విన్నవించారు. అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉట్నూర్ మండలంలోని పెర్కాగుడా గ్రామానికి విచ్చేసినప్పుడు సైతం వినతిపత్రం అందజేయగా ఎట్టకేలకు బోథ్ నియోజకవర్గంలోని బోథ్ మండలంలో ధన్నూర్ బి, నెరడిగొండ మండలంలోని కుప్టి కుమారి మరియు తలమడుగు మండలంలోని కుచులపూర్ లో నూతనంగా 3 విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చుకునే దిశగా అడుగులు వేస్తానని, ప్రతిపక్ష ఎమ్మెల్యే అయిన ప్రజా సమస్యలకై అందరినీ సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి వైపే వెళ్తానని తెలిపారు. ఇట్టి సబ్ స్టేషన్ల నిర్మాణానికి ఈనెల 6వ తేదీన బజార్ హత్నూర్ మండలంలోని పిప్రి గ్రామంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

## గడ్చిరోలిలో తొమ్మిది మంది లొంగుబాటు

**వారిపై రూ.30 లక్షల రివార్డు**
**ఏకే-47లు, కార్బైన్‌లతో సహా ఆయుధాలుస్వాధీనం**



చర్ల, ఏప్రిల్1 (విజన్ ఆంధ్ర): మోహ్లా-మన్‌పూర్-అంబాగఢ్ అవుట్‌పోస్ట్‌కు ఆనుకుని ఉన్న మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో మావోయిస్టు నిర్మూలనకు గడువు ముగిసిన రోజు, అనగా మార్చి 31వ తేదీ సాయంత్రం, ముగ్గురు సీనియర్ ఏసీఎం స్థాయి కేడర్‌లతో సహా తొమ్మిది మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారందరిపైనా మొత్తం 30 లక్షల రూపాయల రివార్డులను ప్రకటించారు.లొంగిపోయే సమయంలో, ఆ ఇద్దరు మావోయిస్టులు ఒక ఏకే-47 మరియు ఒక కార్బైన్ రైఫిల్‌ను మహారాష్ట్ర బలగాలకు అప్పగించారు. భద్రతా సంస్థల ప్రకారం, నిరంతర ఆపరేషన్లు మరియు సమర్థవంతమైన పునరావాస విధానం ఫలితంగా ఈ విజయం సాధ్యమైంది.అడవిలో భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టులు అందించిన సమాచారం ఆధారంగా, మహారాష్ట్ర-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కుమ్నూర్ అడవిలో గాలింపు చర్యలు చేపట్టగా, అక్కడ ఒక ఏకే-47 రైఫిల్, మూడు మ్యాగజైన్లు, యాభై ఏడు సజీవ తూటాలు, మూడు వాకీ-టాకీలు, నాలుగు బ్యాటరీలు, ఇరవై పెన్ డ్రైవ్‌లను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా, గోండాపురి అటవీ ప్రాంతం నుండి రెండు ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, ఒక సింగిల్ షాట్ ఆయుధం, 50 డిటోనేటర్ల నిల్వను స్వాధీనం చేసుకున్నారు, గడ్చిరోలి జిల్లా ఎర్ర ఉగ్రవాదం నుండి విముక్తి పొందింది – మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో మావోయిస్టు కార్యకలాపాలు ఇప్పుడు దాదాపుగా ముగిశాయి. గతంలో 10 ఉపవిభాగాలలో మావోయిస్టుల ఆధిపత్యం చురుకుగా ఉండేది, కానీ సెంట్రల్ రిజర్వ్ ఫోర్స్ (సిఆర్పిఎఫ్)కు చెందిన యాంటీ నక్సల్ యూనిట్ సి60 యొక్క ధైర్యసాహసాల వల్ల అది అంతమైంది. మహారాష్ట్ర ప్రభుత్వ లొంగిపోవడం మరియు పునరావాస విధానం కింద, ఇప్పటివరకు 805 మంది మావోయిస్టు లొంగిపోయారు. 2025 సంవత్సరం నుండి, 132 మంది మావోయిస్టులు తమ ఆయుధాలను అప్పగించారు.

## స్మశాన వాటికు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తాము

### పిఏసి చైర్మన్. ఎమ్మెల్యే. ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి. ఏప్రిల్ 1: (విజన్ ఆంధ్ర)కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడా లో గల స్మశాన వాటిక ను మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు ఉప్పలపాటి శ్రీకాంత్ రవీందర్ ముదిరాజు తో కలిసి పరిశీలించిన పిఏసి చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్తగూడా స్మశాన వాటిక ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని , అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని, స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ ను నిర్మిస్తామని, ప్రహరీ గోడ ను పునరుద్దరిస్తామని . స్మశాన వాటిక ను సకల సదుపాయాలతో ,అన్ని హంగులతో సుందరవనంగా మరో మహా ప్రస్థానం లాగా చేపట్టడం జరుగుతుంది అని అని, అదేవిధంగా స్మశాన వాటిక లో ఆహ్లాదకరమైన, ప్రశాంత వాతావరణం కలిపించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగినది అని,మనిషి మరణాంతరం చివరి దశలో అంత్యక్రియలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని రకాల వసతుల కలిపించడం జరుగుతుంది అని తెలిపారుఈ కార్యక్రమంలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలుసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



కాగజ్ నగర్ ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర):కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం లోని కనికి గ్రామం లో కౌటాల సీ ఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు ఈ కార్యక్రమానికి 200 మంది గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో ప్రత్యక్షంగా మాట్లాడి, గుడుంబా వినియోగం వల్ల కలిగే నష్టాలు, గేమింగ్ వ్యసనం, సైబర్ మోసాల నుండి జాగ్రత్తలు, అలాగే "ూతీతీఱజవ ూౌశ్రీఱజవ" రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో భాగంగా ఒక గుడుంబా కేసు నమోదు చేయబడింది మరియు సుమారు 5 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకోబడింది. అదేవిధంగా వాహన తనిఖీలు నిర్వహించి, సుమారు 70 వాహనాలను తనిఖీ చేసి, సరైన పత్రాలు లేని వాహనదారులపై జరిమానాలు విధించారు.ఈ కార్యక్రమం లో కౌటాల ఎస్ ఐ చంద్రశేఖర్, చింతలమానేపల్లిఎస్ ఐ నరేష్, బెజ్జూర్ ఎస్ ఐ సర్తాజ్ పాషా, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలు

**వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఆదేశం**
**ఏప్రిల్ 1 నుండి 30 వరకు నిబంధనలు వర్తిస్తాయి.. ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :ఎవనపర్తి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం తక్షణమే 30 పోలీస్ యాక్ట్ అమలులోకి వచ్చినట్లు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్తర్వులు నేటి నుండి వచ్చే నెలాఖరు వరకు అమల్లో ఉంటాయని, ప్రజలు మరియు వివిధ సంఘాలు పోలీసులకు సహకరించాలని కోరారు.ఎజిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు లేదా గ్రూపులు బహిరంగ సభలు, ధర్నాలు, నిరసనలు చేపట్టాలనుకుంటే ముందుగా పోలీసుల నుండి రాతపూర్వక అనుమతి తీసుకోవడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఎ రోడ్లపై ర్యాలీలు, ఊరేగింపులు, బహిరంగ సమావేశాలు నిర్వహించాలంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లేదా డీఎస్పీ కార్యాలయం నుండి ముందస్తు అనుమతి పొందాలి. అనుమతి పొందిన తర్వాతే ధ్వని వర్ధకాలు నిర్ణీత పరిమితిలో వాడాలి. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా చేరి శాంతికి విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకూడదు. చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టినా, అశాంతికి దారితీసేలా ప్రవర్తించినా ఉపేక్షించేది లేదు. ప్రతి ఒక్కరూ జిల్లాలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడాలి" అని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01 ( విజన్ ఆంధ్ర ) :గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో న్యూ శాయంపేట 31వ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు, కార్పొరేటర్ సోదరుడు మామిండ్ల సురేష్ యాదవ్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 156మంది యువకులు పాల్గొని రక్తదానం చేసి సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. అనంతరం మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి వారికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు పెద్ద ఎత్తున పాల్గొని బొకేలు శాలువాలతో సురేష్ యాదవ్ ను శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మామిళ్ల సురేష్ యాదవ్ మాట్లాడుతూ తనమీద అభిమానంతో స్థానిక యువకులు ఎంజీఎం సెంటర్ కు రక్త నిల్వలు తగ్గాయని, స్పందించి రక్తాన్ని దానం చేసినందుకు ముందుకు వచ్చినందుకు ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు యాదవ్, రాజ్ కుమార్, అరుణ్ కుమార్, జగదీష్, మోడీ, సందీప్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## "ట్రైలర్ చూసి కొన్ని కొన్ని నమ్మేయాలి దూడ్"

# శర్వా 'బైకర్'కు ప్రభాస్ ప్రమోషన్..




టాలీవుడ్ యంగ్ హీరో శర్వానంద్ నటిస్తున్న కొత్త చిత్రం 'బైకర్' ప్రమోషన్స్‌లో పాన్ఇండియా స్టార్ ప్రభాస్ పాలుపంచుకున్నారు. ఏప్రిల్ 3న విడుదల కానున్న ఈ సినిమాకు మద్దతుగా ప్రభాస్ తన నివాసంలో ఓ కొత్త బైక్‌పై రైడ్ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. "ట్రైలర్ చూసి కొన్ని కొన్ని నమ్మేయాలి దూడ్..లెట్స్ రేస్" అంటూశర్వా అభిమానులను, ప్రేక్షకు లను ఆకట్టుకున్నారు. శర్వానంద్ తనకు అత్యంత ఆప్తుడని ప్రభాస్ ఈ సందర్భంగా తెలిపారు. "శర్వానంద్ మా ఇంటి హీరో. నిర్మాతలు ప్రమోద్, వంశీ నా ఫ్యామిలీ, నా ఫ్రెండ్స్" అని ఆయన పేర్కొన్నారు. సొంత నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ నిర్మించిన ఈ చిత్రానికి ప్రభాస్ స్వయంగా ప్రచారం కల్పించడం విశేషం. ఈ వీడియోను యూవీ క్రియేషన్స్ తమ సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంది. "పండగలా దిగివచ్చాడు. ఈ మద్దతు మాకు ఎంతో విలువైంది" అంటూ ప్రభాస్‌కు కృతజ్ఞతలు తెలిపింది. తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో ఏప్రిల్ 3న 'బైకర్' చిత్రం విడుదల కానుందని వెల్లడించింది. ప్రభాస్ ప్రమోషన్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

## నాకు వయసుతో పాటే బైకులపై ఆసక్తి పెరుగుతూ వచ్చింది



సీనియర్ నటుడు డాక్టర్ రాజశేఖర్, తన భార్య జీవిత గురించి ఓ సరదా విషయాన్ని మీడియా ముందు పంచుకున్నారు. తనకు ఎంతో ఇష్టమైన బైక్‌ను, తనకు తెలియకుండానే జీవిత అమ్మేశారని ఆయన నవ్వుతూ చెప్పారు. శర్వానంద్ హీరోగా నటిస్తున్న 'బైకర్' సినిమా ప్రచార కార్యక్రమంలో భాగంగా నిన్న హైదరాబాద్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఈ ఆసక్తికర సంఘటనను ఆయన వెల్లడించారు. బైక్స్ అంటే తనకెంత ఇష్టమో వివరిస్తూ, చిన్నప్పటి నుంచి తనకు బైక్స్ అంటే చాలా ఇష్టమని, అమ్మమ్మగారింట్లో బుల్లెట్‌పై ఊరంతా తిరిగేవాడినని ఆయన గుర్తుచేసుకున్నారు. తనకు వయసుతో పాటు బైకులపై కూడా ఆసక్తి పెరుగుతూ వచ్చిందన్నారు. ఆ క్రమంలోనే శేషు సినిమా సమయంలో షూటింగ్ కోసం తాను స్వయంగా యమహా 650 బైక్‌ను కొనుగోలు చేశానని. ఆ తర్వాత కూడా దాన్నే కొన్నాళ్లు నడిపానని చెప్పారు. అయితే, నేను నడిపే విధానం చూసి జీవిత ఆందోళన చెందిం దన్నారు. స్పీడ్‌గా డ్రైవ్ చేస్తున్నానని భయపడి తనకు తెలియకుండా జీవిత బైక్ అమ్మేసిందని నవ్వుతూ చెప్పారు. కాగా, ఏప్రిల్ 3న విడుదల కానున్న 'బైకర్' చిత్రంలో రాజశేఖర్ 'బుల్లెట్ సునీల్' అనే కీలక పాత్రలో నటిస్తున్నారు. భారతదేశపు మొట్టమొదటి మోటోక్రాస్ రేసింగ్ చిత్రంగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ సినిమాతో పాటు, తాను 'మగాడు' అనే మరో చిత్రంలో నటిస్తున్నానని, అలాగే తన కుమార్తె శివానితో కలిసి ఓ సినిమాలో కనిపించనున్నట్లు రాజశేఖర్ తెలిపారు.

## అందరి ముందే లేడీ డైరెక్టర్ చున్నీతో


# సంగీత్ శోభన్ ఏం చేశాడో తెలుసా?






తెలుగు సినీ పరిశ్రమలో లేడీ దర్శకులు చాలా అరుదుగా కనిపిస్తుంటారు. బి. జయ తర్వాత దర్శకురాలిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న పేరు మానస శర్మ. వెబ్ సిరీస్‌లతో మంచి గుర్తింపు సంపాదించిన ఆమె, ఇప్పుడు 'రాకాస' సినిమాతో థియేటర్ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రాకాస చిత్రాన్ని జీ స్టూడియోస్ సమర్పణలో, నిహారిక కొణిదెల నిర్మిస్తున్నారు. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ సినిమాను రూపొందిస్తున్నారు. మరో నిర్మాతగా ఉమేష్ కుమార్ బన్సాల్ వ్యవహరిస్తున్నారు. హీరోగా సంగీత్ శోభన్, హీరోయిన్‌గా నయన్ సారిక నటిస్తున్నారు. ఈ చిత్రం ఏప్రిల్ 3న థియేటర్లలో విడుదల కానుంది. గత కొద్ది రోజులుగా చిత్ర బృందం ప్రమోషన్స్‌తో ఫుల్ బిజీగా ఉంది. అయితే ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఈవెంట్‌కి వెళ్లింది చిత్ర బృందం. లేడి డైరెక్టర్ పక్కన నిలుచొని ఉన్న సంగీత్ అనుమతి లేకుండానే ఆమె చున్నీతో తన కళ్లద్దాలు తుడుచుకున్నాడు. ఇందుకుసంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. అయితే మానస శర్మ మంచిది కాబట్టి పర్మీషన్ అడగకపోయిన ఏమలేదు, వేరే వాళ్లయితే గట్టిగా ఇచ్చి పడేసేవారు అంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు. ఇక మానస శర్మ కెరీర్ శ్రీకాకుళంలో ప్రారంభమైంది. యూట్యూబ్‌లో చేసిన 'మ్యాడ్ హౌస్' షార్ట్ ఫిల్మ్ ఆమెకు మంచి బ్రేక్ ఇచ్చింది. అనంతరం ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ వెబ్ సిరీస్‌కు క్రియేటర్, రైటర్‌గా పని చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తర్వాత 'బెంచ్ లైఫ్' సిరీస్‌తో సక్సెస్ అందుకుంది. 'రాకాస' కథను మొదట వెబ్ సిరీస్‌గా తెరకెక్కించాలని భావించారట. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ నెట్‌ఫ్లిక్స్ నుంచి ఆఫర్ వచ్చినప్పటికీ, హీరో సంగీత్ శోభన్ ఎంట్రీతో ఈ ప్రాజెక్ట్‌ను ఫీచర్ ఫిల్మ్‌గా మార్చాలని నిర్ణయించుకున్నారు. ఈ సినిమాకు సంబంధించిన కథను కేవలం 15 నిమిషాల్లో వినగానే నిహారిక కొణిదెల నిర్మాణానికి ముందుకు వచ్చారని మానస శర్మ వెల్లడించింది. బడ్జెట్ పెరిగినా, క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా నిహారిక పూర్తి సపోర్ట్ ఇచ్చిందని ఆమె తెలిపింది. 'రాకాస' ఒక ఫాంటసీ, అడ్వెంచర్, కామెడీ మిక్స్‌తో రూపొందిన ఎంటర్‌టైనర్. ఈ సినిమా థియేటర్‌లో చూడాల్సిన అనుభూతిని ఇస్తుందని దర్శకురాలు నమ్మకంగా చెబుతోంది. హర్రర్, కామెడీ, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని చిత్రబృందం భావిస్తోంది.

# రామ్ చరణ్ కంటి దగ్గర అంత పెద్ద గాయమైందా..



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం గ్లోబల్ స్థాయిలో తన ఇమేజ్‌ను మరింత బలపరుచుకుంటూ భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. తర్వాత ఆయన నటిస్తున్న ప్రతి సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ క్రమంలోనే 'ఉప్పెన' ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సానాతో కలిసి చేస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'పెద్ది' ఇప్పటికే భారీ హైప్‌ను క్రియేట్ చేసింది. స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతు న్న ఈ చిత్రాన్నిమైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తం గా నిర్మిస్తున్నాయి. ఈ సినిమాకు ఆస్కార్ విజేత ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటం ప్రత్యేక ఆకర్షణ. ఈ సినిమాలో రామ్ చరణ్ ఒక కొత్త, రగ్గడ్ లుక్‌లో కనిపించనున్నారని సమాచారం. మొదట మార్చి 27న విడుదల కావాల్సిన ఈ చిత్రం పలు కారణాల వల్ల వాయిదా పడింది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాను జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. మార్చి చివరి వారంలో 'పెద్ది' షూటింగ్ సందర్భంగా ఓ కీలక యాక్షన్ సీన్ చిత్రీకరిస్తున్న సమయంలో అనూహ్యమైన ప్రమాదం చోటుచేసుకుంది. రామ్ చరణ్ డూప్ లేకుండా స్వయంగా స్టంట్స్ చేయడానికి ప్రయత్నించే సమయంలో ఆయన కంటి పైభాగంలో గాయమైంది. వెంటనే యూనిట్ షూటింగ్ నిలిపివేసి ఆయనకు చికిత్స అందించింది. గాయం తీవ్రత దృష్ట్యా వైద్యులు నాలుగు కుట్లు వేశారు. ఈ వార్త బయటకు రాగానే అభిమానులు ఆందోళనకు గురయ్యారు. సోషల్ మీడియాలో "గెట్ వెల్ సూన్ చరణ్ అన్న" అంటూ భారీగా పోస్టులు చేశారు. అయితే, ఇది పెద్ద ప్రమాదం కాదని, చరణ్ సురక్షితంగా ఉన్నారని చిత్ర బృందం స్పష్టం చేయడంతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. గాయం అయినప్పటికీ రామ్ చరణ్ తన డెడికేషన్‌ను చాటుకున్నారు. వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సూచించినా, ఆయన మరుసటి రోజే సెట్స్‌కు తిరిగి వచ్చారు. కంటిపై కట్టుతోనే షూటింగ్‌లో పాల్గొనడం ఆయన కమిట్‌మెంట్‌కు నిదర్శనం. అదే సమయంలో ఆయన పుట్టినరోజు (మార్చి 27) రావడంతో సెట్స్‌లోనే బర్త్‌డే వేడుకలు జరుపుకున్నారు. గాయంతో ఉన్నప్పటికీ అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి సందడి చేశారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో రామ్ చరణ్ గాయంతో ఉన్న ఒక ఫోటో వైరల్ అవుతోంది. ఇందులో ఆయన ఎల్లో కలర్ డిజైనర్ శాలువాతో, రగ్గడ్ బేర్డ్ లుక్‌లో కనిపిస్తు న్నారు. కంటి పైభాగంలో గాయం, కుట్లు స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ, ఆయన ముఖంలో చిరునవ్వు మాత్రం చెదరలేదు. ఈ ఫోటో చూసిన అభిమానులు ఆయన త్వరగా

# 'శ్రీనివాస మంగపురం' నుంచి నరేష్ ఫస్ట్ లుక్..





టాలీవుడ్ సీనియర్ నటుడు వీకే నరేష్ తన విలక్షణమైన నటనతో మరోసారి ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమయ్యారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'శ్రీనివాస మంగపురం' . మంగళవారం, ఆర్ ఎక్స్ 100 చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. జయకృష్ణ ఘట్టమనేని, రాషా తడాని ఈ సినిమాతో వెండితెరకి పరిచయం కాబోతున్నారు. కలెక్షన్ కింగ్ మోహన్ బాబు ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తున్నాడు. తాజాగా ఈ సినిమా నుంచి నరేష్ ఫస్ట్‌లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ సినిమాలో నరేష్ 'స్వతంత్ర బాబు' అనే ఒక విభిన్నమైన పాత్రలో కనిపించబోతున్నారు. తనదైన శైలిలో జీవితాన్ని జీవిస్తూ, ప్రతి క్షణాన్ని ఆస్వాదించే ఒక స్వతంత్రమైన వ్యక్తిత్వం ఉన్న పాత్ర ఇది అంటూ నరేష్ పాత్రను పేర్కొంది. నరేష్ కెరీర్‌లో 'మళ్ళీ పెళ్ళి', 'సమాజవరగమన' వంటి సినిమాల తర్వాత ఇది మరో ల్యాండ్‌మార్క్ రోల్ అవుతుందని మేకర్స్ చాలా నమ్మకంగా ఉన్నారు. వైజయంతీ మూవీస్, స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

## మళ్లీ రాణిగా రాబోతున్న కంగనా..

# త్వరలోనే 'క్వీన్ 2' షురూ!

బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచిన చిత్రం 'క్వీన్'. వికాస్ బల్ దర్శకత్వంలో 2013లో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా కంగనాకు నేషనల్ అవార్డును తెచ్చిపెట్టింది. ఒక సాధారణ అమ్మాయి తన పెళ్లి రద్దయ్యాక ఒంటరిగా హనీమూన్‌కు వెళ్లి, అక్కడ తనను తాను ఎలా ఆవిష్కరించుకుంది అనే కథాంశంతో ఈ సినిమా తెరకెక్కింది. అయితే తాజాగా ఈ సూపర్ హిట్ చిత్రానికి సీక్వెల్ రాబోతున్నట్లు బాలీవుడ్ మీడియా వర్గాల నుంచి వార్తలు వస్తున్నాయి. తాజాగా రాబోతున్న ఈ సీక్వెల్‌లో కంగనా రనౌత్ మరోసారి 'రాణి' పాత్రలో అలరించడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. మొదటి భాగంలో రాణి ప్యారిస్, ఆమ్‌స్టర్‌డ్యామ్ వంటి యూరప్ నగరాల్లో పర్యటిస్తే, ఈ 'క్వీన్ 2' చిత్రంలో ఆమె ప్రయాణం మన దేశంలోని వివిధ మెట్రో నగరాల చుట్టూ సాగనుందని బాలీవుడ్ మీడియా వర్గాల సమాచారం. మొదటి భాగాన్ని అద్భుతంగా తెరకెక్కించిన దర్శకుడు వికాస్ బహ్ల్ ఈ



సీక్వెల్‌కు కూడా దర్శకత్వం వహించబోతున్నారు. ఈ సినిమాలో కంగనా మినహా పాత నటీనటులు ఎవరూ ఉండరని, ఎక్కువ శాతం కొత్త థియేటర్ ఆర్టిస్టులను ఎంపిక చేసుకుంటున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం రాజకీయాలతో బిజీగా ఉన్న కంగనా ఈ సినిమా షూటింగ్ కోసం ప్రత్యేకంగా డేట్స్ కేటాయించినట్లు సమాచారం. ముంబైలో వేసిన ప్రత్యేక సెట్‌లో ఏప్రిల్ నెలాఖరు నుంచి షూటింగ్ ప్రారంభం కానుందని, దాదాపు మూడు నెలల్లోనే ఈ సినిమాను పూర్తి చేసేలా చిత్ర యూనిట్ ప్రణాళికలు సిద్ధం చేయబోతున్నట్లు టాక్.

